Published from Visakhapatnam
PRGI NO:APTEL/25/A1888

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com



మనిషి మనుగడలో అతిముఖ్యమైనది
శాంతి సుఖం సంతోషం ఆర్థికాభివృద్ధిఎదుగుదల,
ఇలాంటివి సాధించుకోవటానికి ఎదురయ్యే సమస్యలకు
గృహవాస్తు. జాతకదోషాలు,
అనేక రకాల సందేహాల నివృత్తి కోసం
చక్కటి పరిష్కారం కోసం సంప్రదించగలరు.
వాస్తు - జ్యోతిష పండితులు
మహామంత్రోపాసకులు
శ్రీ లలితాంబికా పీఠం వ్యవస్థాపకులు
బ్రహ్మశ్రీ మాడుగుల శివప్రసాద్ గురూజీ
79970 39039

విశాఖపట్నం | సంపుటి : 01 | సంచిక : 58 | శనివారం | జనవరి 31, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ
Visakhapatnam | Vol.No : 01 | Issue No : 58 | Saturday | 31 JANUARY 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/-
Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

# ఆర్థిక అసమానతలు ఉండకూడదు..

- సమాజానికి కొంత తిరిగి ఇచ్చినప్పుడే నిజమైన సంతృప్తి
- జన్మభూమికి ప్రవాసాంధ్రుల సేవలు స్ఫూర్తిదాయకం
- పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో సంజీవని ప్రాజెక్టు
- పదేళ్లలో గుంటూరు సహా అమరావతి రూపురేఖలు మారతాయి
- గుంటూరు జీజీహెచ్ లో పూర్వ విద్యార్థుల సహకారంతో నిర్మించిన మాతాశిశు ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- రూ.100 కోట్ల విరాళం సమకూర్చిన గుంటూరు మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్థులకు సీఎం అభినందన



ప్రజాభూమి ప్రతినిధి,గుంటూరు :

ఎంత ఎదిగినా జన్మభూమిని మర్చిపోకుండా ప్రవాసాంధ్రులు చేస్తున్న సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సంపాదించిన దాంట్లో కొంత సమాజసేవకు వినియోగిస్తే వచ్చే తృప్తి మాటల్లో చెప్పలేనిదని సీఎం అన్నారు. గుంటూరు జీజీహెచ్ లో మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. కానూరి-జింఖానా మాతా శిశు సంరక్షణ కేంద్ర నిర్మాణం కోసం కాలేజీ పూర్వ విద్యార్థులు రూ.100 కోట్ల విరాళాలను సమకూర్చగా... ఎక్విప్మెంట్, ఫర్నిచర్ కోసం రూ. 27 కోట్లు ప్రభుత్వం వెచ్చించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... 'సమాజంలో ఇంకా మంచి మిగిలే ఉందని ప్రవాసాంధ్రులు నిరూపించారు. సాధారణంగా నలభై, యాభై ఏళ్ల క్రితం విదేశాలకు వెళ్లి స్థిరపడినవాళ్లు జన్మభూమిని మర్చిపోతారు. కానీ మీరంతా చదువుకున్న కాలేజీని గుర్తు పెట్టుకుని 1981లోనే జింఖానా సంస్థ ఏర్పాటు చేసి ఇంత పెద్ద ఎత్తున సాయం చేస్తున్నారు. అందుకు మీ అందర్నీ మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఆరోగ్య కేంద్రం నిర్మాణంతో పాటు భవిష్యత్ లో దాని నిర్వహణకు ఎటువంటి ఆటంకాలు రాకుండా బ్యాంకులో కొంత సొమ్ము డిపాజిట్ చేయడం గొప్ప విషయం.

వివరాలు 2లో..





# మహాత్మాగాంధీ 78వ వర్ధంతి

- రాజ్‌ఘాట్ వద్ద నివాళి అర్పించిన రాష్ట్రపతి,ప్రధాని
- మహాత్ముడికి నివాళి అర్పించిన చంద్రబాబు

న్యూఢిల్లీ : మహాత్మా గాంధీ 78వ వర్ధంతి సందర్భంగా రాజ్ ఘాట్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధాని నరేంద్ర మోదీసహా పలువురు ప్రముఖులు గాంధీకి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రముఖులు, రిటైర్డ్ అధికారులు, సామాజిక కార్యకర్తలు, విద్యార్థులు కూడా పాల్గొన్నారు. రాజ్‌గాట్‌లో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ, జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయనకు నా హృదయపూర్వక నివాళులు అర్పిస్తున్నాను. ఆయన విలక్షణ వ్యక్తిత్వం, విజయాలు మన దేశస్థులకు ఎల్లప్పుడూ సరైన మార్గాన్ని చూపిస్తూ ప్రేరణగా ఉంటాయి. అభివృద్ధి చెందిన, స్వావలంబన భారతదేశం కోసం మన సంకల్పానికి ఆయన చిహ్నంగా నిలుస్తారని తెలిపారు.మహాత్మా గాంధీ జీవితం నిజాయితీ, సత్యాగ్రహం, అహింసా మార్గదర్శకాలు మరియు సామాజిక న్యాయం కోసం చేసిన ప్రేరణాత్మక ప్రయత్నాలతో గుర్తింపు పొందింది. ఆయన వ్యక్తిత్వం మరియు విజ్ఞానం యువత, ప్రజలకి సామాజిక సమతా, దేశభక్తి మరియు స్వావలంబన పట్ల ప్రేరణగా నిలుస్తాయి.

- మిగతా 2లో..

# విద్యార్థులు నైపుణ్యంపై ఆలోచన చేయాలి..

- ఇన్నోవేషన్లను ప్రొత్సహిస్తున్నాం... స్టార్టప్ కంపెనీలకు అండగా ఉంటున్నాం
- నీటి సంరక్షణపై కుప్పంలో పైలెట్ ప్రాజెక్ట్
- విద్యార్థులతో ముఖాముఖీలో సీఎం చంద్రబాబు
- కుప్పంలోని ఆగస్త్య అకాడమీలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేపట్టిన ముఖ్యమంత్రి
- కుప్పంలో కృష్ణా జలాలకు హారతి ఇచ్చిన సీఎం
- కుప్పంలో చంద్రబాబు మూడు రోజులు పర్యటన ప్రారంభం



ప్రజాభూమి ప్రతినిధి,కుప్పం: విద్యార్థులు వినూత్నంగా ఆలోచన చేసినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. వినూత్న ఆలోచనలకు భవిష్యత్ కాలంలో మంచి అవకాశాలు దక్కుతాయన్నారు. వినూత్నంగా ఆలోచన చేసేవారికి అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని... యువత ఆ అవకాశాలను అందిపుచ్చుకోవాలని సీఎం చంద్రబాబు కోరారు. మూడు రోజుల పర్యటన నిమిత్తం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుప్పం నియోజకవర్గానికి శుక్రవారం చేరుకున్నారు. తొలి రోజు పర్యటనలో భాగంగా గుడిపల్లి మండలంలో ఆగస్త్య విద్యాచల్ అకాడమీ ప్రాంగణంలోని టీచర్ ట్రైనింగ్ సెంటర్ ను ముఖ్యమంత్రి ప్రారంభించారు.

వివరాలు 2లో..



# రాబోయే ఎన్నికల్లో ఎన్‌డిఎకు తమిళనాడు మధ్యే పోటీ

- ఎం.కె స్టాలిన్

చెన్నై : రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డిఎ వర్సెస్ తమిళనాడుల మధ్యే పోటీ ఉంటుందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ అన్నారు. ఈ ఎన్నికల్లో ఎఐఎడిఎంకె-బిజెపి కూటమిని ఓడించాలని ఆయన ఓటర్లకు పిలుపునిచ్చారు. తాజాగా జరిగిన ఎన్‌డిటివి మీడియా సమ్మిట్‌లో స్టాలిన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ద్రవిడ నమూనాగా ప్రశంసించారు. బిజెపి, ఎఐఎడిఎంకెలు అవినీతి పార్టీలుగా ఆయన అభివర్ణించారు. 'ఎన్‌డిఎ ఒక ద్రోహ కూటమి. ఈ ఎన్నికలు ఎన్‌డిఎకు తమిళనాడుల మధ్యే పోటీ ఉంటుందని నేనెప్పుడూ చెబుతూనే ఉన్నాను.

- మిగతా 2లో..

# ప్రజల సంతోషం..

## సంక్షేమమే ధ్యేయంగా పని చేద్దాం



- విధి నిర్వహణలో అలసత్వాన్ని సహించం
- నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడంలో విఫలమైనా, పని పట్ల నిర్లక్ష్యం వహించినా కఠినంగా వ్యవహరిస్తాం
- చిత్తశుద్ధి, జవాబుదారీతనంతో విధులు నిర్వర్తించండి
- గత ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖను నిర్వీర్యం చేసింది
- వేల కోట్ల ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసింది
- పంచాయతీరాజ్ శాఖను ప్రభావవంతమైన శాఖగా తీర్చిదిద్దేందుకు మీ సహకారం కావాలి
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

ప్రజాభూమి ప్రతినిధి,విశాఖ : 'ప్రజలు ఎన్నో ఆశలతో కూటమిని గెలిపించారు. వారి ఆకాంక్షలకు అనుగుణంగా మేమంతా పని చేస్తున్నాం. ప్రతి అడుగులో ప్రజలకు మంచి చేయాలన్న తపనతో ముందుకు వెళ్తున్నాం. ప్రభుత్వం చేయాలనుకున్న మంచిని ప్రజలకు చేరువ చేసేందుకు అధికారులు చిత్తశుద్ధితో బాధ్యతలు నిర్వర్తించాల'ని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. పంచాయతీరాజ్ శాఖను ప్రభావవంతమైన శాఖగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం..

2లో

# ప్రభుత్వం చేసే మంచిని చేరవేయండి

## దుష్ప్రచారాలను అంతే స్థాయిలో తిప్పికొట్టండి : పార్టీ శ్రేణులకు లోకేశ్ పిలుపు

ప్రజాభూమి ప్రతినిధి,కాకినాడ : ప్రభుత్వం చేస్తున్న ప్రతి మంచి పనినీ ప్రజల్లోకి తీసుకెళ్లాలని, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉండాలని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు.టీడీపీ 11వ బ్యాచ్ క్యాడర్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న నేతలకు ముఖ్యమైన సూచనలు చేశారు. ఎన్ని ఇబ్బందులు, కష్టాలు ఎదురైనా ఓర్పుతో, ఐక్యంగా దుష్ప్రచారాలను ఎదుర్కోవాలని సూచించారు. అభివృద్ధిపైనే కాదు, దుష్ప్రచారాల రాజకీయాన్ని కూడా ఎదుర్కోవాలని చెప్పారు. 2014 -19 మధ్య టీడీపీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసినా.. వాటిని ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లడంలో వెనుకబడ్డామని, అదే ఓటమికి ప్రధాన కారణమని ఆయన విశ్లేషించారు.

2 పేజీలో..



# ఎంజిఎన్‌ఆర్ఇజిఎ తర్వాత ఆర్‌టిఐ చట్టం హత్యకు గురికానుందా ?

## కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

న్యూఢిల్లీ : మహాత్మీగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం తర్వాత సమాచార హక్కు చట్టం హత్యకు గురికానుందా అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్థిక సర్వే 2025 - 26 సమాచార హక్కు చట్టాన్ని పున:పరిశీలించాలని పిలుపునిచ్చింది. దీనిపై కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ప్రధాని మోడీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. భారతదేశంలోని అత్యంత శక్తివంతమైన పారదర్శకత చట్టాలలో ఒకటైన దీనిని క్రమపద్ధతిలో కేంద్ర ప్రభుత్వం బలహీనపరుస్తోందని ఖర్గే ఆరోపించారు.

2లో..



ప్రజాభూమి

శనివారం, జనవరి 31, 2026



# సంపాదకీయం

## వాస్తవ పరిస్థితులను బడ్జెట్ గుర్తించేనా?




ఏటేటా బడ్జెట్‌కు ముందు ఆర్థిక సర్వే ప్రవేశ పెట్టడం, దానిపై పెద్దగా పట్టింపు లేకుండా బడ్జెట్ ప్రవేశ పెట్టడం..తూతూ మంత్రంగా సాగిపోతోంది. దేశంలో వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని బడ్జెట్ ప్రతిపాదనలు రావడం లేదు. మూడో ఆర్థిక శక్తిగా ఎదగాలన్న మాటలకు చేతలకు పొంతన లేకుండా పోతోంది. నిజం చెప్పాలంటే ప్రజలను మభ్యపెట్టడబం తప్ప, వాస్తవాలను పాలకులు గ్రహించడం లేదు. ప్రపంచ ఆర్థిక మాంద్యం తరుముకు వస్తున్న వేళ దేశీయంగా దిద్దుబాటు చర్యలు తీసుకోవడం లేదు. యువతకు చేతినిండా పిన కల్పించడం, ధరలను అదుపు చేయడం, నిరుద్యోగ సమస్యకు చెక్ పెట్టడం వంటి చర్యలను గుర్తించడం లేదు. అమెరికా వీసాల కట్టడితో మనదేశం నుంచి వెళుతున్న నిరుద్యోగులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. అక్కడా ఉద్యోగాల కల్పన అన్నది భ్రమగా మారింది. ప్రపంచంలో డాలర్ పతనం ప్రారంభం అయ్యింది. ఈ ప్రభావం భారత్‌పై తీవ్రంగా పడింది. ట్రంప్ సుంకాల కారణంగా మాన మార్కెట్లు కుదేలవుతున్నాయి. దీనిపైనా ముందస్తు వ్యూహం ఉండాలి. చెప్పాలంటే ప్రతికూల పరిస్థితుల్లో దేశం ముందుకు వెళ్లే ప్రయత్నాలు సాగాలి. మన ఉత్పత్తులను మనం ఉపయోగించే పరిస్థితి రావాలి. దేశంలోని యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించడం ద్వారా వస్తూత్పత్తిని పెంచుకోవచ్చు. ధాన్యం దిగుబడులకు అనుగుణంగా మార్కెట్ లేదు. ఇవన్నీ కూడా బడ్జెట్‌లో ఎప్పడూ చర్చించడం లేదు. ప్రస్తుతం అంటే ఫిబ్రవరి1న ప్రవేశ పెట్టే బడ్జెట్‌లో చర్చిస్తారా అన్నది చూడాలి. మనకున్న సహజ వనరులను, మానవనరులను ఎలా జోడించి వినియోగించుకోగలమో అన్న ప్రణాళిక లేకుండా బడ్జెట్ ప్రతిపాదనలు సాగుతున్నాయి. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించాలని పరితపిస్తున్న భారత్ ఒకవైపు అవకాశాలు, మరోవైపు ముప్పలు పొంచివున్నట్లు జాతీయ ఆర్థిక సర్వే అభిప్రాయపడింది. అంతర్జాతీయంగా ఆర్థిక అనిశ్చితి నెలకొన్న పరిస్థితుల్లోనూ భారత్ వచ్చే ఆర్థిక సంవత్సరంలో 7.4 శాతం వృద్ధిరేటు సాధిస్తుందని ఆర్థిక సర్వే అంచనా వేసింది. ముఖ్యంగా ప్రపంచాన్ని ఊపేస్తున్న ఏఐ విప్లవాన్ని అందిపుచ్చుకుంటే అమెరికా తర్వాత అత్యధిక ఏఐ లిటరేట్స్ ఉన్న భారతదేశం జీడీపీ పరంగా ఎక్కడికో వెళ్లిపోతుందని అంచనా వేస్తోంది. కంపెనీలన్నీ ఏఐ రంగంలో లక్షల కోట్ల డాలర్ల పెట్టుబడులు కుమ్మరించిన నేపథ్యంలో ఏమైనా తేడా వస్తే మొత్తం ప్రపంచ ఆర్థిక వ్యవస్థే 2008 తరహా సంక్షోభంలో కూరుకుపోతుందని ఆందోళన వ్యక్తం చేసింది. ఇలా జరిగే అవకాశం 10 నుంచి 20 శాతం వరకు ఉందని, దాన్ని విస్మరించలేమని చెప్పింది. అదే జరిగితే మనుగడ పోరాటంలో భాగంగా మహామహా ఐటీ కంపెనీలు పెట్టే బడ్జెట్ కోతల్లో ప్రధానంగా సమిధలయ్యేది భారతీయవైట్ కాలర్ ఉద్యోగులేనని హెచ్చరించింది. ఏఐ అమల్లోకి వచ్చిన 2022 నుంచే రొటీన్ ఉద్యోగాల కోతలు మొదలయ్యాయని, ఆర్థిక సంక్షోభం ఖాయమైతే తీవ్రత ఊహించలేని విధంగా ఉంటుందని అప్రమత్తం చేసింది. కేంద్రం ఏఐ ఆర్థిక మండలిని ఏర్పాటు చేసి, ఉద్యోగాలను కాపాడుకొనే మార్గాలను అన్వేషించాలని పిలుపునిచ్చింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం పార్లమెంటులో ఎకనామిక్ సర్వేను ప్రవేశ పెట్టారు. దీని ప్రకారం.. 2026-27 ఆర్థిక సంవత్సరం లో భారతదేశపు ఎకానమీ 6.8 శాతం నుండి 7.2 శాతం మధ్య వృద్ధి చెందుతుందని అంచనా వేశారు. ప్రపంచవ్యాప్తంగా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ఆర్థిక అనిశ్చితి నెలకొన్నప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థ మాత్రం స్థిరంగా దూసుకుపోతుండటం విశేషం. మన దేశ సంభావ్య వృద్ధి రేటు సుమారు 7 శాతంగా ఉంటుందని సర్వే పేర్కొంది. దేశీయ డిమాండ్.. వృద్ధికి వెన్నెముక ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితులు కొంత ఆందోళనకరంగా ఉన్నప్పటికీ, భారతదేశం అంతర్గత బలాలు ఆర్థిక వ్యవస్థను కాపాడుతున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో వినియోగం పెరగడం, వ్యవసాయ రంగం మెరుగైన ప్రదర్శన కనబరచడం వృద్ధికి ప్రధాన కారణాలుగా మారాయి. అదేవిధంగా పట్టణ ప్రాంతాల్లో కూడా ప్రజల కొనుగోలు శక్తి పెరిగింది. ప్రభుత్వం చేపట్టిన పన్ను హేతుబద్ధీకరణ చర్యల వల్ల సామాన్యుడి చేతిలో ఖర్చు పెట్టడానికి ఎక్కువ డబ్బులు మిగులుతున్నాయని, ఇది దేశీయ మార్కెట్లో వస్తువుల డిమాండ్ పెరగడానికి దోహదపడిందని సర్వే విశ్లేషించింది. అయితే అంతర్జాతీయ మార్కెట్లలో వచ్చే ఒడిదుడుకులను తట్టుకోగలిగేంత పటిష్టమైన బఫర్స్ భారత్ వద్ద ఉన్నాయని ప్రభుత్వం ధీమా వ్యక్తం చేసింది. ఆర్థిక క్రమశిక్షణ పాటించడం వల్ల విదేశీ పెట్టుబడులు కూడా ఆశాజనకంగా ఉన్నాయని పేర్కొంది. సవాళ్లు , భవిష్యత్తు అంచనాలు వృద్ధి రేటు బాగున్నప్పటికీ, ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ట్రేడ్ ఫ్రాగ్మెంటేషన్, ఆర్థిక రంగంలో నెలకొన్న సున్నితమైన పరిస్థితులపై సర్వే హెచ్చరించింది. గ్లోబల్ మార్కెట్లలో వచ్చే మార్పులు మనపై కొంత ఆలస్యంగా ప్రభావం చూపే అవకాశం ఉందని, కాబట్టి నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణలు , స్థిరమైన స్థూల ఆర్థిక విధానాలు మన దేశాన్ని ప్రపంచ ఆర్థిక పటంలో అగ్రస్థానంలో నిలుపుతాయని ఎకనామిక్ సర్వే ఆశాభావం వ్యక్తం చేసింది.

విద్యార్థులు ఏఐని విచ్చలవిడిగా వాడటం వల్ల ఆందోళన, కుంగుబాటు పెరిగి సమస్యను పరిష్కరించే సామర్థ్యాన్ని కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేసింది. మొత్తంగా ఆర్థిక సర్వే ఆశాజనక సూచనలు చేసినా, క్షేత్రస్థాయిలో అందుకు విరుద్ధ పరిస్థితి ఉంది. నిరుద్యోగం తాండవిస్తోంది. పేదరికం ఇంకా పెరుగుతోంది. వీటిని సమీక్షించాల్సిన అసవరం ఉంది. ఆ మేరకు బడ్జెట్‌లో ప్రతిపాదనలు రావాలి. సమస్యలను చర్చించి, అధిగమించే ప్రయత్నాలు చేపట్టాలి. అప్పుడే ఆర్థికంగా దేశం బలోపేతం కాగలదు.

## విద్యార్థులు నైపుణ్యం పై ఆలోచన చేయాలి..

రూ. 3 కోట్ల వ్యయంతో 11 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆగస్త్య విద్యాచల్ అకాడమీ టీచర్ ట్రైనింగ్ సెంటర్ ను ఏర్పాటు చేసింది. ఏడాదికి 5 వేల మంది టీచర్లు, స్కూల్ లీడర్లను తీర్చిదిద్దేలా ఆగస్త్య విద్యాచల్ అకాడమీ శిక్షణ ఇవ్వనుంది. ఆధునిక, శాస్త్రీయ శిక్షణా కేంద్రంగా అగస్త్య విద్యాచల్ అకాడమీకి జాతీయ స్థాయిలో మంచి పేరుంది. ఐ×జులు, బ్లాక్ రిసోర్స్ సెంటర్లు, లైవ్ ఇంట్రాక్షన్ కోసం టూ వే బ్రాడ్ కాస్ట్ స్టూడియోలతో అత్యాధునిక ఏర్పాట్లు ఈ టీచర్ ట్రైనింగ్ సెంటర్లో చేశారు. అకాడమీలోని శిక్షణా కేంద్రాన్ని పరిశీలించిన ముఖ్యమంత్రి ట్రైనింగ్ సెంటరుకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. దీంతో పాటు అకాడమీ ప్రాగంణంలోనే లెర్నర్స్ అకామిడేషన్ ఫెసిలిటీ సెంటర్ కు చంద్రబాబు శంకుస్థాపన చేశారు. రూ.10 కోట్ల వ్యయంతో అకామిడేషన్ ఫెసిలిటీ సెంటర్ నిర్మించేలా ప్రణాళికలను సిద్దం చేసింది ఆగస్త్య అకాడెమీ సెంటర్. ప్రస్తుతం 240 మందికి అకాడెమిషన్ ఫెసిలిటీ కల్పిస్తుండగా... దీన్ని మరింత విస్తరిస్తూ ఆగస్త్య విద్యాచల్ అకాడెమీ నిర్మాణాలు చేపట్టింది. ఇదే ప్రాంగణంలో రూ. 2 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఒబెరాయ్ విజిటర్స్ సెంటర్ కు సీఎం శంకుస్థాపన చేశారు. మల్టీ మీడియా ఎక్స్ పీరియన్స్ కలిగించేలా విజిటర్స్ సెంటర్ రూపకల్పన చేసినట్టు ఆగస్త్య విద్యాచల్ అకాడెమీ ప్రతినిధులు సీఎంకు వివరించారు.

**ట్రైనింగ్ పరిశీలన..విద్యార్థులతో ముఖాముఖి :** ట్రైనింగ్ తీసుకుంటున్న టీచర్లను ముఖ్యమంత్రి చంద్రబాబు పలకరించారు. రకరకాల కిట్లతో టీచర్ ట్రైనింగ్ ఇస్తున్న విధానాన్ని పరిశీలించారు. పిల్లలకు సులువుగా అర్థమయ్యే రీతిలో బోధన ఏ విధంగా చేయాలనే అంశంపై శిక్షణ తీసుకుంటున్నట్టు సీఎంకు టీచర్లు వివరించారు. ఆ తర్వాత అలాగే ఆగస్త్య విద్యాచల్ అకాడెమీలోని ఆడిటోరియంలో విద్యార్థులతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. అకాడెమీ చేపడుతున్న కార్యక్రమాలు, విద్యార్థులకు శాస్త్ర, సాంకేతికాంశాలపై అందిస్తున్న శిక్షణపై వీడియో ప్రదర్శనను విద్యార్థుల మధ్యలో కూర్చొని ముఖ్యమంత్రి చూశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖ్యమంత్రి ఇంటరాక్షన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."ఈ సంస్థ ఛైర్మన్ రామ్ జీ రాఘవన్ తో నాకు 25 ఏళ్ల నుంచి పరిచయం. మంచి ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభిస్తానని నాతో చెప్పారు... నేను అంగీకరించాను. 25 ఏళ్లుగా ఈ అకాడమీని సమర్ధవంతంగా నిర్వహిస్తున్నారు. ఇండియాలో ప్రముఖ సెంటరుగా పేరు తెచ్చుకుంది. స్వచ్ఛమైన వాతావరణంలో ఈ అకాడెమీ ఏర్పాటైంది. ఈ అకాడెమీలో చేపడుతున్న విధానాలే ఏపీ ఫ్యూచర్ విధానాలు. ప్రపంచ వ్యాప్తంగా మారుతున్న పరిణామాలను అందిపుచ్చుకోవాలి. అలా అందిపుచ్చుకోవడం వల్లే ఐటీ రంగంలో ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వాళ్లు విస్తరించారు. అప్పట్లో ఐటీని ప్రమోట్ చేశాను... ఇప్పుడు ఏఐ గురించి అందరూ ఆలోచన చేయాలని చెబుతున్నాను."అని ముఖ్యమంత్రి చెప్పారు.

**భవిష్యత్ ఎలా ఉండబోతోందో విద్యార్థులు అంచనా వేయాలి**

"విద్యార్థుల ఆలోచనా విధానాన్ని మార్చుకోవాలి... భవిష్యత్ మనదే. రాబోయే రోజుల్లో మరిన్ని కొత్త ఆవిష్కరణలు వస్తాయి. కొత్త ఆవిష్కరణలకు, స్టార్టప్ కంపెనీలకు అవకాశాలు దక్కేలా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ పెట్టాం. డ్రోన్, స్పేస్ సిటీ వంటి వాటితో భవిష్యత్ రంగంలో ఏపీని అభివృద్ధి చేస్తున్నాం. భవిష్యత్ భారతదేశం ఎలా ఉండబోతోందనే అంశంపై విద్యార్థులు కూడా అవగాహన పెంచుకోవాలి. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు... ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను గమనించాలి. విద్యుత్ రంగంలో మార్పులు వస్తున్నాయి... విద్యుత్ కొనుగోళ్ల ఛార్జీలు తగ్గించగలిగాం. టెక్నాలజీని అందిపుచ్చుకుంటే విద్యుత్ ఛార్జీలను తగ్గించవచ్చు. కుప్పాన్ని ప్రయోగశాలగా చూస్తాను... ఇక్కడికి అన్ని రకాల టెక్నాలజీలను తెస్తున్నాం. హంద్రీ-నీవా ద్వారా కుప్పం వరకు నీళ్లను తెచ్చాం... నీటి భద్రత కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం. నీటి సంరక్షణ విషయంలో ఆగస్త్య అకాడెమీ ప్రతినిధులు వినూత్నంగా ఆలోచన చేయాలి. నీటి సంరక్షణ, నీటి సద్వినియోగం విషయంలో కుప్పంలో పైలెట్ ప్రాజెక్టు చేపడదాం."అని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ప్రజా ప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు, కుప్పం స్థానిక నేతలు పాల్గొన్నారు.

## ప్రజల సంతోషం..

### సంక్షేమమే ధ్యేయంగా పని చేద్దాం

ప్రతి అడుగులో పాదర్శకత, జవాబుదారీతనంతో పని చేస్తున్నాం.. ఇందుకు ఉద్యోగులకు కూడా అన్ని విధాలా అండగా నిలుస్తున్నామని చెప్పారు. ఉద్యోగులు కూడా అంతే చిత్తశుద్ధి, జవాబుదారీతనంతో పని చేయాలని ఆశిస్తున్నామన్నారు. అలసత్వం, అవినీతికి తావులేకుండా ప్రతి ఒక్కరు పని చేయాలని నిర్దేశం చేశారు. శుక్రవారం విశాఖ కలెక్టరేట్ లో ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, ఇంజినీరింగ్ విభాగం, గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉపాధి హామీ పథకం కింద పల్లెపండగ 1.0, పల్లెపండగ 2.0, అడవితల్లి బాట, జల్ జీవన్ మిషన్ తదితర విభాగాల్లో ఇప్పటి వరకు జరిగిన పనులపై ఆరా తీశారు. గత ఏడాది నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేశారా? లేదా? పూర్తి చేయకపోతే కారణాలు ఏంటి? అనే అంశాలపై అధికారుల నుంచి వివరణ తీసుకున్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లా డుతూ "కూటమి ప్రభుత్వం ప్రతి అడుగులో ప్రజలకు మంచి చేయా లన్న లక్ష్యంతో పని చేస్తుంది. గత ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థ ను పూర్తిగా నిర్వీర్యం చేసింది. పంచాయతీల్లో స్వపరిపాలనకు చోటు లేకుండా చేసింది. ఆర్థిక క్రమశిక్షణ లేకుండా విచ్చల విడితనంతో ఇష్టారాజ్యంగా నిధులు దారి మళ్లించింది. జల్ జీవన్ మిషన్ లక్ష్యాల ను కూడా పూర్తిగా నిర్వీర్యం చేసింది. రూ. 4 వేల కోట్లు దుర్విని యో గం అయ్యాయి. లక్ష్యాలకు విరుద్ధంగా ముక్కలు ముక్క లుగా పైపు లు వేసి వదిలేసింది. పనులు చేసినట్టు రికార్డులు చూవి స్తున్నాయి గాని, ఒక్క ఇంటికి కూడా నీరు ఇచ్చిన దాఖలాలు లేవు. గత ప్రభు త్వం చేసిన తప్పులను సరిదిద్దుకుంటూ, వ్యవస్థలను బలోపేతం చేసు కుంటూ ముందుకు వెళ్తున్నాం. ఐదేళ్ల పాలనలో ఎన్నో తప్పులు చేశా రు. సోషల్ ఆడిట్ విషయంలో కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిం చారు. గత ప్రభుత్వ హయాంలో తప్పులు చేసిన వారిపై చర్యలు కూడా లేదు.

**పొగడ్తలు కాదు..పని కావాలి :** నాకు చప్పట్లు, పొగడ్తలు అవసరం లేదు. పని మాత్రమే కావాలి. ఉన్నత స్థాయి అధికారి నుంచి ఫీల్డ్ అసిస్టెంట్ వరకు ప్రతి ఒక్కరు నిబద్ధతతో పని చేయాలి. ఉపాధి హామీ, జల్ జీవన్ మిషన్ పనుల్లో నిర్లక్ష్యాన్ని, నిధుల దుర్వినియోగాన్ని సహించం. నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడంలో విఫలం అయినా, పని పట్ల నిర్లక్ష్యం వహించినా కఠినంగా వ్యవహరిస్తాం. సోషల్ ఆడిట్ కూడా మొక్కుబడిగా కాకుండా పక్కాగా జరగాలి. క్షేత్ర స్థాయిలో ఉన్న ప్రతి వ్యక్తికి అభివృద్ధి ఫలాలు అందాలి.

**నా వైపు నుంచి ఎలాంటి రాజకీయ సిఫార్సులు రావు**

నా వైపు నుంచి ఎలాంటి రాజకీయ ఒత్తిడులు, సిఫార్సులు ఉండవు. ప్రతి అధికారి నిబంధనలకు లోబడి మాత్రమే పని చేయాలి. గత ప్రభుత్వంలో పని చేసిన కొంత మంది అధికారులు ఇప్పటికీ ఆ నాయకులతో సంబంధాలు కొనసాగిస్తూ.. ప్రభుత్వ పాలసీల అమలులో నిర్లక్ష్యం వహిస్తున్న విషయం మా దృష్టికి వచ్చింది. పనిలో అలసత్వాన్ని అస్సలు సహించం. ఎలాంటి రాజకీయ ప్రలోభాలకు తావులేకుండా ప్రతి ఒక్కరు నిబంధనల మేరకు మాత్రమే పని చేయాలి. పంచాయతీరాజ్ శాఖను బలోపేతం చేసేందుకు ఎన్నో సంస్కరణలు అమలు చేస్తున్నాం. ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న ప్రమోషన్లు ఎలాంటి ప్రలోభాలకు తావులేకుండా పూర్తి చేశాం. ఒకేసారి 10 వేల మందికి పదోన్నతులు కల్పించి మా చిత్తశుద్ధిని చాటుకున్నాం. ఏ కష్టం వచ్చినా అండగా ఉంటున్నాం. ఉమ్మడి కడప జిల్లాలో ఓ ఎంపీడీవోపై దాడి జరిగితే వెంటనే స్వయంగా వెళ్లి భరోసా ఇచ్చాం. మీ ప్రమోషన్ల సంతోషం.. ప్రజల్లో నూ కనబడాలి. రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మేము ఎంతో కష్టపడుతున్నాం. కేంద్ర పెద్దల మద్దతు కూడగట్టి నిధులు సాధిస్తు న్నాం. మా కష్టానికి సార్ధకత చేకూరేలా అధికారులు పని చేయాలి. ప్రజల సంక్షేమం, సంతోషం ధ్యేయంగా అంతా పని చేయాలి. ప్రజల కు మంచి చేయాలన్న కూటమి ప్రభుత్వ సంకల్పానికి మీరు తోడుగా నిలవాలి" అన్నారు. ఈ సమావేశంలో విశాఖ దక్షిణ శాసన సభ్యులు శల్ వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, ఉపాధి హామీ పథకం డైరెక్టర్ శ షణ్ముఖ్ కుమార్, విశాఖపట్నం కలెక్టర్ హరీంద్రప్రసాద్, పంచాయ తీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, ఇంజినీరింగ్ విభాగం, గ్రామీణ నీటిపారు దలశాఖల రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## పభుత్వం చేపే మంచిని చేరవేయండి

డోర్ టూ డోర్ క్యాంపెయిన్‌లతో క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు. కూటమి నాయకుల మధ్య సఖ్యత చాలా ముఖ్యమని లోకేశ్ పేర్కొన్నారు. కూటమిని చీల్చేందుకు కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నా, కూటమిని విడదీయడం ఎవరి తరం కాదని స్పష్టం చేశారు. గ్రామ స్థాయిలో కూటమి నేతలందరినీ కలుపుకొని కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. టీడీపీ నేతలు ఎవరూ అలగవద్దని... సమస్యలను కూర్చొని చర్చించుకుందామని సూచించారు. తప్పుడు ప్రచారాలను వాస్తవాలతో తిప్పికొట్టాలని మంత్రి లోకేశ్ ఆదేశించారు. మరోవైపు కాకినాడలో పర్యటించిన మంత్రి లోకేశ్.. జేఎన్టీయూ విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. 'హలో లోకేశ్' కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు.. లోకేశ్ ఆసక్తికర సమాధానాలు ఇచ్చారు. 'మీరెప్పుడైనా క్లాస్‌లకు బంక్ కొట్టారా?' అని విద్యార్థులు అడగ్గా.. లోకేశ్ నవ్వుతూ 'తాను ఎప్పుడూ బంక్ కొట్టలేదు' అని సమాధానమిచ్చారు. తన ఎంబీఏ చదువులో 90? అటెండెన్స్ ఉందని, తన భార్య బ్రాహ్మణికి 100? అటెండెన్స్ ఉందని ఆయన చెప్పారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా సంభాషించి, వారి సందేహాలను తీర్చారు మంత్రి లోకేశ్.

## ఆర్థిక అసమానతలు ఉండకూడదు..

మనతో పాటు సమాజం కూడా బాగుండాలన్నదే మన సంస్కృతి. ఇప్పటి వరకూ పాఠశాలలకు, ఆస్పత్రులకు, దేవాలయాలకు, సత్రాలకు, ఆట స్థలాలకు ఎంతోమంది దాతలు పెద్ద ఎత్తున విరాళాలు ఇచ్చారు. మనదేశ సంస్కృతి, సంప్రదాయాలు మరే దేశంలోనూ కనిపించవు. అమెరికాలోనైతే 18 ఏళ్లకే పిల్లలు బయటకు వెళ్లి స్వతంత్రంగా జీవిస్తారు. కానీ మనదేశంలో పిల్లలు ఎంత పెద్దవారైనా జీవితాంతం వారిని తల్లిదండ్రులు కనిపెట్టుకునే ఉంటారు. 1995లో నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మెడిసిన్ చేసిన ఎంతోమంది అమెరికా వెళ్లేవాళ్లు. ఇది చూసి చాలామంది నాతో..బ్రెయిన్ డ్రెయిన్ అవుతోందన్నారు. రాబోయే రోజుల్లో బ్రెయిన్ గెయిన్ అవుతుందని వారికి చెప్పాను అని ముఖ్యమంత్రి అన్నారు.

**పేదల అభ్యున్నతి కోసం పీ4 :**

నేను జన్మభూమి కార్యక్రమానికి పిలుపునిచ్చినప్పుడు ఎంతోమంది ప్రవాసాంధ్రులు తాము పుట్టి పెరిగిన ఊరికి సాయం చేసేందుకు ముందుకొచ్చారు. మనందరం గ్రామీణ ప్రాంతాల్లో చిన్న కుటుంబాల్లో పుట్టినవారమే. అవకాశాలు అందిపుచ్చుకుని అంచెలంచెలుగా ఎదిగాం. రహదారులు, ఎయిర్ పోర్టులు, విద్యుత్ రంగంలో వేగవంతమైన అభివృద్ధికి పీ4 మోడల్ సరైందని కేంద్రం భావిస్తోంది. అయితే ధనిక, పేదల మధ్య వ్యత్యాసాలు పెరిగిపోతున్నాయి. నేను అందుకే పేదల అభ్యున్నతి కోసం పీ4 తీసుకొచ్చాను. పేదలు సంపాదించే స్థాయికి చేరితేనే సమాజంలో ఆర్థిక అసమానతలు తగ్గుతాయి. చదువు అనేది గేమ్ ఛేంజర్. అంబేద్కర్, అబ్దుల్ కలామ్ ఆర్థిక సాయంతోనే అత్యున్నత స్థాయికి ఎదిగారు. పీ4 కార్యక్రమం లక్ష్య సాధనలో 50 శాతం రీచ్ అయ్యాం. 10 లక్షల 42 వేల మందిని లక్షా 2 వేల మంది దత్తత తీసుకున్నారు. ప్రవాసాంధ్రులు కూడా పేదలకు ఆర్థిక చేయూత అందించేందుకు ముందుకు రావాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు.

**దాతృత్వం గొప్పది :** 'గుంటూరు మెడికల్ కాలేజీలో చదివిన వారిలో 8 మందికి పద్మశ్రీలు రావడం గొప్ప విషయం. మన రాష్ట్రంలో ఆంధ్రా మెడికల్ కాలేజీ తర్వాత ఏర్పాటైన రెండవది గుంటూరు మెడికల్ కాలేజీనే. జీజీహెచ్ లో మాతా, శిశు ఆరోగ్య కేంద్రాన్ని 2,69,245 చదరపు అడుగుల విస్తీర్ణంలో, 5 అంతస్తుల్లో ఏర్పాటు చేశారు. మొత్తంగా 600 బెడ్లు ఈ బ్లాకులో ఉన్నాయి. ప్రసూతి విభాగం 300 బెడ్లు, పిడీయాట్రిక్స్ విభాగంలో 200 బెడ్లు, ఇక చీ×జఖ, ా×జఖ, ్ా×జఖ వంటి విభాగాల్లో మిగిలిన బెడ్లు ఉన్నాయి. నిర్మాణం కోసం డాక్టర్ గవిని ఉమాదేవి రూ.22 కోట్లు, నళిని-వెంకట్ తేళ్ల రూ.8 కోట్లు, వాసిరెడ్డి రమాదేవి-కొండ్రగుంట వెంకట్రావు రూ. 4.32 కోట్లు, మొవ్వ వేదవతి-వెంకటేశ్వరరావు రూ. 4.04 కోట్లు, డాక్టర్ తేలికిచర్ల-గుడిమెడ కుటుంబాలు రూ. 3.60 కోట్లు, డాక్టర్ లక్ష్మీ-చౌదరి గంగ రూ.3.40 కోట్లు, బీనా నూతక్కి-గోపాలరావు రూ.3.20 కోట్లు ఇచ్చారు. పూర్వ విద్యార్థులు ఈ బ్లాక్ నిర్మాణంతో పాటు... గతంలో రూ.35 కోట్లను వెచ్చించి ఆడిటోరియం నిర్మించారు తులసీ సీడ్స్ సహా పలువురు దాతలు ముందుకొచ్చారు. గుంటూరు ఎంపీ , కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ రూ.80 కోట్ల వరకూ విరాణాలు సేకరించి పనులు పూర్తి చేస్తున్నారు. నాట్కో కూడా 2017-18లో రూ. 47 కోట్లు , ఈ ఏడాది రూ.18 కోట్లు, క్యాన్సర్ చికిత్సకు రూ. 18 కోట్లు, ఇతరత్రా అవసరాలకు రూ. 12 కోట్లు ఖర్చు చేశారు. అలాగే గుంటూరులో మిలీనియమ్ బ్లాక్ కోసం రూ. 16 కోట్లు, విశాఖ ఏయూ మెడికల్ కాలేజీ బ్లాక్ నిర్మాణం కోసం రూ. 60 కోట్లు, కాకినాడ ఆస్పత్రికి రూ. 40 కోట్లు, కర్నూలు మెడికల్ కాలేజీకి రూ, 20 కోట్లు ఖర్చు చేయడం అభినందనీయం.' అని సీఎం చంద్రబాబు అన్నారు.

**మేటి నగరంగా అమరావతి :** అమరావతి నూతన గ్రీన్ ఫీల్డ్ నగరంగా అవతరిస్తోందని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన 2025-26 ఆర్థిక సర్వేలో స్పష్టం చేసింది. ప్రధాని మోదీ నాయకత్వంలో 2038 నాటికి ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మన దేశం తయారవుతుంది. 2047 నాటికి స్వర్ణాంధ్ర లక్ష్య సాధనతో మనం ముందుకెళ్తున్నాం. రాజధానికి అంత భూమి ఎందుకు, 100 ఎకరాల్లో సచివాలయం కట్టేస్తే చాలని ఎంతోమంది అన్నారు. కానీ జాతికి గుర్తింపు లభించాలన్నా, అన్ని ప్రాంతాలతో సమానంగా మనం ఉండాలన్నా అభివృద్ధి చెందాలి. కర్ణాటక రాష్ట్రానికి బెంగుళూరు, తమిళనాడుకు చెన్నై , తెలంగాణకు హైదరాబాద్ నగరాలున్నాయి. మనం అమరావతిని చిన్న నగరంగా వదిలేస్తే ఆర్థిక వ్యవస్థలో వెనకబడతాం. అందుకే హైదరాబాద్ కంటే మెరుగైన నగరం కట్టాలని నిర్ణయించాం. ఈ 30 ఏళ్లలో ప్రపంచంలో ఎంతో అభివృద్ధి జరిగింది. టెక్నాలజీలో పెను మార్పులు వచ్చాయి. అమెరికాలో సిలికాల్ వ్యాలీ ఉంది... మరి ఇండియాలో ఏముందని అడిగే వారికి అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ఉందన్నదే మన సమాధానం. ఆనాడు సైబరాబాద్ నిర్మించాం. నేడు క్వాంటమ్ వ్యాలీకి శ్రీకారం చుట్టాం. ఒకప్పుడు ఇళ్లలో కరెంటే ఉండేది కాదు ఇప్పుడు ఇంటిపైనే కరెంటు తయారు చేసుకుంటున్నాం. 1999లో నాటి అసెంబ్లీలో కరెంటు గురించే గంటల కొద్దీ చర్చలు జరిగేవి. అప్పుడు విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చాం. విద్యుత్ రంగంలో మన దేశం నెంబర్ వన్ గా ఉండటం గర్వకారణం. అమెరికాలో కూడా నాలుగు గ్రిడ్ లు ఉండగా... ప్రపంచంలో సింగిల్ పవర్ గ్రిడ్ ఉండే ఏకైక దేశం మనదే. సోలార్ విండ్ పంపుడ్ స్టోరేజీకి శ్రీకారం చుడుతున్నాం. ఇంకో పదేళ్లలో గుంటూరు సహా అమరావతి ప్రాంత రూపురేఖలు ఎలా మారతాయో మీరే చూస్తారు. గుంటూరు, మంగళగిరి, విజయవాడ కార్పొరేషన్లు కలిసిపోతాయి. 182 కిలోమీటర్ల ఔటర్ రింగ్ రోడ్డు వస్తుంది. రెన్యువబుల్ ఎనర్జీ ఉంటుంది. పొల్యూషన్ మాటే వినపడదు. 1995లో ఐటీని , 2000లో బయో టెక్నాలజీని ప్రమోట్ చేశాము. ఆనాడు జినోమ్ వ్యాలీకి భూములిచ్చి ప్రోత్సహించగా ఆ తర్వాత కాలంలో భారత్ బయోటెక్ కొవిడ్ వ్యాక్సిన్ అక్కడి నుంచే తయారు చేసిందని సీఎం అన్నారు.

**రాష్ట్రమంతటా సంజీవని :** టెక్నాలజీని అందుబాటులోకి తీసుకొచ్చి నాణ్యమైన వైద్య సేవలను ప్రజలకు అందించే లక్ష్యంతో సంజీవని ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టాం. ప్రజల హెల్త్ రికార్డులను డిజిటలైజ్ చేసేలా ఈ ప్రాజెక్టును రూపొందిస్తున్నాం. కుప్పంలో పైలట్ ప్రాజెక్టు అయింది. త్వరలో రాష్ట్రమంతటా విస్తరించి రోల్ మోడల్ గా మారుస్తాం. కుప్పంలో 70 వేల మందికి క్లినికల్ టెస్టులు చేశాం. 2026లో డిజిటల్ హెల్త్ రికార్డులు చేయడమే కాకుండా 72 లక్షలమంది రోగుల డేటా తీసుకుంటున్నాం. ఎప్పటికప్పుడు రియల్ టైమ్ మానిటరింగ్ చేస్తున్నాం. నేడు కార్పొరేట్ ఆస్పత్రులు ఫైవ్ స్టార్ హోటళ్లను మించిపోతున్నాయి. రోగి చికిత్స ఖర్చు కంటే రూమ్ ఖర్చే ఎక్కువవుతోంది . త్వరలో ఎయిర్ అంబులెన్స్ లు వస్తున్నాయి. 2026లో డ్రోన్ అంబులెన్స్ తీసుకురావాలని అనుకుంటున్నాం. ప్రవాసాంధ్రులు అమెరికా నుంచి వర్చువల్ గా లేక ఇక్కడికి వచ్చినప్పుడు కానీ పేషెంట్లకు ట్రీట్ మెంట్ చేసి, మెరుగైన వైద్య సేవలకు తగిన సూచనలు చేయాలని సీఎం సూచించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి సత్యకుమార్ సహా పలువురు ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.



## రాబోయే ఎన్నికల్లో ఎన్‌డిఎకు తమిళనాడు మధ్యే పోటీ

బిజెపితో ఉన్న ప్రతిఒక్కరూ అవినీతిపరులే. ఎఐఎడిఎంకె కూడా. సుప్రీంకోర్టు కూడా ఎఐఎడిఎంకెని శిక్షించింది. ఇప్పుడు మీరు వాటన్నింటినీ వాషింగ్ మెషిన్‌లో కడిగివేశారా డిఎంకె ప్రభుత్వ హయాంలో 4 వేల దేవాలయ్యాయి పవిత్రమయ్యాయి. అయితే ఎన్ఇపిని అంగీకరించకపోవడం వల్ల పెండింగ్‌లో ఉన్న నిధులు మాకు విడుదల చేయడం లేదు. పెండింగ్ నిధులు మాకు ఎప్పుడు అందుతాయి కోయంబత్తూర్, మధురై మెట్రో ప్రాజెక్టులకు ఎప్పుడు ఆమోదం లభిస్తుంది అని స్టాలిన్ బిజెపిని ఈసందర్భంగా ప్రశ్నించారు.

## ఎంజిఎన్‌ఆర్ఇజిఎ తర్వాత ఆర్‌టిఐ చట్టం హత్యకు గురికానుందా ?



బ్యూరోక్రాట్ల సర్వీస్ రికార్డులు, బదిలీలు, సిబ్బంది నివేదికలను బహిర్గతం చేయడం, మంత్రివర్గ వీటోతో సహా సర్వే సూచనలు, ప్రజా జవాబుదారీతనాన్ని నీరుగార్చాలనే ప్రభుత్వ ఉద్దేశాన్ని ప్రతిబింబిస్తున్నాయని ఖర్గే అన్నారు. ఆర్థేక సర్వే పున:పరిశీలనకు పిలుపునిచ్చింది. అంటే మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం తర్వాత హత్యకు గురికావడం సమాచార హక్కు చట్టం వంతునా అని ఖర్గే సామాజిక మాధ్యమం ఎక్స్ పోస్టులో ప్రశ్నించారు. 2014 నుండి 2025 వరకు ఆర్‌టిఐ కేసులు 26 వేలు పెండింగ్‌లో ఉన్నాయి. సమాచార కమిషనర్ల పదవీకాలం, వారి వేతనాలను కేంద్రం నియంత్రించడానికి అనుమతినిస్తూ 2019లో సవరణలు ప్రవేశట్టడం జరిగింది. ఇప్పుడు కేంద్రం కమిషనర్ల స్వాతంత్ర్యాన్ని బలహీనపరిచిందని ఖర్గే ఆరోపించారు. డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ చట్టం 2023ను కూడా ఖర్గే విమర్శించారు. ఇది ఆర్‌టిఐ చట్టంలోని ప్రజా ప్రయోజన నిబంధనను తొలగించిందని, ప్రభుత్వం గోప్యత పరిశీలనకు వ్యతిరేకంగా ఒక కవచంగా ఉపయోగించుకునేలా చేసిందని విమర్శించారు. డిసెంబర్ 2025 వరకు కేంద్ర సమాచార కమిషన్ ప్రధాన సమాచార కమిషనర్ లేకుండా పనిచేసింది. 11 సంవత్సరాలలో ఏడవసారి కూడా కమిషనర్ పదవి భర్తీ కాలేదు అని ఖర్గే ఎత్తిచూపారు. 2014 నుండి వందమందికి పైగా ఆర్‌టిఐ కార్యకర్తలు చనిపోయారన్న విషయాన్ని ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. కాంగ్రెస్ నేతృత్వంలోని యుపిఎ పాలనలో ఆమోదించిన విజిల్‌బ్లోయర్స్ ప్రొటెక్షన్ యాక్ట్ 2014ను అమలు చేయడంలో బిజెపి విఫలమైందని ఖర్గే ఆరోపించారు.

## మహాత్మాగాంధీ 78వ వర్ధంతి

కార్యక్రమంలో గాంధీకి ప్రత్యేక పుష్పాంజలి, ప్రతిమలకు పూల మాలలు, స్మరణీయ ప్రసంగాలు మరియు సంగీత కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. భక్తులు, స్థానికులు, పర్యాటకులు కూడా భాగస్వామ్యమై, గాంధీ జీవితం, సూత్రాలు గురించి అవగాహన పెంపొందించుకున్నారు. మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన ఎక్స్‌లో ట్వీట్ చేసారు.జాతిపిత మహాత్మా గాంధీ 78వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళి అర్పిస్తున్నాను. అహింసా విధానంతో కోట్ల మంది దేశప్రజలను ఒక్కతాటిపై నడిపి స్వాతంత్యం÷-ర సాధించారు. గాంధీజీ బోధనలైన సత్యం, అహింస, శాంతి, సేవ అనే సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ నిత్యం పాటించాలి. స్వదేశీ, మహిళా సాధికారత, గ్రామ స్వరాజ్యం, పేదరిక నిర్మూలన వంటి గాంధీజీ ఆశయాలను నిజం చేసేందుకు చిత్తశుద్ధితో పనిచేద్దామని అన్నారు. వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జాతిపిత మహాత్మా గాంధీకి నివాళులర్పించారు. 'సత్యం తాత్కాలికంగా ఓడినట్టుగా కనిపించవచ్చు.. కానీ ఎప్పటికీ ఓడదు' అని చెప్పడమే కాక.. తన చివరి శ్వాస వరకు సత్యానికే అంకితమైన జీవితాన్ని గడిపిన మహనీయుడు మహాత్మా గాంధీ. నేడు జాతిపిత వర్ధంతి సందర్భంగా ఆయనకు మనస్ఫూర్తిగా నివాళులు' అని వైఎస్ జగన్ ట్వీట్ ద్వారా పేర్కొన్నారు. ఈ ట్వీట్ ద్వారా గాంధీజీ జీవితాన్ని, ఆయన బోధనలను జగన్ గుర్తుచేసుకున్నారు.

ప్రజాభూమి
ఎన్టీఆర్, కృష్ణా
శనివారం, జనవరి 31, 2026


## ప్రకృతి విపత్తుల్లో వ్యక్తులతోపాటు,
# కమ్యూనిటీలు ప్రధానపాత్ర పోషించాలి

### రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ;
రాష్ట్రంలో ప్రాణ, ఆస్తి నష్టాన్ని కనిష్ట స్థాయికి తగ్గింపే ధ్యేయంగా రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ప్రధాన లక్ష్యంతో ఈ ఏడాది చివరికల్లా ఆ నష్టాన్ని గణనీయంగా తగ్గిస్తామని రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ అన్నారు.స్థానిక బందరు రోడ్డులోని డీవీ మేనర్ హోటల్ లో రాష్ట్ర విపత్తు రిస్క్ తగ్గింపు కోసం రిస్క్ కమ్యూనికేషన్, కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్‌పై రెండు రోజులపాటు నిర్వహించిన వర్క్ షాపులో భాగంగా రెండో రోజు శుక్రవారం డిజా స్టర్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ మాట్లాడు తూ.. రాష్ట్రంలో తరచుగా సంభవించే తుఫాను లు, వరదల సమయంలో సమాచారాన్ని త్వరితగతిన చేరవేసేందుకు రాష్ట్ర, జిల్లా, మండల స్థా యి లో ప్రత్యేక



కమ్యూనికేషన్ ఫ్రేమ్‌వర్క్ ను సిద్ధం చేసేలా పంచాయతీరాజ్, రెవెన్యూ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, మహిళా శిశు సంక్షే మం, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, సమా చార, పౌర సంబం ధాల శాఖలకు చెందిన అధి కారులు చర్చించడం శుభ పరిణామమన్నారు. డిజాస్టర్ మేనేజ్మెంట్ (విపత్తు నిర్వహణ) లైఫ్ సైకిల్‌లో ఉండే అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని వర్క్ షాప్ లో వివరణాత్మకమైన ప్రెజెంటేషన్లు చాలా బాగున్నాయని ప్రశంసించారు. వర్క్ షాప్ లో వివిధ శాఖల అధికారుల సూచనలన్నింటినీ క్రోడీకరించి ఒక 'కోర్ గ్రూప్'ను ఏర్పాటు చేస్తామన్నారు. ప్రస్తుతం ఉన్న ప్రణాళికల్లో ఉన్న లోపాలను సవరించి వర్క్ షాపులో సూచనలను ఈ ఏడాది నుంచే పరిగణనలోకి తీసుకుని 'ప్రీ-యాక్టివిటీ ప్లాన్', 'డిజాస్టర్ ప్లాన్'లో పొందుపరుస్తామన్నారు. వర్క్ షాప్‌లో ఉత్సాహంగా పాల్గొన్న వారందరూ ఎస్డీఎమ్ఏ, యూనిసెఫ్, వివిధ శాఖలకు చెందిన అధికారులు ఆయా సంస్థలకు రాయబారులుగా (Ambassadors) వ్యవహరిస్తారని విశ్వసిస్తున్నానన్నారు. ఇది ముగింపు కాదు, కేవలం ఆరంభం మాత్రమేనని, శిక్షణలు, అవగాహన కార్యక్రమాలు జిల్లా స్థాయి, మండల స్థాయి, నుంచి స్వర్ణ గ్రామ/వార్డు సచివాలయ స్థాయి వరకు వెళ్లాలన్నారు. జిల్లా స్థాయిలో శిక్షణకు ఆయా జిల్లా కలెక్టర్లతో మాట్లాడి శిక్షణపై ప్రత్యేక దృష్టి సారించేలా చర్యలు తీసుకుంటామన్నారు. విపత్తుల సంభవించినప్పుడు ప్రజలకు సమాచారాన్ని అందించేటప్పుడు వారిని ఇబ్బంది పెట్టకుండా చాలా జాగ్రత్తగా, అర్థమయ్యేలా చేరవేయాలన్నారు.. కార్యక్రమంలో ఏపీఎస్డీఎమ్ఏ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సీహెచ్. వెంకట దీపక్, ఎన్ఐడీఎం జేడీ కల్నల్ పీఎస్ రెడ్డి, యూనిసెఫ్ స్పెషలిస్ట్ సీమా, బీవీ సుబ్బారెడ్డి, రాష్ట్ర జిల్లా స్థాయి అధికారులు, ఎన్డీఆర్ఎఫ్ కమాండెంట్స్ ప్రతినిధులు, వివిధ జిల్లాల అధికారులు, నిపుణులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మెకు అన్ని వర్గాలు సహకరించాలి

-పారిశ్రామికవాడలో సిఐటియూ విస్తృత ప్రచారం

ప్రజాభూమి, హిందూపురం టౌన్
దేశంలోని కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 12వ తేదీన తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెకు అన్ని వర్గాలు సహకరించాలని సిఐటియూ నాయకులు కోరారు. శుక్రవారం సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ హిందూపురం రూరల్ మండల పరిధిలోని తూమకుంట, గోళ్లాపురం పారిశ్రామిక వాడలో ఉన్న వివిధ పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులను కలిసి అవగాహన కల్పించడంతోపాటు యాజమాన్యాలకు నోటీసులు అందజేసి సమ్మెకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా అధ్యక్షులు జెడ్పీ శ్రీనివాసులు, జిల్లా సహాయ కార్యదర్శి విఆర్ రాము మాట్లాడుతూ, బ్రిటిష్ కాలంలోనే పూర్వ కార్మిక నాయకులు సంవత్సరాల కొద్ది పోరాటాలు చేసి ఎంతో మంది ప్రాణాలు అర్పించిన తర్వాత ప్రాణత్యాగంతో వచ్చిన 29 చట్టాలను మోడీ ప్రభుత్వం కరోనా సమయంలోతనకున్న మందబలంతో కార్మికులకు అనుకూలంగా ఉన్న అంశాలను తొలగించి కార్పొరే ట్లకు అనుకూలంగా కార్మికులు కట్టుబానిసలుగా పనిచే సే విధంగా నాలుగు లేబర్ కోడ్ లను తీసుకురావడం జరిగిం దని తెలిపారు. 2019 నుండి ఇప్పటివరకు కేంద్ర కార్మిక సంఘాలు ట్రేడ్ యూనియన్లు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని వివిధ రూపాల్లో ఉద్యమాలు చేసినప్పటికీ మోడీ ప్రభుత్వం పోరాటాలను పట్టించుకోవడం లేదన్నారు.

ప్రధానంగా కార్మికులకు సంఘం పెట్టుకోవడం, కనీస వేతనాల చట్టం,ఫ్యాక్టరీల చట్టం, ఈఎస్ఐ పిఎఫ్ చట్టం, బోనస్ చట్టం, పని భద్రత చట్టం, రిటైర్మెంట్ బెనిఫిట్స్ చట్టం,



మైగ్రో చట్టం, పారిశ్రామిక సంబంధాల చట్టం, కార్మికుల సమ్మె చేసే చట్టం ఈ రకంగా వీటితోపాటు 29 చట్టాలను మోడీ ప్రభుత్వం 4 లేబర్ కోడ్స్ ద్వారా తొలగించడం జరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులకు కేవలం రోజుకు జాతీయ వేతనం రూ.78 ఇస్తే సరిపోతాదని మాట్లాడడం దుర్మార్గమైన విషయంగా పేర్కొన్నారు. ఆయా సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 12వ తేదీన జరుగు దేశవ్యాప్త సమ్మెను అన్ని రంగాల కార్మికులు సమ్మెలో పాల్గొనాలని, అలాగే అన్ని రకాల ఉద్యోగస్తులు, రైతులు వ్యవసాయ కార్మికులు ఈ సమ్మెకు మద్దతు ఇవ్వాలని కోరారు. దేశ కార్మిక వర్గ ప్రయోజనాలను కాపాడాలనికోరుకుంటూ కార్మికులకున్న కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని సిఐటియుగా కార్మికుల తరఫున డిమాండ్ చేశారు. లేనిపక్షం లో కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వానికి మద్దతిస్తున్న కూటమి ప్రభుత్వానికి కార్మిక వర్గం భవిష్యత్తులో గుణపాఠం నేర్పుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హిందూపురం పట్టణ నాయకులు రామాంజనేయులు, నందీశ్వర పాల్గొన్నారు.



## మహాత్మా గాంధీ వర్ధంతికి ఘన నివాళి

ప్రజాభూమి పోరుమామిళ్ల :
జాతిపిత, స్వాతంత్ర సమరయోధుడు, మహాత్మా గాంధీ 78 వ వర్ధంతి సందర్భంగా బద్వేల్ నియోజకవర్గం, పోరుమామిళ్ల పట్టణం లో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి అన్వర్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ! స్వాతంత్ర ఉద్యమంలో ఎన్నడూ పాల్గొనని ఒక ఉన్మాది, భారత జాతి కోసం పరితపించి స్వాతంత్రం కోసం అహర్నిశలు కృషిచేసిన, గొప్ప నాయకుడు మహాత్మా గాంధీని హత్య చేయడం జరిగిందని ఆయన అన్నారు.

భారతదేశంలో మహాత్మా గాంధీని హత్య చేసిన వాదులే, మహాత్మా గాంధీ ఆశయాలను భారతదేశ సార్వభౌమత్వాన్ని భారత రాజ్యాంగం యొక్క స్ఫూర్తిని అన్నింటిని ఖూనీ చేసే దిశగా ప్రయాణిస్తున్నారని దీనికి వారు మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. గాంధీ వాదులంతా గాంధీ సిద్ధాంతాలను అమలు చేసే విధంగా కార్యచరణ రూపొందించాలని వారికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నేతలు మహబూబ్ పీర్, బాబు రంతుభాష,సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్ముడి పేరుపై కేంద్రం దాడి సహించం

-జాతిపిత ఆశయాలను తాకితే రాజకీయ భూకంపం
-ఎంజిఎన్ఆర్జీఎన్ పేరు మార్పు వెనక్కి తీసుకోకపోతే దేశవ్యాప్త ఉద్యమం
-గాంధీని అవమానిస్తే ప్రజలే సమాధానం చెబుతారు
-హిందూపురంలో గాంధీ సందేశ్ యాత్ర ముగింపులో సిడబ్ల్యుసి సభ్యులు ఎన్.రఘువీరారెడ్డి




గాంధీ విగ్రహం ముందు నివాళులర్పిస్తున్న దృశ్యం



పాదయాత్రలో ప్రజలకు అభివాదం చేస్తున్న రఘువీరారెడ్డి

ప్రజాభూమి, హిందూపురం టౌన్
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మహాత్మా గాంధీ వారసత్వాన్ని చెరిపి వేయాలనే కుట్రలు చేస్తోందని సిడబ్ల్యుసి సభ్యులు, మాజీ మంత్రి ఎన్. రఘువీరారెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. జాతిపిత ఆశయాలను తాకితే రాజకీయ భూకంపం తప్పదన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా నీలకంఠాపురం నుంచి ప్రారంభమైన మహాత్మా గాంధీ సందేశ యాత్ర మూడో రోజు శుక్రవారం హిందూ పురంలో ముగిసిన సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన ఘాటైన వ్యాఖ్యలు చేశారు. పాదయాత్రలో భాగంగా సేవామందిరం లింగన్న పాఠశాలలో విద్యార్థులతో గాంధీ సిద్ధాంతాలపై మాట్లాడిన ఆయన అక్కడి నుండి హిందూపురం పట్టణంలోని గాంధీ సర్కిల్ వరకు పాదయాత్ర చేపట్టారు. రఘువీరా తో పాటు పాటు మాజీ ఎంపి కెవిపి రామచంద్రారావు, పిసిసి మాజీ చీఫ్ గిడుగు రుద్రరాజు, అర్య వైశ్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోట సత్యం, అమృత రఘు వీర్, సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ తో పాటు వేలాది పాదయాత్రలో పాల్గొన్నారు. పట్టణంలోని ఐద లాంతర్ల సర్కిల్ వరకు పాదయాత్ర కొనసాగింది. అక్కడ గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఇదే సందర్భంగా గాంధీ విగ్రహానికి గజమాలను క్రేన్ సహాయంతో వేశారు. ఈ సందర్భంగా గాంధీ ఆశయాలు, సిద్ధాంతాలపై దాడులు జరిగితే అది కేవలం చరిత్రపైనే కాకుండా దేశంపైనే దాడి అవుతుందని నాయకులు హెచ్చరించారు. దేశ రాజకీయాల్లో పెద్ద మార్పులకు దారి తీసే పరిస్థితులు ఏర్పడతాయని స్పష్టం చేశారు. అనంతరం అక్కడ జరిగిన బహిరంగ సభలో రఘువీరారెడ్డి మాట్లాడారు. దేశంలో గాంధీ పేరు తీసేయడం అంటే చరిత్రపై దాడి చేసినట్లేనన్నారు. మనదేశం శ్రీరాముడిని దేవుడిగా కొలుస్తుందని, అదే విధంగా మన దేశానికి స్వాతంత్య్రం తీసుకువచ్చిన మ హ నీయుడు మహాత్మా గాంధీని మానవ రూపంలో పుట్టిన దైవంగా భావించాలన్నారు. గాంధీ అ లోచ న లు నేటికీ సమా జాని కి మార్గదర్శక మన్నారు. అలాంటి మహనీయుడి పేరును ప్రభుత్వ పథకాల నుండి తొలగించడం అంటే చరిత్రను చెరిపే ప్రయత్నమేనని రఘువీరారెడ్డి ధ్వజమెత్తారు. గత కాంగ్రెస్ పాలనలో గ్రామీణ పేదల వలసలను అరికట్టేందుకు ప్రారంభించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గొప్ప సంక్షేమ కార్యక్రమంగా గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా దాదాపు 40 నుంచి 50 కోట్ల మంది పేదలు ఆధారపడే పథకం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అన్నారు. పేరు మార్చి గాంధీని తొలగించడం రాజకీయ ద్వేషమన్నారు. ఇది చాలదన్నట్లు రాష్ట్రాలకు ఇచ్చే వాటాను సైతం తగ్గించడం అన్యాయమన్నారు. ఈ పథకాన్ని బలహీనపరచి, గాంధీ పేరును తీసేయాలనే కేంద్ర నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోకపోతే దేశవ్యాప్తంగా పోరాటాలు జరుగుతాయని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల్లో కొంత మంది పని గట్టుకొని గాంధీని హేళన చేసే ప్రచారంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. యువతను తప్పుదోవ పట్టిస్తూ దేశ పితామహుడిని అవమానించే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. 70 ఏళ్ల క్రితం గాంధీ సందేశం వినిపించిన ప్రదేశంలో విగ్రహం ఏర్పాటు చేయడం చారిత్రకమని పేర్కొన్నారు. గాంధీ సర్కిల్ ప్రాంతం అశుభ్రంగా ఉండటంపై స్పందిస్తూ, పరిశుభ్రత కోసం రూ.2 లక్షలు ఆర్యవైశ్య సంఘానికి ఆర్థిక సహాయం అందజేస్తానని ప్రకటించారు. గాంధీ సిద్ధాంతాలు చెరగవు కేంద్రం వెళ్లిపోతుంది, గాంధీ నిలిచిపోతాడు, ప్రజల హక్కులు, పేదల ఉపాధి, గాంధీ ఆలోచనల పరిరక్షణ కోసం ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. కెవిపి రామచంద్ర రావు మాట్లాడుతూ, గాంధీజీ దేశ స్వాతంత్ర్యానికి విశేషంగా కృషి చేశారని కొనియాడారు. దేశ ప్రజలందరిని ఏకతాటిపైకి తీసుకొచ్చి శాంతి మార్గంతోనే బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని ఎదిరించారని పేర్కొన్నారు. గాంధీ చరిత్ర, ఆశయాలు, సిద్ధాంతాలను కాలరాసే దుష్టశక్తులను అరికట్టాలని హెచ్చరించారు. నేటి తరానికి, రాబోయే తరానికి గాంధీ వ్యక్తిత్వాన్ని పరిచయం చేయడం అవసరమని తెలిపారు. ఈ ఉద్దేశంతో రఘువీరారెడ్డి చేపట్టిన గాంధీ సందేశ్ యాత్ర హర్షణీయమని అభిప్రాయపడ్డారు. ఈ కార్య కమంలో మాజీ ఎమ్మెల్యే సుధాకర్, కేటి శ్రీధర్, దినేష్, వేణుగోపాల్ రెడ్డి, బాలాజీ మనోహర్, జమీల్, శ్యాం కుమార్, సిపిఐ నాయకులు దాదాపీర్, వినోద్ కుమార్, ఆర్య వైశ్య సంఘం నాయకులు జెపికే రాము, శ్రీకాంత్, వివిధ పార్టీ నాయకులు, పెద్ద ఎత్తున అభిమానులు పాల్గొన్నారు.



పాదయాత్ర ముగింపు సమావేశంలో మాట్లాడుతున్న రఘువీరారెడ్డి



# ఆకాంక్షిత బ్లాక్ సూచికలలో నూరు శాతం ఫలితాలను సాధించాలి

### పెనుగంచిప్రోలును ఆదర్శ మండలంగా నిలుపుద్దాం... జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:
కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పెనుగంచిప్రోలు ఆకాంక్షిత మండలం ఆదర్శ మండలంగా తీర్చిదిద్దడంలో అధికారుల సమిష్టి కృషి అవసరమని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు.పెనుగంచిప్రోలు మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్లో శుక్రవారం నిర్వహించిన సంపూర్ణత అభియాన్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ముఖ్య అతిధిగా హాజరై ఆకాంక్షిత బ్లాక్ ల సూచికల అభివృద్ధిని పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్పైన్ బ్లాకులుగా ఉన్న ఇబ్రహీంపట్నం పెనుగంచిప్రోలు పనితీరు గతం కంటే ఎంతో మెరుగుపడిందన్నారు. రెండు మండలాలలో గర్భిణీల రిజిస్ట్రేషన్- వైద్య సేవలు, హైపర్ టెన్షన్ స్క్రీనింగ్, డయాబెటిస్ స్క్రీనింగ్, గర్భిణీలకు పోషకాహారం, భూసార పరీక్ష కార్డుల జారీ, స్వయం సహాయక సంఘాల రివాల్వింగ్ ఫండ్ వంటి సూచకలల్లో 100 శాతం ఫలితాలు సాధించి నీతి ఆయోగ్ నుండి బంగారు పతకాలను సాధించడం అభినందనీయమన్నారు. సబ్కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్ సబ్‌కా ప్రయాస్ మంత్రంతో గౌరవ ప్రధానమంత్రి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషిచేస్తున్నారన్నారు. గర్భిణీల రిజిస్ట్రేషన్- వైద్య సేవలు, హైపర్ టెన్షన్ స్క్రీనింగ్, డయాబెటిస్ స్క్రీనింగ్, గర్భిణీలకు పోషకాహారం, భూసార పరీక్ష కార్డుల జారీ, స్వయం సహాయక సంఘాల రివాల్వింగ్ ఫండ్ సూచికల్లో మండలాని ముందు ఉంచడంలో అధికారుల మధ్య సమన్వయం, నిబద్ధతకు కారణమన్నారు.

వికసిత్ భారత్ ఏ 2047 దిశగా చేస్తున్న కృషిలో ప్రారంభించిన ఆకాంక్షిత జిల్లాలు, ఆకాంక్షిత బ్లాకుల కార్యక్రమాలు విజయవంతమవుతున్నాయన్నారు. స్వదేశీ వస్తువులను ప్రోత్సహిద్దామని మహిళలు తయారు చేస్తున్న ద్వాకా ఉత్పత్తులకు మార్కెట్ సదుపాయం కల్పించేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. ప్రతి మండలంలోనూ కామన్ ఫెసిలిటీ సెంటర్ (సీఎఫ్సీ) ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో ఆరు సంవత్సరాల లోపు పిల్లలు తప్పనిసరిగా ఉండాలని అప్పుడే వారికి బలవర్ధకమైన పోషకాహారం అందుతుందని ఈ విషయంలో తల్లిదండ్రులు ముందుకు రావాలని సూచించారు. ఆరోగ్యం పోషణ, విద్య, వ్యవసాయం-అనుబంధ రంగాలు, ప్రాథమిక మౌలిక వసతులు, సామాజిక అభివృద్ధికి సంబంధిత శాఖల సమష్టి కృషి ఎంతో అవసరమన్నారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో పీఎం సూర్య ఘర్ సోలార్ ను ఏర్పాటు చేసి గ్రీన్ పంచాయతీలుగా చేయాలన్న లక్ష్యంతో తాను పనిచేస్తున్నానని ఇందుకు అందరూ సహకరించాలని కోరారు సోలార్ వలన పర్యావరణం పరిరక్షణతో పాటు విద్యుత్ ఖర్చు చాలా తగ్గుతుందన్నారు. జిల్లా కలక్టర్ డా. జి. లక్ష్మీత అన్నారు.జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆకాంక్షిత జిల్లాలు, ఆకాంక్షిత బ్లాకుల కార్యక్రమం విజయవంతమైందనడానికి జిల్లా కలెక్టర్ నిరంతర పర్యవేక్షణకు నిదర్శనం అన్నారు. పెనుగంచి ప్రోలు మండలం ఆకాంక్షిస్తా బ్లాక్ గా పూర్తిస్థాయిలో రూపుదిదెందుకు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో ప్రభుత్వం పోషకాహారం అందిస్తుందని వీటిని గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో ఆరు సంవత్సరాల వరకు చదివిన పిల్లలు శక్తివంతులుగా ఉంటారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విమాత్రా కార్యక్రమాలను ఎప్పటికప్పుడు చేసుకుంటూ వెళుతున్నారని ముఖ్యమంత్రిని మనమంతా ఆదర్శంగా తీసుకొని అభివృద్ధి వైపు ప్రయాణం చేయాలని ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ పిలుపునిచ్చారు.కార్యక్రమంలో నందిగామ ఆర్డీవో కె. బాలకృష్ణ, తహశీల్దార్ శాంతిలక్ష్మీ, ఎంపిడివో జి. శ్రీను, ఐసీడీఎస్ పీడీ షేక్ రుక్సానా సుల్తానా బేగం, జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, జిల్లా పశుసంవతర్ధక శాఖ హనుమంతరావు స్థానిక అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఏపీ సూపర్‌కప్‌లో పృథ్వి హ్యాట్రిక్ షో

### ఉత్కంఠ భరిత పోరులో గోదావరి ఎఫ్‌సీకి విజయం





అనంతపురం ప్రజాభూమి ప్రతినిధి
ఏపీ సూపర్‌కప్ ఫుట్‌బాల్ టోర్నీలో గోదావరి ఎఫ్‌సీ ఫార్వర్డ్ పృథ్వి అద్భుత ప్రదర్శనతో మెరిశాడు. ఆర్‌డీటీ స్టేడియం, అనంతపురంలో కొల్లేరు ఎఫ్‌సీతో జరిగిన మ్యాచ్‌లో పృథ్వి హ్యాట్రిక్ సాధించి గోదావరి ఎఫ్‌సీకి 3–2 తేడాతో ఉత్కంఠభరిత విజయాన్ని అందించాడు. మ్యాచ్ ఆరంభంలోనే 5వ నిమిషంలో గోల్‌తో స్కోరు ప్రారంభించిన పృథ్వి, 40వ నిమిషంలో మరో గోల్ చేసి జట్టును ఆధిక్యంలో నిలిపాడు. అనంతరం 45వ నిమిషంలో అద్భుతమైన వ్యక్తిగత నైపుణ్యంతో చేసిన సోలో గోల్‌తో హ్యాట్రిక్ పూర్తి చేశాడు. ఈ గోల్ టోర్నీలోనే అత్యుత్తమ గోల్స్‌లో ఒకటిగా నిలిచింది. ఈ విజయంతో గోదావరి ఎఫ్‌సీ పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి చేరుకుంది. రౌండ్-రాబిన్ లీగ్‌లో ఇంకా నాలుగు మ్యాచ్‌లు మిగిలి ఉండటంతో, డిఫెండింగ్ ఛాంపియన్లైన గోదావరి ఎఫ్‌సీ వరుసగా రెండోసారి టైటిల్ సాధించే దిశగా బలమైన పోటీదారుగా నిలిచింది.దేశంలోనే భారీ బహుమతి మొత్తం కలిగిన ఫుట్‌బాల్ టోర్నీల్లో ఏపీ సూపర్‌కప్ ఒకటి. మొత్తం ₹10 లక్షల ప్రైజ్‌మనీతో నిర్వహిస్తున్న ఈ టోర్నీలో కొరమండల్, కొల్లేరు, పెన్నా, గోదావరి, విశాఖ, వంశధారా, నల్లమల, తుంగభద్ర అనే ఎనిమిది జట్లు పాల్గొంటున్నాయి.

ప్రతి జట్టు ఆంధ్రప్రదేశ్‌లోని ఒక ప్రాంతాన్ని ప్రతినిధ్యం వహిస్తోంది. ఈ టోర్నీ రౌండ్-రాబిన్ పద్ధతిలో జరుగుతుండగా, ఫైనల్ మ్యాచ్ ఫిబ్రవరి 4న జరగనుంది. అన్ని మ్యాచ్‌లను యూట్యూబ్ లో “ ఏపీ సూపర్ కప్ 2026 – ఏపీఎఫ్ఏ _ఆఫీసియల్” ఛానల్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం వీక్షించవచ్చు.


## కోటి యాభై లక్షలతో బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన బాలరాజు



**ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి**

జీలుగుమిల్లి మండలం వంకవారిగూడెం నుండి జీలుగుమిల్లి వరకు సుమారు రూ.1 కోటి 50 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు శుక్రవారం పోలవరం శాసన సభ్యులు చిర్రి బాలరాజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రోడ్డు మౌలిక సదుపాయాలు ఎంతో కీలకమని, ఈ బీటీ రోడ్డు నిర్మాణం ద్వారా వంకవారిగూడెం నుంచి జీలుగుమిల్లి వరకు ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి గ్రామానికి చేరేలా కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము, సొసైటీ అధ్యక్షులు సరిపల్లి సత్యనారాయణ రాజు, కూటమి నాయకులు తమ్మన సాంబశివరావు, దుర్గారావు, పసుపులేటి ప్రసాద్, స్థానిక సర్పంచ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధిపై అపోహలు వద్దు



**ప్రజాభూమి ప్రతినిధి-కామవరపుకోట**

కుష్టి వ్యాధి పట్ల ప్రజలు అపోహలు విడనాడాలని తాడిచర్ల సర్పంచ్ పసుమర్తి పార్థసారథి బాబు తెలిపారు. శుక్రవారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా కుష్టు వ్యాధి పట్ల అవగాహన, కుష్టు రోగుల విషయంలో వివక్ష తొలగించే అంశంపై తాడిచెర్లలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ సారథి మాట్లాడారు. కుష్టు వ్యాధి పట్ల ప్రభుత్వం అమలు చేస్తున్న అవగాహన కార్యక్రమంలో వైద్య సిబ్బంది ప్రజల్లో ఉన్న అపనమ్మకాలపై అవగాహన కల్పిస్తున్నారని.. ప్రజలు వారికి సహకరించాలని ఆయన కోరారు. ఆరోగ్య విస్తరణ అధికారి నల్లా అప్పారావు మాట్లాడుతూ కుష్టు వ్యాధికి చికిత్స ఉందని ..చర్మంపై ఎవరికి అయినా స్పర్శ లేని మచ్చలు ఉంటే వైద్య సిబ్బందిని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ మంగరాజు, సిహెచ్ఓ యశోద, ఏఎన్ఎంలు రత్నకుమారి, జయశ్రీ, ఆశా వర్కర్లు లక్ష్మీ కుమారి , జయ మనీ, దేవి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అహింసా మార్గదర్శి గాంధీకి ఘన నివాళులు



**ప్రజా భూమి ప్రతినిధి - ఆగిరిపల్లి**

ఆగిరిపల్లి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చలవాది వెంకటరత్నం ఆధ్వర్యంలో స్థానిక పెద్దకోతాయి సమీపంలోని గాంధీ, పొట్టి శ్రీరాములు విగ్రహాల వద్ద బాపూజీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం విశ్రాంత ఉపాధ్యాయులు జూలూరు చంద్రమౌళీశ్వర రావు, వెంకటరత్నం, మడుపల్లి గోపాల్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ అహింస, సత్యం, త్యాగ భావాలతో దేశానికి స్వాతంత్ర్యం సాధించారని తెలిపారు. ఆయన చూపిన మార్గం నేటికీ ప్రజలకు మార్గదర్శకమని, యువత గాంధీ ఆలోచనలను ఆచరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వై శివరాం, జూలూరు మారుతి, వై నరసింహారావు, వై రాంబాబు, వై నరసింహమూర్తి, శివ రామ మూర్తి,కె ముఖ్య శ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్ర స్వామి ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు!

-ఆగతాయిలపై ఇప్పటికే బైండ్ కేసు నమోదు!



**ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట**

కామవరపుకోటలో జరుగుతున్న శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవాల సందర్భంగా ఆలయ పరిసరాలను శుక్రవారం తడికలపూడి ఎస్సై చెన్నారావు పరిశీలించారు. ఆకతాయిలు వెకిలి చేష్టలు చేయకుండా ఉండాలన్నారు. ఇప్పటికే అల్లరి మూకలను బైండోవర్ చేసినట్లు తెలిపారు. శనివారం ఆలయ ప్రాంగణంలో జరిగే గండ దీపాల సందర్భంగా 50 మంది పోలీస్ సిబ్బందితో రక్షణ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. డ్రోన్ కెమెరాలు సిసి కెమెరాలతో పాటు మఫ్టీలో పోలీసులు నిఘా ఉంచడం జరిగిందన్నారు. కమిటీ వారు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు.

## ఆర్టీసీ ప్రయాణం సుఖమయం

### జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్



**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఏలూరు ఆర్టీసీ గ్యారేజీ లో నిర్వహించిన 'రోడ్ సేఫ్టీ మీటింగ్'కు ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఆర్టీసీ డ్రైవర్ల సేవలను కొనియాడుతూ, రోడ్డు భద్రతపై పలు కీలక సూచనలు చేశారు. ప్రజల నమ్మకం ఆర్టీసీ "ఆర్టీసీ డ్రైవర్లు అంటేనే ప్రజల్లో ఒక ప్రత్యేకమైన నమ్మకం మరియు భరోసా ఉంది. ఎంత ఆలస్యమైనా సురక్షితంగా గమ్యం చేరుస్తారనే నమ్మకంతోనే ప్రజలు ఆర్టీసీ ప్రయాణాన్ని ఎంచుకుంటారు. ప్రైవేటు బస్సులకు ధీటుగా ఆర్టీసీ లో అన్ని సౌకర్యాలు లభ్యమవుతున్నాయన్నారు. ఆర్టీసీ డ్రైవర్లు అత్యున్నత స్థాయి శిక్షణ పొందిన వారు కావడం వల్లే రహదారి ప్రమాదాలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయని ఎస్పీ అభినందించారు. డ్రైవర్లు తమ విధులకు కనీసం అరగంట ముందుగా హాజరవ్వడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుంది. డ్రైవర్లు ఆరోగ్యంగా, ప్రశాంతంగా ఉన్నప్పుడే ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చగలరు అని, విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన, ప్రమాద రహితంగా వాహనాలను నడిపిన పలువురు ఆర్టీసీ డ్రైవర్ల ను జిల్లా ఎస్పీ శాలువాతో సన్మానించి, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ రీజనల్ మేనేజర్ ఎస్. కె శబ్నం, డిపో మేనేజర్ వాణి, డి.టి. సి శ్రీ శేఖర్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీ జగదీష్, సురేష్ రవాణా శాఖ అధికారులు, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 1 నుంచి పాన్‌మసాలా, సిగరెట్లపై అదనపు పన్ను



**ప్రజాభూమి ప్రతినిధి-పెదపాడు**

పాన్‌మసాలా, సిగరెట్ వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వం షాక్ ఇవ్వనుంది. ఫిబ్రవరి 1 నుంచి పొగాకు ఉత్పత్తులు, పాన్‌మసాలాపై అదనపు పన్నులు విధించే అవకాశం ఉందని (పి టి ఐ) నివేదిక వెల్లడించింది. జీఎస్టీ పరిహార సెస్‌కు బదులుగా ప్రభుత్వం కొత్త ఎక్సైజ్ సుంకం, సెస్‌ను నోటిఫై చేసినట్లు సమాచారం. తాజాగా జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం వర్తించే జీఎస్టీ రేట్లకు అదనంగా పాన్‌మసాలా, పొగాకు ఉత్పత్తుల పై ఆరోగ్య, జాతీయ భద్రతా సెస్ విధించనున్నారు. ఈ నిర్ణయంతో పాన్‌మసాలా, సిగరెట్ల ధరలు పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

## కారుణ్య నియామకాల ద్వారా హోంగార్డుల కుటుంబాలకు భరోసా

- నియామక పత్రాలు అందజేత
- జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్.



**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా హోంగార్డు యూనిట్‌లో పనిచేస్తూ అనారోగ్య కారణాలతో మృతి చెందిన హోంగార్డుల కుటుంబాలలో అర్హులైన వారికి కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ, ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలకు సేవ చేయడానికి దేవుడు మీకు ఈ అవకాశం కల్పించాడు. హోంగార్డులుగా మీరు ప్రజలతో మర్యాదపూర్వకంగా నడుచుకుంటూ, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలి. పోలీస్ వ్యవస్థలో భాగస్వాములుగా పది మందికి ఉపయోగపడే సేవ చేయాలి" అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్. సూర్యచంద్రరావు, ఆర్.ఐ పవన్ కుమార్, హోం గార్డు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపి మండల ఉపాధ్యక్షులుగా జాగ్రత్త బత్తుల సాయిరాం



**ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి**

జీలుగుమిల్లి మండల టిడిపి ఉపాధ్యక్షులుగా ఎన్నికైన జాగా బత్తుల సాయి రామ్ ను కష్టకాలంలో ఆదుకునే స్థలాల దాత చాట్రాతి భవాని శేఖర్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో అనేక పదవులు అలంకరించాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఆర్యవైశ్య సంఘం వైద్య సహాయం



**ప్రజా భూమి ప్రతినిధి - ఆగిరిపల్లి**

ఆగిరిపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చలవాది వెంకటరత్నం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో కుంచం లక్ష్మికి వైద్య సహాయంగా రూ.15 వేల రూపాయలను అందజేశారు. గత నవంబర్ 15వ తేదీన అకస్మాత్తుగా కాలుజారి పడిపోవడంతో లక్ష్మి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా విజయవాడలోని స్వర హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయాన్ని లక్ష్మి కుమారుడు జి. సత్యనారాయణ ఆర్యవైశ్య సంఘం దృష్టికి తీసుకురాగా, వెంటనే స్పందించిన అధ్యక్షుడు వెంకటరత్నం సంఘ ప్రముఖుల సహకారంతో రూ.10 వేలు, సంఘం నుండి రూ.5 వేలు కలిపి మొత్తం రూ.15 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉపాధ్యాయులు జూలూరు చంద్రమౌళీశ్వరరావు, వై. చంద్రశేఖరరావు, ధూపకుంట్ల ప్రసాదు, వై. మిథున్, జే. మారుతి తదితరులు పాల్గొన్నారు.

## కోకో బోర్డు, కోకో పరిశోధనా కేంద్రం ఏర్పాటు చేయాలి

- కోకో గింజలకు ధరల పాలసీ ప్రకటించాలి.
- ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం వినతి.

**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

కోకో బోర్డు, కోకో పరిశోధనా కేంద్రం ఏర్పాటు చేయాలని, కోకో గింజలకు ధరల పాలసీ ప్రకటించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కు వినతి పత్రం అందజేశారు. శుక్రవారం ఏలూరులోని చింతలపూడి రోడ్ లో బాలాజీ గార్డెన్ ఫంక్షన్ హాలులో జరిగిన రాష్ట్ర స్థాయి కోకో కాంక్లేవ్ సదస్సు లో వ్యవసాయ శాఖా మంత్రికి, రాష్ట్ర ఉద్యాన డైరెక్టర్ కె. శ్రీనివాసులు కు వినతి పత్రాలు అందజేసి కోకో రైతుల సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కోకో రైతులు కోకో సాగులో అనేక కష్టనష్టాలను ఎదుర్కొంటున్నారని చెప్పారు. మన దేశ అవసరాలకు తగినంతగా కోకో గింజల ఉత్పత్తి లేదని,విదేశీ దిగుమతులపై ఆధారపడుతున్నామని వివరించారు. ఈ ఏడాది నుండి ధర పాలసీ ప్రకటించి ఫార్ములా రూపొందించి ధర నిర్ణయిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. ఆయిల్ పామ్ గెలలకు ధర నిర్ణయిస్తున్న విధంగా ప్రైస్ ఫార్ములా ప్రకటించి ధర నిర్ణయించాలని కోరారు. అన్ని కంపెనీలు విదేశాల నుండి తక్కువ దిగుమతి సుంకంతో కోకో గింజలను, దిగుమతి సుంకం లేకుండా కోకో బట్టర్, కోకో పౌడర్, కోకో ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటున్నాయన్నారు. దీని వలన దేశీయంగా రైతులు నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం దిగుమతి సుంకాలను పెంచి ఇక్కడ కోకో గింజలకు ధర పెరిగేలా చర్యలు చేపట్టలన్నారు. రాష్ట్రంలో కోకో విస్తీర్ణం రోజు రోజుకి పెరుగుతున్నదని,ఈ నేపథ్యంలో కోకో పరిశోధన కేంద్రాన్ని, కోకో బోర్డును ఏర్పాటు చేయాలని కోరారు. కంపెనీలు సిండికేట్ గా మారి రైతులను నష్టపరిచే చర్యలను ఆపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బి.రామకృష్ణ,రాష్ట్ర నాయకులు పి.ఎస్.రావు, బి. సుబ్బారావు, జి. వీరారెడ్డి, యు.కాశీ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు పలువురు కోకో రైతులు పాల్గొన్నారు.




## పెదపాడు హైస్కూల్లో సైబర్ నేరాలు పట్ల అవగాహన కార్యక్రమం



**ప్రజా భూమి ప్రతినిధి-పెదపాడు**

పెదపాడు ఎస్ఐ ఆర్. శ్రీను పెదపాడు జిల్లా పరిషత్ హై స్కూల్ లో విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు సైబర్ క్రైమ్‌ల పట్ల జాగ్రత్తలు, ట్రాఫిక్ నిబంధనలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అంశాలపై విస్తృతంగా వివరించారు. బాల్య వివాహాల వలన కలిగేటటువంటి దుష్పరిణామాలను గురించి చిన్న వయసులోనే వివాహాలు జరిగితే శారీరకంగా ఏర్పడే లక్షణాలను గురించి విద్యార్థిని విద్యార్థులకు తెలియజేస్తూ ఎవరైనా బాల్యవివాహాలకు పాల్పడితే 1098 కి సమాచారాన్ని అందించాలని విద్యార్థులకు సూచించారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఎదురైతే వెంటనే డయల్ 112 కు సమాచారం ఇవ్వాలని సూచించారు. సైబర్ నేరాలకు గురైన వారు తక్షణమే 1930 హెల్ప్‌లైన్ కు ఫిర్యాదు చేసినట్లయితే, పోలీస్ శాఖ వెంటనే సహాయ చర్యలు తీసు కుంటుందని వివరించారు. అదే విధంగా రహదారి ప్రమాదాల సందర్భంలో గాయ పడిన వారికి సహాయం చేసిన వారికి ప్రభుత్వం అమలు చేస్తున్న "గుడ్ సమారిటన్ పథకం" ద్వారా రూ.5,000/- నగదు ప్రోత్సాహకం మరియు ప్రశంస పత్రము లను అందజేస్తుందని తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే గోల్డెన్ అవర్ అనగా తొలి ఒక గంట లోపు క్షత గాత్రులను సమీపం లోని ఆసుపత్రికి తరలించి వైద్య సహాయం అందించాల్సిన అవసరాన్ని వివరించారు. పోలీస్ దర్యాప్తు ప్రక్రియలో సహాయ పడిన వారికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని, ప్రజలు నిర్భయంగా పోలీసులకు సహకరించాలని విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులకు పి.వెంకటేశ్వరావు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎండోమెంట్ ధర్మకోనేరు భూములలో ఆక్రమించిన వాటిని తొలగిస్తాం



**ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట**

ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం తడికలపూడి గ్రామం గత కొద్ది రోజులుగా గ్రామ కంటానికి సంబంధించి ఎండోమెంట్ భూములు పై గత కొద్ది రోజులుగా ఏలూరు జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదులు వెళ్లడంతో ఈరోజు కామవరపుకోట మండల సర్వే లత తడికలపూడి విలేజి సర్వేయర్ రాధా వీఆర్వో రమేష్ వీఆర్ఏ షేక్ దాదా మరియు రెవెన్యూ సిబ్బంది ఆధర్యంలో గత కొద్ది రోజులుగా వస్తున్న జిల్లా కలెక్టర్ వారి కి వస్తున్న ఫిర్యాదులు మేరకు ఈరోజు తడికలపూడి గ్రామంలో ఆక్రమణలకు గురైన దేవాదాయ ధర్మాదాయ శాఖ భూములు గ్రామంలో ఉన్న చెరువులు ధర్మకోనేరు ఆక్రమణలపై సర్వే చేయడం జరిగింది. ప్రభుత్వానికి సంబంధించిన భూములలో ఆక్రమాలకు పాల్పడిన వారు ఎవరైనా సరే సంబంధిత చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఆక్రమణలు చేసుకున్న భూములు ఖాళీ చేయడం జరుగుతుందని ప్రభుత్వ నిబంధనలకు ప్రతి ఒక్కరు కూడా కట్టుబడి ఉండాలి. చెరువులు కానీ దేవాదాయ శాఖ భూములు కానీ అక్రమ కట్టడాలు గాని ఆక్రమణలు చేయకూడదని చెప్పారు. కామవరపుకోట మండల సర్వేయర్ లతా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కామవరపుకోట విలేజ్ సర్వే రాద తోపాటు వీఆర్వో రమేష్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉజ్వల్ యోజన పథకం ద్వారా ఉచిత వంటగ్యాస్ కనెక్షన్లు.



**ప్రజా భూమి ప్రతినిధి-బుట్టాయగూడెం**

ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా మహిళలకు ఉచితంగా వంటగ్యాస్ కనెక్షన్లు మంజూరు చేస్తున్నట్లు భారతీయ జనతా పార్టీ పోలవరం నియోజకవర్గం కన్వీనర్ ఉండే పార్టీ రామకృష్ణ తెలిపారు. స్థానిక బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన ఉచిత గ్యాస్ కనెక్షన్ల శిబిరం వద్ద శుక్రవారం కొండేపాటి రామకృష్ణ మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మహిళల యొక్క ఆరోగ్యాన్ని కాపాడే ఉద్దేశంతో పేద మహిళలకు ఈ కార్యక్రమానికి అధిక ప్రాధాన్యతతో కొనసాగిస్తున్నట్లు చెప్పారు. ఉజ్వల యోజన పథకం ద్వారా సుమారుగా 60 మంది మహిళలకు సుందర సాయి గ్యాస్ ఏజెన్సీ ద్వారా గత వారం రోజులుగా బుట్టాయగూడెం బస్టాండ్ వద్ద స్టాల్ ఏర్పాటు చేసి స్పాట్ రిజిస్ట్రేషన్ చేసి వెంటనే గ్యాస్ కనెక్షన్ అందచేస్తున్నారని తెలిపారు. ఇప్పటివరకు 60 కనెక్షన్స్ అందచేశారని, ఇంకనూ ఎవరైనా లబ్ధిదారులు ఉంటే వెంటనే రిజిస్ట్రేషన్ చేయించుకోవలసినదిగా చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఏలూరు జిల్లా ఉపాధ్యక్షుడు గూట్ల ధర్మ రాజు, బీజేపీ ఏలూరు జిల్లా కార్య వర్గ సభ్యురాలు పులపర్తి స్వరాజ్య లక్ష్మి, జనసేన మండల కార్యదర్శి తీగల గోపాల కృష్ణ, కూటమిపార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

కాకినాడ, తూర్పుగోదావరి

శనివారం 31, జనవరి 2026




## అంతర్వేదికి ప్రత్యేక బస్సులు



ప్రజాభూమి ప్రతినిధి- అమలాపురం

చక్ర స్నానం సందర్భంగా, అంతర్వేదికి అమలాపురం ఆర్టీసి వారిచే ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు డిపో మేనేజర్ డిఎల్ఎన్ శర్మ గురువారం ప్రకటనలో తెలిపారు. అంతర్వేది శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి చక్రస్నానం సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ఫిబ్రవరి ఒకటో తేదీ ఆదివారం ఉదయం 4.30 నుండి సాయంత్రం 6.30 గం వరకు ప్రతీ 45 నిమిషా లకు అమలాపురం నుండి అంతర్వేదికి ప్రత్యేక బస్సులు నడపబడుచున్నవని, ప్రయాణికులు ఈ బస్సులను భక్తులు వినియోగించుకోవాలని అమలాపురం డిపో మేనేజర్ డి. ఎల్.ఎన్. శర్మ ప్రకటనలో భక్తులకు విజ్ఞప్తి చేశారు.

## ప్రజా దర్బార్‌తో ప్రజలకు చేరువగా ప్రభుత్వం

### కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

రావులపాలెం – ప్రజలకు ప్రభుత్వాన్ని మరింత చేరువ చేసే కార్యక్రమమే ప్రజా దర్బార్ అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. శుక్రవారం వాడపాలెం ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. అధిక సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. ఎమ్మెల్యే ప్రజల నుంచి వినతులు, అభ్యర్థనలు స్వీకరించారు. ప్రజలు నేరుగా తనను కలుసుకుని తమ సమస్యలను తెలియజేయడానికి ప్రజా దర్బార్ కార్యక్రమం ఉపయోగ పడుతుందని, ప్రజలు తమ దృష్టికి తెచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మొత్తం 45 వినతులు అందాయి. పలు సమస్యలను అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు.



మిగిలిన అర్జీలు త్వరగా పరిష్కారం అయ్యే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు.

## దేవరపల్లిలో ఉగాది టార్గెట్ గృహ నిర్మాణాలపై సమావేశం

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

రావులపాలెం – జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రావులపాలెం మండలం దేవరాపల్లి గ్రామంలో ఉగాది టార్గెట్ గృహ నిర్మాణ లబ్ధిదారులతో లే-అవుట్ లో సమావేశం నిర్వహించారు. ఇళ్ల నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని అధికారులు చెప్పారు. నిర్మాణ పనులు ప్రారంభించిన వెంటనే తదుపరి



బిల్లులు మంజూరు అవుతాయని, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు ఉగాది నాటికి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని లబ్ధిదారులకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుబ్రమణ్యం, హౌసింగ్ ఏఈ జేజిబాబు, సచివాలయ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

## లోకేష్ ని కలిసిన కొత్తపేట ఎమ్మెల్యే బండారు

కాకినాడ పర్యటనకు విచ్చేసిన విద్యా, ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్ కు స్వాగతం పలికిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

కొత్తపేట – కాకినాడ పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్‌కు రాజమహేంద్రవరం ఎయిర్పోర్ట్ లో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు స్వాగతం పలికారు. కాకినాడ జేఎన్టీయూలో పీజీ బాయ్స్ హాస్టల్ భవనాన్ని, కోరమాండల్ ఆసుపత్రిని మంత్రి లోకేష్ ప్రారంభిస్తారు. కాకినాడ రూరల్ నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలు, నేతలతో సమన్వయ సమావేశంలో మంత్రి లోకేష్ పాల్గొననున్నారు.

## గోదావరి పుష్కరాలకు భక్తులకు ఏ ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలి

- నియోజకవర్గంలో ముఖ్యమైన ఆలయాల్లో పనులకు ప్రణాళికలు రూపొందించాలి.
- పుష్కర ఘాట్ల అభివృద్ధికి పనులు మొదలుపెట్టాలి.
- సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.



కొత్తపేట – 2027 గోదావరి పుష్కరాలకు కోట్లాదిగా తరలివచ్చే భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించడానికి ప్రణాళికలు రూపొందించాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శుక్రవారం వాడపాలెంలో హెడ్ వర్క్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి. శ్రీనివాస్, దేవాదాయ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉదయ్ కుమార్ అధికారులతో పుష్కరాల ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రముఖమైన దేవాలయాలు ఉన్న నియోజవర్గం కొత్తపేట అని కోనసీమ తిరుమల వాడపల్లి, మందపల్లి, పలివెల, ర్యాలి, వానపల్లి, చింతలూరు మొదలైన ఆలయాలు ఇక్కడ ఉండటంతో కోట్లాదిగా భక్తులు తరలి రానున్నారని అందుకు తగిన ఏర్పాట్లు చేయాల్సి ఉందన్నారు. దేవాదాయ శాఖ నిధులతో దేవాలయాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని, అందుకు తగిన ప్రణాళికలు రూపొందించాలని దేవాదాయ శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే పుష్కర ఘాట్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నూతనంగా నిర్మించాల్సిన ఘాట్లను గుర్తించి త్వరగా పనులు మొదలు పెట్టాలని సూచించారు. సిజిఎఫ్ ఫండ్స్, శ్రీవాణి ట్రస్ట్ ఫండ్స్ ద్వారా నిధులు సేకరించి అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు.

## కొబ్బరి చెట్లకు నష్టపరిహారం

ప్రజాభూమి ప్రతినిధి-రాజోలు

రాజోలు నియోజక వర్గంలో డ్రయినేజి ఉప్పునీటి ముంపువలన భూగర్భ జలాలు కలుషితమై, సుమారు లక్ష కొబ్బరి చెట్లు తలలు విరిగి చనిపోయాయి. రైతులను ఆదుకోవాలని రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ గతంలో ప్రభుత్వానికి విన్నవించారు. స్పందనగా ప్రభుత్వం (ఉద్యానవనాల శాఖ) రాజోలు నియోజకవర్గంలో ఉప్పునీటి ప్రభావంతో చనిపోయిన చెట్లను లెక్కించి, రైతు మరియు భూమి వివరాలతో నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టరును కోరింది. అంతర్వేది తీర్థం తరువాత, పంచాయతీ వారిగా సర్వే టీములు నియమించి, చనిపోయిన కొబ్బరి చెట్ల సంఖ్యను లెక్కించి, భూమి విస్తీర్ణము మరియు రైతువారీ వివరాలు సేకరించి, ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని ఉద్యానవనాల జిల్లా అధికారి తెలియజేసారు. చనిపోయిన కొబ్బరి చెట్టుకు రూ 1500/- చొప్పున చెల్లించాలని ఎమ్మెల్యే కోరారు. దీనితో చనిపోయిన కొబ్బరి చెట్లు తొలగించి, భూసారాన్ని పెంచడానికి ఉపయోగించాలి. అలాగే శంకరగుప్తం డ్రయిను పనులు పూర్తయిన తరువాత, కొత్త కొబ్బరి మొక్కలు నాటుకోవడానికి అదనంగా ఆర్థిక సహాయం చేయాలని కూడా ప్రభుత్వాన్ని కోరారు.

## ఆకుల జ్యూయలర్స్‌పై వినియోగదారుల నమ్మకం

- జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్
- లక్కీ డ్రా విజేతలకు బహుమతుల ప్రదానం

ప్రజాభూమి ప్రతినిధి-రావులపాలెం

రావులపాలెం – గత 20 సంవత్సరాలుగా సేవలందిస్తూ ప్రజల ఆదరణ పొందుతున్న ఆకుల జ్యూయలర్స్ వినియోగదారుల నమ్మకాన్ని సంపాదించుకుందని కొత్తపేట జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ పేర్కొన్నారు. రావులపాలెంలో మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న మన్యం కాంప్లెక్స్‌లో ఆధునీకరించిన ఆకుల జ్యూయలర్స్‌లో నిర్వహించిన లక్కీ డ్రా బహుమతి ప్రదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, పోటీ వాతావరణంలో వ్యాపార సంస్థలు వినూత్న పద్ధతులతో ముందుకు సాగుతున్నాయని, ఆకుల జ్యూయలర్స్ నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తూ వినియోగదారులకు విశ్వాసం కల్పించడం అభినందనీయమన్నారు. రావులపాలెంలో జ్యూయలరీ వ్యాపారంలో ప్రత్యేక గుర్తింపు సాధించడం సంతోషకరమన్నారు. లక్కీ డ్రాలో మొదటి బహుమతి రూ.1 లక్ష రూపాయలు



కొవ్వూరుకు చెందిన దీపిక గెలుచుకోగా, ద్వితీయ బహుమతి రూ.50 వేలును మెర్లపాలెంకు చెందిన మెర్ల లక్ష్మీపతి, తృతీయ బహుమతి రూ.25 వేలును ఈతకోటకు చెందిన జి.చైతన్య అందుకున్నారు. అదనంగా ఐదుగురు కన్సోలేషన్ బహుమతులుగా 5 గ్రాముల బంగారం చొప్పున గెలుపొందారు. విజేతలకు బహుమతులను బండారు శ్రీనివాస్, టిడిపి నాయకుడు ధర్నాల రామకృష్ణ అందజేశారు. ఈ కార్యక్రమంలో షాపు యజమానులు వరగోగుల వెంకటేశ్వరరావు, సత్యవేణి కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు, వ్యాపారులు, వినియోగదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యా బాల మందిర్‌లో గాంధీజీ ఘన నివాళులు



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

కొత్తపేట – డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం కొత్తపేట విద్యా బాల మందిర్ హైస్కూలు లో మహాత్మాగాంధీ 78వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కరస్పాండెంట్ రామోజు అనురాధ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గాంధీజీ పూర్తి పేరు మోహన్ దాస్ కరమ్ చంద్ గాంధీ అని, భారతదేశ స్వాతంత్ర్య కోసం గాంధీజీ అహింసా మార్గాన్ని అనుసరించారని, సహాయనిరాకరణ, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమం వంటి ఉద్యమాలు చేసి భారతదేశానికి స్వాతంత్ర్యం సంపాదించారని, ఆయన 1948 జనవరి 30 తేదీన హత్య చేయబడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు నూకపేయి శివరత్నం, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్ని నివాళులర్పించారు.

## మహాత్మా గాంధీకి ఘన నివాళి



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

మహాత్మ గాంధీజీ వర్ధంతి సందర్భం గా తాళ్లపూడి ఆర్యవైశ్య సంఘ సభ్యులు అధ్వర్యం లో గాంధీజీ కి ఘనంగా నివాళులు అర్పించారు. తాళ్లపూడి గాంధీ సెంటర్ నందు గల గాంధీజీ విగ్రహానికి, తాళ్లపూడి బస్టాండ్ నందు గల వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్య వైశ్య సత్రం వద్ద గల గాంధీజీ పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తాళ్లపూడి మండల ఆర్యవైశ్య సంఘఅధ్యక్షులు అప్పన రాజా, కార్యదర్శి గోకవరపు మాణిక్యం, గ్రామ ఉప సర్పంచ్ ఏ.జగదీష్, ఆర్య వైశ్య ఐ.వి. ఎఫ్. స్టేట్ కార్యదర్శి మారం కృష్ణ ప్రసాద్,చక్క నాగేశ్వరరావు, కంకిపాటి వినయ్, అప్పన గుప్తా, సొలస, కొండూరి సూర్యనారాయణ మూర్తి, అప్పన అనిల్, వెలగ తదితరులు పాల్గొన్నారు.

## మొదటి ప్రయత్నంలోనే గ్రూపు-2కి ఎంపికైన కొత్తపేట యువకుడు

### జూనియర్ అసిస్టెంట్‌గా ఎంపికైన పోతుల అంబేద్కర్.

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

కొత్తపేట – ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన గ్రూప్-2 పరీక్ష ఫలితాల్లో కొత్తపేట రెడ్డప్పవారి పేటకు చెందిన పోతుల అంబేద్కర్ తొలి ప్రయత్నంలోనే విజయం సాధించి ఏపీపీఎస్సీ ద్వారా జూనియర్ అసిస్టెంట్‌గా ఎంపికయ్యాడు. అంబేద్కర్ పదో తరగతి వరకు రావులపాలెం సత్యసాయి విద్యాసంస్థలో చదివి, అనంతరం కాకినాడ శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ (ఎంపీసీ) పూర్తి చేశాడు. తరువాత భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో సివిల్ ఇంజనీరింగ్‌లో 2023లో పట్టభద్రుడయ్యాడు. తల్లిదండ్రులు మధుకర్, ఉదయశ్రీ తమ కుమారుడు ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని ఆకాంక్షించగా, వారి ప్రోత్సాహంతో 2023 నుంచే పోటీ పరీక్షలకు సిద్ధమై గ్రూప్-2లో ఉద్యోగం సాధించాడు. చిన్న



వయసులోనే ఈ విజయం సాధించడంతో పలువురు అభినందనలు తెలియజేస్తున్నారు. తల్లిదండ్రుల సహకారం, స్నేహితులు, బంధువుల ప్రోత్సాహమే తన విజయానికి కారణమని, భవిష్యత్తులో మరింత ఉన్నత ఉద్యోగం సాధించేందుకు కృషి చేస్తానని అంబేద్కర్ తెలిపారు.

## మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ శ్రేణులు



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

అహింసా వాదంతో ఎంతటి కఠిన లక్ష్యానైన్నా చేధించవచ్చునినిరూపించి ప్రపంచానికే నూతన పోరాట ఒరవడిని నేర్పిన జాతిపిత మహాత్మ గాంధీ అని రాష్ట్ర కె కె సి అధికార ప్రతినిధి అమలాపురం పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంటెద్దు బాబి అన్నారు. ఆయన నాయకత్వంలో శుక్రవారం గాంధీ వర్ధంతి సందర్భంగా గడియారం సెంటర్ వద్ద గల విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన పిసిసి మాజి సభ్యులు ముషిణి రామకృష్ణారావు మాట్లాడుతూ అహింసే ఆయుధంగా శాంతి మార్గంలో పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛ స్వాతంత్ర్యం అందించిన మహానీయుడు మహాత్మ గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో యార్లగడ్డ రవీంద్ర పేరి శర్మ .బి ఎ జె డబ్ల్యు రెడ్డి బాబు నిమ్మకాయల నాగేంద్ర ప్రసాద్ ఏలేశ్వరం రాధాకృష్ణ రాయుడు రమణ మహాబూబ్ షకిలా పులుసుగంటి ప్రకాష్ జోగి అర్జున రావు యాళ్ల చంటి తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 12 జరిగే దేశ వ్యాప్త సమ్మెకు సిద్దంకండి

ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

కేంద్ర ప్రభుత్వం కార్మిక సంస్కరణల పేరుతో తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్స్ ను తక్షణం రద్దు చేయాలని సిఐటియు తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు ఎం.సుందర బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు ఫిబ్రవరి 12వ తేదీన జరగబోయే సమ్మెలో రైస్ మిల్ హమాలీ కార్మికులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. శుక్రవారం తాళ్లపూడి రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు సింహాద్రి జనార్ధన్ సమ్మె నోటీసు అందించారు. ఈ సందర్భంగా సుందర్ బాబు కార్మికులతో మాట్లాడుతూ ఈ లేబర్ కోడ్స్ కార్మికుల ప్రయోజనాలకు విఘాతం కలిగించి పెట్టుబడి దారులకు కాంట్రాక్టులకు లాభం చేకూర్చుతాయని కార్మికులకు



బేరసారలాడే శక్తిని నిర్వీర్యం చేస్తాయని, యూనియన్లు పెట్టుకునే హక్కును సమ్మె చేసే హక్కును లేబర్ కోడ్స్ నిరాకరిస్తున్నాయని పని గంటల పెంపు మహిళలతో రాత్రి షిఫ్ట్ పనిచేయించాలనే విధానాలు కార్మికులు పోరాడు సాధించుకున్న చట్టబద్ధమైన హక్కులను ఈ లేబర్ కోడ్స్ నిరాకరిస్తున్నాయన్నారు తక్షణం లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో యూనియన్ అధ్యక్షులు సుందర్ బాబు తో పాటు సుంకర వెంకటేశ్వరరావు, శేషు అక్క బత్తుల శంకరుడు సత్యనారాయణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

### గొల్లవిల్లిలో జాతీయ స్థాయి వాలీబాల్ పోటీల

## ఆహ్వాన పత్రికను విడుదల చేసిన ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు

ప్రజాభూమి ప్రతినిధి-ఉప్పలగుప్తం

మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఉప్పలగుప్తం మండలం,గొల్లవిల్లిలో నిర్వహించనున్న జాతీయ స్థాయి వాలీబాల్ పోటీల ఆహ్వాన పత్రికను అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. అరిగెల శ్రీ రంగయ్య మెమోరియల్" పేరిట ఇండియా మెన్ అండ్ ఉమెన్ డే అండ్ నైట్ వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించనున్నారు.ఫిబ్రవరి 15 నుండి 19 వరకు (5 రోజుల పాటు) గొల్లవిల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణం వేదికగా ఈ



పోటీలు ఈ పోటీలలో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి పురుషుల మరియు మహిళల జట్లు పాల్గొననున్నాయి. డే అండ్ నైట్ (పగలు మరియు రాత్రి) పద్ధతిలోఈ టోర్నమెంట్ అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగనుంది.పోస్టర్ విడుదల అనంతరం ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ.. "గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించడం అభినందనీయం. గొల్లవిల్లిలో జాతీయ స్థాయి క్రీడాకారులు తలపడటం మన నియోజకవర్గానికే గర్వకారణం. క్రీడలు శారీరక దృఢత్వానికే కాకుండా, క్రీడాకారులలో క్రమశిక్షణను పెంచుతాయి. ఇలాంటి గొప్ప పోటీలను నిర్వహిస్తున్న అరిగెల కుటుంబ సభ్యులకు మరియు క్రీడా కమిటీకి నా పూర్తి మద్దతు ఉంటుంది ఎమ్మెల్యే ఆనందరావు వాలీబాల్ అసోసియేషన్ తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఆముడా చైర్మన్ అల్లాడి సోంబాబు, పిచ్చెట్టి చంద్రమౌళి, జిల్లా రైతు నాయకులు మట్ట ప్రభాకర్,పిచ్చెట్టి విజయలక్ష్మి వాలీబాల్ చైర్మన్ దేశం శెట్టి లక్ష్మీనారాయణ, అరిగెల మసలయ్య,ఇసుకపట్ల రఘుబాబు, బ్రోర ఈశ్వరరావు, చిక్కం పెదబాబు, చిక్కం ఉమేష్, ఆకేటి పెద్ద, ఎం బాలకృష్ణ, నాగిరెడ్డి సత్తిబాబు, గుత్తాల సుభాష్ చంద్రబోస్, చీకట్ల ఏసు, తదితరులు పాల్గొన్నారు .

## ఎస్.టి.యు పోరుబాట

ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి




ఉపాధ్యాయ ఉద్యోగ పెన్షన్ సిబ్బందికి ప్రభుత్వం నుంచి రావలసిన డి.ఏ బకాయిలు మరియు పి.ఆర్సి కమిటీ ఏర్పాటుపై రాష్ట్ర ఎస్.టి.యు టీచర్స్ యూనియన్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మార్వో కార్యాలయంలో వినతి పత్రాలు ఇవ్వడం లో భాగంగా తాళ్ళపూడి తహసీల్దార్ లక్ష్మి లావణ్య కు ఎస్.టి.యు ఆధ్వర్యం లో ఉపాధ్యాయులు వినతి పత్రం అంద చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు యు. రామకృష్ణ ప్రధాన కార్యదర్శి బి.బుచ్చిబాబు, ఆర్థిక కార్యదర్శి ఈ.సత్యనారాయణ, జిల్లా మహిళా కార్యదర్శి జె.డి. సునీత, జిల్లా కౌన్సిలర్ చల్లాజి, తదితరులు ఈ కార్యక్రమంలో హాజరయ్యారు.

ప్రజాభూమి
అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6
శనివారం 31 జనవరి 2025

# సద్గురువుల కృప అపారం



ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

ప్రతి శిష్యుడిపై సద్గురువులు కురిపించే ప్రేమాభిమానాలు అపారమని ప్రముఖ అవధాని ఎర్రం శెట్టి ఉమామహేశ్వరరావు అన్నారు. జిల్లాలో జరుగుతున్న అష్టావధానాలకు విచ్చేసిన ఆయన శుక్రవారం లలిత కళాపరిషత్తులో డాక్టర్ ఉమర్ ఆలీషా సాహితీ సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనానికి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన సద్గురువుల కృపాకటాక్షాల విశిష్టతపై మాట్లాడారు పిఠాపురానికి పరిమితం కాకుండా రాయలసీమ జిల్లాలలో అనంతవాసులు డాక్టర్ ఉమర్ అలీషా సాహిత్య ప్రచారానికి విస్తృతంగా దోహదం చేస్తుండడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో అనంతలో తాను అష్టావధానాలకు, గీతావదానాలకు విచ్చేస్తున్నట్టు వెల్లడించారు. డాక్టర్ ఉమర్ ఆలీషా సాహితీ సమితి జిల్లా శాఖ అధ్యక్షులు షేక్ రియాజుద్దీన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ పతికి రమేష్ నారాయణ మాట్లాడుతూ చిన్న వయసులోనే ఉమామహేశ్వర రావు సద్గురువుల అనుగ్రహం ఆదేశంతో గొప్ప అవధానిగా రాణిస్తుండడం ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. వారిని ఆదర్శంగా తీసుకుని నేటి యువత భాష పట్ల, సాహిత్యం పట్ల అభిమానం పెంచుకోవాలని సూచించారు. అదేవిధంగా జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి మురళీకృష్ణ, రియాజుద్దీన్ తదితరులు సద్గురువులతో తమకు గల అనుబంధాన్ని స్మరించుకున్నారు. సాహిత్య అభిమానాన్ని పెంచే గ్రంథాల పరిచయం అష్టావధానాలు కవి సమ్మేళనాలు నిర్వహించాలని తీర్మానించినట్టు వెల్లడించారు. అనంతరం ఉమామహేశ్వర్ రావు అవధానిని తెలుగు వెలుగు సంస్థ వ్యవస్థాపకులు టీవీ రెడ్డి, ద్విభాషా కవి డాక్టర్ జూటూరు షరీఫ్, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ సుంకర రమేష్, సతీష్, కవి డాక్టర్ నగరూరు రసూల్, ఈశ్వర రెడ్డి నాగ శివ, రంగస్థల కళా రత్న వరప్రసాద్ తదితరులు ఘనంగా సన్మానించారు.

# స్పర్శ కుష్టు వ్యాధి నివారణ



ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

స్పర్శ కుష్టు వ్యాధి నివారణోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం యు పి హెచ్ సి శ్రీనివాసనగర్‌లో గాంధీ వర్ధంతి సందర్భంగా కుష్టువ్యాధి నివారణ అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. జనవరి 30 నుండి ఫిబ్రవరి 13 వరకు ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కుష్టు వ్యాధి సోకిన వారిని గుర్తించి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించి కుష్టు వ్యాధిని సమూలంగా నిరోధించాలన్నారు. గాంధీ పటం ముందు మెడికల్ ఆఫీసర్ డా.శ్రావణి మాట్లాడుతూ యు పి హెచ్ సి లోని ఏఎన్ఎం లతోను, ఆశా వర్కర్ల తోను ప్రతిజ్ఞ చేయించారు. మహాత్మా గాంధీ వర్ధంతి ప్రతి సంవత్సరం జనవరి 30న పాటిస్తారు. 1948 జనవరి 30న ఢిల్లీలోని బిర్లా భవన్లో నాథూరాం గాడ్సే చేతిలో ఆయన హత్యకు గురయ్యారు. ఈ రోజును దేశవ్యాప్తంగా అమరవీరుల దినోత్సవం జరుపుకుంటూ, జాతిపితకు ఘన నివాళులు అర్పిస్తారు. గాంధీజీతో పాటు దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులను స్మరించుకుంటారు. గాంధీజీ జీవితం అహింస ఆదర్శాలను స్మరించుకుంటూ ఈ రోజును పాటిస్తారు.

## అనాథ ఆశ్రమం లో 'రూపా' కుటుంబ సభ్యుల అన్నదానం!



ప్రజాభూమి, ధర్మవరం

ధర్మవరం ప్రముఖ చేనేత వర్గీయులు రూపా కుటుంబ సభ్యులు తమ తల్లి తండ్రులు శ్రీమతి రూపా రాజమ్మ, రూపా రత్నమయ్య జ్ఞాపకార్థం ఆయన పెద్ద కుమారుడు రూపా ప్రకాష్, శ్రీమతి నాగమణి, దంపతులు, రూపా సుధాకర్, శ్రీమతి నాగరత్నమ్మ, శుక్రవారం ధర్మవరం మండలం గొట్లూరు అనాధ ఆశ్రమంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పి సి ఎమ్ ఆర్ అధినేత రూపా రాజా, శ్రీమతి గీతాంజలి,కుటుంబ సభ్యులు రూప మహేష్ కుమార్, శ్రీ మతి కార్తీక, రూప అనిల్ కుమార్, కుశ్విత షాన్వి, విరంచిత, మేఘా నందిని తదితరులు పాల్గొన్నారు.

# మభ్యపెట్టి మోసం....!



**-రూ.50 వేలు ఖాతాకు మళ్లించుకున్న ఆగంతకుడు**

**-లబోదిబోమంటున్న సంఘం సభ్యురాలు**

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఓ స్వయం సహాయక సంఘంలోని మహిళ నిరక్షరాస్యతను ఆసరాగా చేసుకున్న ఓ ఆగంతకుడు ఆమె నుండి రూ.50 వేలు తన ఖాతాకు మళ్ళించుకున్న సంఘటన హిందూపురంలో చోటు చేసుకుంది. బాధితురాలి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. హిందూపురం రూరల్ మండలం కొటిపి గ్రామానికి చెందిన గంగరత్నమ్మ అనే మహిళా సంఘ సభ్యురాలు, తమ సంఘం అకౌంట్‌లో నగదు జమ చేయడానికి హిందూపురంలోని ధనలక్ష్మి రోడ్డు లో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖకు వచ్చారు. చదవడం, రాయడం రాకపోవడంతో అక్కడే ఉన్న ఓ వ్యక్తిని డిపాజిట్ ఫారం నింపమని ఆమె ఆ వ్యక్తి సహాయం కోరారు. దీన్ని ఆసరాగా చేసుకుని సదరు వ్యక్తి, మహిళా సంఘ ఖాతా నెంబర్ స్థానంలో తన స్వంత బ్యాంక్ ఖాతా నంబర్ నమోదు చేసి రూ.50,000లను తన అకౌంట్‌లో జమ అయ్యేలా నమోదు చేసుకున్నాడు. అనంతరం అక్కడి నుంచి జారుకున్నట్లు సమాచారం. విషయం బయటపడగానే మహిళా సంఘ సభ్యులు తీవ్ర ఆందోళన కు గురై ఎస్‌బీఐ బ్రాంచ్ ఎదుటకు ధర్నా నిర్వహించారు. తమకు న్యాయం చేయాలని, మోసగాడిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని, బ్యాంక్ భద్రతపై కూడా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై బాధితులు హిందూపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనతో బ్యాంకుల్లో అక్షరాస్యత లేని ప్రజలకు సహాయం చేసే పేరుతో జరిగే మోసాలపై తగు చర్యలు తీసుకోవాలని మహిళా సంఘాల సభ్యులు కోరుతున్నారు.

## అర్హులందరూ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**-త్వరితగతిన ఇంటి నిర్మాణాలు పూర్తి చేయండి**





ప్రజాభూమి, హిందూపురం టౌన్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హత కలిగిన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి దామోదరమ్మ పేర్కొన్నారు. శుక్రవారం హిందూపురం మండలం పూల కుంటలో వివిధ అభివృద్ధి పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన హార్టికల్చర్ ప్లాంటేషన్ పనులను పరిశీలించారు. అదేవిధంగా ఇంటింటా చెత్త సేకరణను తనిఖీ చేసి, ప్రజల్లో అవగాహన కల్పించారు. హౌసింగ్ లేఅవుట్లను సందర్శించి లబ్ధిదారులతో మాట్లాడి సత్వరవే ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని తెలియజేశారు.ఫిబ్రవరి నాటికి గృహ నిర్మాణ పనులను ఫాస్ట్‌ట్రాక్ విధానంలో పూర్తి చేయాలని సూచించారు. ప్రతి దశ పూర్తి చేసిన వెంటనే చెల్లింపులు వెంటనే విడుదల చేస్తామని ఎంపీడీఓ చెప్పారు. అభివృద్ధి పనుల్లో ఆలస్యం లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు చెత్తాచెదారాన్ని ఎక్కడపడితే అక్కడ వేయకుండా పంచాయతీ కార్మికులకు అందజేసి పరిశుభ్రతకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకుందాం.. వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మాసపల్లి సాయికుమార్

**వైసిపి పార్టీ కోసం కష్టపడే కార్యకర్తకే మొదటి ప్రాధాన్యత ఉంటుందన్నారు.. సాయికుమార్**



ప్రజాభూమి, ధర్మవరం

ధర్మవరం పట్టణంలోని 10వ వార్డులో శ్రీ సత్యసాయి జిల్లా వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మానపల్లి సాయికుమార్ పార్టీ సంస్థాగత నిర్మాణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డ్ కౌన్సిలర్ పెనుజూరు నాగరాజు అధ్యక్షతన చాంద్ బాషా, అమీర్ బాషా, జిలాన్ బాషా, సాదిక్ ఆధ్వర్యంలో వైయస్సార్సీపి పార్టీ సంస్థాగత నిర్మాణంలో బాగంగా పార్టీ కోర్ కమిటీతో పాటు వివిధ అనుబంధ విభాగాలలో నియామకం చేశారు. వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు మాసపల్లి సాయికుమార్ మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సూచనల మేరకు వైసిపి కమిటీని ఏర్పాటు చేశామన్నారు. మళ్ళీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి గెలుపే లక్ష్యంగా మనం అందరం ఇప్పటి నుంచే కష్టపడి ప్రజల్లో తిరుగుతూ పార్టీని ప్రజలకు మరింత చేరువ చేసే దిశగా మీరు అందరూ కలిసి పనిచేయాలన్నారు. వైసిపి పార్టీ కోసం కష్టపడే కార్యకర్తకే మొదటి ప్రాధాన్యత ఉంటుందన్నారు. రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలు, సాధారణ ఏ ఎన్నికల్లో నైనా వైసిపి పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేద్దాం అని వారికి పిలుపునిచ్చారు. పార్టీ నిర్మాణం పై అందరూ చాలా క్రియాశీలకంగా పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మాసపల్లి సాయికుమార్, కౌన్సిలర్ పెనుజూరు నాగరాజు, చాంద్ బాషా, అమీర్ బాషా, జిలాన్ బాషా, సాదిక్, ఖాదర్ వలి, వైసీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పీఎంఈజిపి, ఉద్యమ్ పథకాల లక్ష్యాల సాధనకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలి

**-పరిశ్రమలకు అన్ని రకాల అనుమతులు సింగిల్ డెస్క్ విధానంలో ఎప్పటికప్పుడు ఆలస్యం లేకుండా మంజూరు చేయాలి: ఇంచార్జి జిల్లా కలెక్టర్ సి.విష్ణు చరణ్**



ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

జిల్లాలో పరిశ్రమల ప్రోత్సాహానికి ఆయా శాఖల అధికారులు ఎప్పటికప్పుడు అనుమతుల మంజూరుకు సత్వర చర్యలు తీసుకోవాలని, పరిశ్రమల ఏర్పాటుతో స్థానికంగా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని ఇంచార్జి జిల్లా కలెక్టర్ సి. విష్ణు చరణ్ పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో 66వ జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డిస్టిక్ ఇండస్ట్రీస్ మరియు ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ ) సమావేశాన్ని ఇంచార్జి జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల ప్రోత్సాహానికి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు సకాలంలో సింగల్ డెస్క్ పోర్టల్ ద్వారా అన్ని రకాల అనుమతులను అందజేసి పరిశ్రమలు నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలని, లక్ష్య సాధనకు ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని జిల్లా పరిశ్రమల అధికారిని ఆదేశించారు. సింగిల్ విండో పోర్టల్ లో పారిశ్రామికవేత్తలు దరఖాస్తు చేసుకున్న అనుమతులను నిర్ణీత సమయంలో ఆమోదించాలని అధికారులను ఆదేశించారు. 2025 నవంబర్ లో జరిగిన భాగస్వామ్య సదస్సులోని ఇందన, పర్యాటక, ఆహార సంభందిత విభాగాలలో జిల్లాలో ఏర్పాటుకు ఒప్పందం కుదుర్చుకున్న భారీ పరిశ్రమల మీద మరియు వివిధ నిర్మాణ దశలలో వున్న భారీ పరిశ్రమల మీద సమీక్షా సమావేశం నిర్వహించి, ఈ పరిశ్రమలు త్వరితగతిన ఉత్పత్తిని ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పరిశ్రమల స్థాపనకు ఎస్సీ, ఎస్టీ వర్గాల వారికి విరివిగా రుణాలు మంజూరు చేపించాలని ఎల్డిఎంని ఆదేశించారు. ఎఎస్ఎంఈ పార్కుల పనులలో పురోగతి ఉండాలని సూచించారు. జిల్లాలో పెద్ద, మెగా ప్రాజెక్టులైన సోలార్, విండ్ తదితర ప్రాజెక్టులకు సంబంధించి ఎప్పటికప్పుడు నివేదిక అందజేయాలని, ప్రాధాన్యత ప్రకారం భూ సేకరణ, భూ బదలాయింపు చేపట్టాలన్నారు. ఏపిఐఐసి పారిశ్రామికవాడలలో ఇంకా ఉత్పత్తి ప్రారంభించని యూనిట్లను వెంటనే ఉత్పత్తి ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని జెడ్ఎం ఏపిఐఐసిని ఆదేశించారు. ఈఓడిబి కింద వివిధ పరిశ్రమల స్థాపనకు అనుమతుల కోసం ఈనెల 1,217 దరఖాస్తులు అందగా, సింగల్ డెస్క్ విధానం ద్వారా 1,185 పరిశ్రమల కు అనుమతులు మంజూరు చేశారని తెలిపారు. పెండింగ్ లో వున్న కాలుష్య నియంత్రణ మండలిలోని 22 దరఖాస్తులను మరియు తూనికలు, కొలతల శాఖలో వున్న 7 దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. పిఎంఈజిపి పథకం ద్వారా అర్హులైన వారి నుండి నాణ్యతగల పథకాలను ఎంపిక చేయాలని పరిశ్రమల అధికారిని ఆదేశించారు. విరివిగా రుణాలు మంజూరు చేపించాలని ఎల్డిఎంని ఆదేశించారు. హార్టికల్చర్, పర్యాటక శాఖకి సంబంధించిన ప్రాజెక్టుల ఎంఓయులు వాటి పురోగతిపై, ఎనర్జీ ప్రాజెక్ట్స్, నెడ్ క్యాప్ సంప్రదాయేతర విద్యుత్ ప్రాజెక్టులపై యూనిట్లు స్థాపనకు ముందుకు వచ్చిన వారికి సహకారం, ఫాలో అప్ ఉండాలని, వేగవంతం చేయాలన్నారు. ర్యాంప్, ఉద్యమ్ వర్క్ షాప్ తదితర అంశాలను పరిశ్రమల శాఖ అధికారులు వివరించారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి వివరిస్తూ రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కర్నూలు, నంద్యాల, అనంతపురము, సత్యసాయి జిల్లా నాలుగు జిల్లాలకు సంబంధించిన ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు స్టార్ట్ అప్ కంపెనీలకు టెక్నాలజీ, శిక్షణ, మార్గదర్శనం, ఋణ సదుపాయాలపై సహకారం అందిస్తున్నామని తెలిపారు. హార్టికల్చర్ కి సంబంధించి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు 2.64 ఎకరాల అంశం పురోగతి ఉండాలని సూచించారు. లక్ష్యాల మేరకు అందిపుచ్చుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి శ్రీనివాస యాదవ్, ఏపీఐఐసి జెడ్ఎం నాగకుమార్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, లేబర్ డిసి లక్ష్మీ నరసయ్య, కమర్షియల్ ట్యాక్స్ ఏసిటీవో కృష్ణారెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రవి, డిపిఓ నాగరాజు నాయుడు, ఎంవిఐ మనోహర్ రెడ్డి, ఏపీఎస్ఎఫ్సి బ్రాంచ్ మేనేజర్ అన్సారి హుస్సేన్, ఫ్యాక్టరీస్ చీఫ్ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ, ఏపీపీసీబీ ఈఈ శశికళ, కెనరా బ్యాంక్ అసిస్టెంట్ ఎల్డిఎం హేమలత, అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్ లింగమయ్య, మైన్స్ డిడి ఆదినారాయణ, ప్యాప్సీ ప్రతినిధి రంగారెడ్డి, ఫ్యాప్సియ ప్రతినిధి నాగరాజు, డిక్కీ ప్రతినిధి సి.వెంకటేశులు, డిఐఏ ప్రతినిధి రాజశేఖర్, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, డిఆర్డిఏ పిడి శైలజ, జిల్లా టూరిజం అధికారి జయకుమార్ బాబు, మెప్మా పీడీ విశ్వజ్యోతి, లేబర్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీకాంత్ నాయక్, అహుడ ప్లానింగ్ అధికారి ఇషాక్, డిఎస్డివో ప్రతాపరెడ్డి, నెడ్ క్యాప్ ప్రతినిధి కిషోర్ కుమార్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**-రెవెన్యూ కార్యాలయం ముందు ఎస్టీయూ ధర్నా**



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎస్.టి.యూ.జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మున్సిపల్ శాఖ అధ్యక్షులు సమీవుల్లా, ప్రధాన కార్యదర్శి రాము, మండల అధ్యక్షులు రమేష్ బాబు నాయక్ డిమాండ్ చేశారు. ఆయా వర్గాల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం స్థానిక రెవెన్యూ కార్యాలయం ముందు ఎస్.టి.యూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలు కోరుతూ ఎస్.టి.యూ దశలవారీ పోరాటాలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం కొలువుదీరి 20 నెలలు కావస్తున్నా ఎన్నికల హామీలను నెరవేర్చడంలో దాట వేత ధోరణి అవలంబించడం సమంజసం కాదని తెలిపారు. 12వ పిఆర్సీ రెండున్నర సంవత్సరాలు కాలాతీతమైన కనీసం పిఆర్సీ కమిటీ వేయకపోవడం అన్యాయమన్నారు. వెంటనే పిఆర్సీ కమిషన్ నియమించి 30% మధ్యంతర భృతిని ప్రకటించి నష్ట నివారణా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు రావాల్సిన 30 వేల కోట్ల ఆర్థిక బకాయిలకు రోడ్ మ్యాప్ ప్రకటించి విడతల వారీగా ఉద్యోగుల ఖాతాలో జమ చేయాలన్నారు. ధరల సూచి ఆధారంగా ప్రతి ఆరు నెలలకు చెల్లించాల్సిన కరువు భత్యం కాలయాపన చేస్తూ నాలుగు డీఏలను పెండింగ్ లో పెట్టారని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. పదవి విరమణ ఉద్యోగులు పదవీ విరమణ సౌలభ్యాల కోసం నెలల తరబడి ఎదురుచూపులు తప్పడం లేదని, ఉద్యోగికి పదవి విరమణ చేసిన మనుషులు రోజే పదవీ విరమణ సౌలభ్యాలు కల్పించాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్, జిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం మెమో 57 మేరకు 2003 డిఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం వర్తింపజేయాలని తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల జీవన భద్రతకు సంబంధించిన సమస్యల పట్ల నిర్లక్ష్య ధోరణి సరికాదని వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో ఉద్యమ కార్యాచరణ ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ మేరకు రెవెన్యూ కార్యాలయ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు వసీం జిల్లా కార్యదర్శి జబీవుల్లా, సురేష్ బాబు, మున్సిపల్ ఉపాధ్యక్షులు రాయల్ హరి, తిరుపతయ్య, ప్రసాద్, గౌరవ అధ్యక్షులు చంద్రశేఖర్, విజయకుమార్ నాయక్, నూర్ మహమ్మద్,ఇమ్రాన్ అన్సర్, తులసి నాయక్, ఈశ్వర్ ఇజహర్, ఫైరోజా , మహేష్, షహనాజ్, రిజ్వానా, మంజునాథ్, నరేంద్ర, రామతులసి, గాయిత్రి, శ్యామ్, కిరణ్, నాగరత్న, రవి నాయక్, మనోహర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకంలో గాంధీ పేరు తొలగింపు సహించం

**-చరిత్రను చెరిపే కుట్రలు ఆపాలి - కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రమణ**



ప్రజాభూమి, హిందూపురం టౌన్

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం నుంచి గాంధీజీ పేరు తొలగించే ప్రయత్నాలను వెంటనే నిలిపివేయాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రమణ డిమాండ్ చేశారు. ఇది కేవలం పేరు మార్పు కాదని, స్వాతంత్ర్య పోరాట చరిత్రను, గాంధీజీ ఆలోచనలను చెరిపివేయాలనే కుట్రలో భాగమని తీవ్రంగా ఆక్షేపించారు. జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని కెవిపిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం జాతిపిత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ పేరు యథావిధిగా కొనసాగించాలని, ఉపాధి హామీ చట్టాన్ని పాత విధానంలో సమర్థవంతంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ త్వరలో ఆందోళనలు, నిరసనలు చేపడతామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో రమణ మాట్లాడుతూ, గ్రామీణ పేదల జీవనాధారంగా నిలిచిన ఈ చట్టం లక్షలాది కుటుంబాలకు ఉపాధి భద్రత కల్పిస్తోందన్నారు. అలాంటి చట్టానికి గాంధీజీ పేరు అనుసంధానం కావడం యాదృచ్ఛికంగా కాదని, గ్రామ స్వావలంభన, శ్రమ గౌరవం, సామాజిక న్యాయం వంటి గాంధీయ సిద్ధాంతాలకు ఇది ప్రతీక అని వివరించారు. గాంధీ పేరు తొలగించడం అంటే దేశ చరిత్రను అవమానించడం, పేదల హక్కులపై దాడి చేయడమే" అని మండిపడ్డారు. చట్టాన్ని బలహీనపరిస్తే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటుందని, వలసలు పెరుగుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. గాంధీ పేరు తొలగింపు నిర్ణయం వెనక్కి తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు ఉద్ధృతం చేస్తామని కెవిపిఎస్ నేతలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు సరస్వతి, సునీత, అంజలి తదితరులు పాల్గొన్నారు.

# గరుడ వాహనంపై వెంకటేశ్వరుడు

**-నేడు కళ్యాణోత్సవం -1న బ్రహ్మరథోత్సవం**



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలో ప్రసిద్ధిగాంచిన పేట వెంకటరమణ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామివారు గరుడ వాహనంపై ఊరేగారు. ఇందులో భాగంగా ఉదయం దేవాలయంలో సుప్రభాత సేవ, తిరుమంజన సేవ, ప్రాకారోత్సవం వంటి పూజలు నిర్వహించారు. మూలవిరాట్ వెంకటరమణ స్వామిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం కళ్యాణోత్సవాన్ని, ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం బ్రహ్మరథోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## లక్ష్యంతో చరిత్ర సృష్టించాలి -పట్టుదలతో పల్లె నుండి

**పరిపాలన శిఖరాలకు-అవగాహన సదస్సులో ఎన్.జి.సి. డైరెక్టర్ స్రవంతి**



ప్రజాభూమి, హిందూపురం టౌన్

జీవితంలో చిన్నప్పటి నుంచే స్పష్టమైన లక్ష్యాన్ని నిర్ణయించుకుని కష్టపడితే ఎవరైనా ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని జాయింట్ కలెక్టర్, ఏపీ ఎన్.జి.సి. డైరెక్టర్ స్రవంతి విద్యార్థులకు పిలుపునిచ్చారు. శుక్రవారం పాంచజన్య పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమెతో పాటు జిల్లా ఎన్.జి.సి. కోఆర్డినేటర్ రామలింగప్ప విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా స్రవంతి మాట్లాడుతూ, పదవ తరగతి నుంచే జీవిత లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని సూచించారు. ముఖ్యంగా సివిల్ సర్వీసుల వంటి ఉన్నత ఉద్యోగాలపై దృష్టి పెట్టాలన్నారు. లక్ష్యం ఉంటే దారులు తానే తెరుచుకుంటాయని, కష్టాలు వచ్చినా వెనక్కి తగ్గొద్దని తెలిపారు. నేను సాధించాను... మీరు ఎందుకు కాదు..." అని ఆమె విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. పట్టుదల, కార్యదక్షత, క్రమశిక్షణ, తల్లిదండ్రుల ఆశలు విద్యార్థులకు గొప్ప ప్రేరణ అవుతాయని పేర్కొన్నారు. పల్లె ప్రాంతం నుంచి వచ్చిన తన ప్రయాణాన్ని ఉదాహరణగా చెబుతూ, చదువుకునే దశలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా సహనంతో ముందుకు సాగితే పరిపాలన శిఖరాల వరకు ఎదగవచ్చని ఆమె చెప్పారు. కష్టపడే విద్యార్థుల భవిష్యత్తు వెలుగొందుతుందని ఆశీర్వదించారు. జిల్లా ఎన్జీసీ కోఆర్డినేటర్ రామలింగప్ప మాట్లాడుతూ, విద్యార్థుల్లో పర్యావరణ అవగాహనతో పాటు వ్యక్తిత్వ వికాసం కూడా అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు పిఎస్ శ్రీనివాసులు, కరస్పాండెంట్ నందకుమార్, హెచ్ఎం గాయత్రి, ఏఓ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7

శనివారం 31 జనవరి 2025


# పిఆర్సీ వేసి 30 శాతం ఐఆర్ ను ప్రకటించాలి

## పెండింగ్ సమస్యలపై ఎస్టీయు పోరుబాట



ప్రజాభూమి పోరుమామిళ్ల :

పన్నెండవ పిఆర్సిని ఏర్పాటు చేసి 30 శాతం ఐఆర్ ను ప్రకటించడంతో పాటు పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని ఎస్టియు రాష్ట్ర నాయకుడు పి.రమణారెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.శేఖర్ బాబు, ఎన్.శివారెడ్డి, కె.వి.సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఎస్టియు చేపట్టిన దశల వారి పోరాటంలో భాగంగా శుక్రవారం సాయంత్రం కలసపాడులోని తాసిల్దార్ జి.మధురవాణికి వినతి పత్రం సమర్పించిన తదనంతరం వారు మాట్లాడుతూ,11వ పిఆర్సి గడువు ముగిసి మూడు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ పిఆర్సి నియామకంపై గాని, మధ్యంతర భృతిపై కానీ,పెండింగ్ బకాయిలపై కాని,పెన్షన్ ప్రయోజనాల చెల్లింపులపై కానీ,పెండింగ్ డిఏలపై కానీ ప్రభుత్వం దృష్టి సారించకపోవడం నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమన్నారు. గత ప్రభుత్వం పిఆర్సి కమిటీ చైర్మన్ గా మన్మోహన్ సింగ్ ను నియమించినప్పటికీ 2024 జూన్ లో ఆయన రాజీనామా చేస్తే, ఆయన స్థానంలో ఇంతవరకు మరొక అధికారిని నియమించకపోవడం సరికాదన్నారు.2023 జూలై నుండి అమలు కావాల్సిన పిఆర్సి అమలుపై చర్యలు చేపకట్టకపోవడం దారుణమన్నారు.అదేవిధంగా సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్న లక్షలాదిమంది ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆకాంక్షను కూటమి ప్రభుత్వం విస్మరించిందన్నారు.సుమారు 34వేల కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉండగా కేవలం అరకొరా చెల్లింపులు జరిపి చేతులు దులుపుకోవడం సరికాదన్నారు.పదకొండవ పిఆర్సి బకాయిల విషయంలోనూ,డీఏ బకాయిల విషయంలోనూ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం తగదన్నారు. పదవీవిరమణ చెందిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంవత్సరాల తరబడి పెన్షన్ ప్రయోజనాలు చెల్లించకపోవడం తీవ్ర ఆక్షేపణీయమన్నారు.నాలుగు డిఏలు చెల్లించాల్సిన ఉండగా ఎప్పుడు చెల్లిస్తారో కూడా చెప్పకుండా కాలం వెళ్లబుచ్చడం సాగతీత ధోరణికి నిదర్శనం అన్నారు.వెంటనే పన్నెండవ పిఆర్సి నియమించి,ముప్పై శాతం మధ్యంతర భృతిని ప్రకటించడంతో పాటు, పెండింగ్ బకాయిలపై స్పష్టమైన రూట్ మ్యాప్ ను ప్రకటించి ఉద్యోగుల పేస్లిప్పులలో పొందు పరచాలన్నారు. కేంద్ర ప్రభుత్వ మెమో 57ను 2003 డీఎస్సీ వారికి వర్తింపజేసి,పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. పెండింగులో ఉన్న నాలుగు డిఏలను వెంటనే ప్రకటించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. దశల వారి పోరాటంలో భాగంగా ఫిబ్రవరి 10న జిల్లా కలెక్టరేట్ల దగ్గర,ఫిబ్రవరి 25న చలో విజయవాడ కార్యక్రమాన్ని చేపడుతు తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండలశాఖ అధ్యక్ష,ప్రధాన,ఆర్థిక కార్యదర్శులు ఎస్.వి.సత్యనారాయణ,ఎం.బాలరాజు నాయక్, పి.గురుప్రసాద్, ఆఫీస్ ఇంచార్జి కస్తూరి శ్రీనివాసులు,జిల్లా కమిటీ సభ్యులు ఎం.వి.రమణ, బి.ఎన్.వి.ప్రసాద్, జి.రమణారెడ్డి,ఎం.రామకృష్ణారెడ్డి, వినోద్ కుమార్,కమాల్,మండల కార్యవర్గ సభ్యులు భాస్కర్ రెడ్డి, చెన్నారెడ్డి,గురప్ప,రామకృష్ణారెడ్డి, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ కడలి సినిమాను ఆదరించండి మాజీ ప్రభుత్వ సలహాదారు నాగార్జునరెడ్డి



ప్రజాభూమి పోరుమామిళ్ల :

పోరుమామిళ్ల శ్రీ వెంకటేశ్వర సినిమా థియేటర్లో" ప్రేమ కడలి" సినిమా శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా. రిలీజ్ కావడంతో. ఈ సినిమాలో నటించిన నటీనటుల ఆహ్వానం మేరకు. మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జునరెడ్డి ప్రేమ కడలి"మొదటి షోను. చూడడం జరిగింది. ఈ సినిమా చూసిన తర్వాత నాగార్జున రెడ్డి మాట్లాడుతూ పోరుమామిళ్ల ప్రాంతానికి చెందిన. బి కోడూరు మండలం. పాయలకుంట్ల గ్రామానికి చెందిన. పిల్లి బోయిన నాని. కాశీనాయన మండలం. కొట్టాలపల్లి గ్రామానికి చెందిన. ఎర్రి చెర్ల సుబ్బారెడ్డి. నటించిన ఈ సినిమా కుటుంబ భరితంగా అందరూ చూడవలసిన సినిమా అని. మరియు ముఖ్యంగా నేటి యువత తప్పకుండా చూడవలసిన సినిమా అని. పట్టుదల కృషి ఉంటే ఏమైనా సాధించవచ్చు అని చెప్పే కథ ఏ .ఈ సినిమా అని . గ్రామ ప్రాంతాల్లో న్యాచురల్ గా. గ్రాఫిక్స్ లేకుండా. డూపులు లేకుండా. అశ్లీలంగా. లేకుండా నిర్మించిన సినిమా "ప్రేమ కడలి"ఇటువంటి కుటుంబ సమేతంగా చూడదగిన సినిమాలు. ఈ మధ్యకాలంలో చాలా తక్కువ అని. కావున మన ప్రాంతం అబ్బాయిలు నటించిన సినిమాను. మన రాయలసీమ భాష. సంప్రదాయాలతో. ఈ సినిమాలో నటించిన నటీనటులకు. మంచిచిత్రంలో బాగా నటించి నందులకు. వారిని అభినందిస్తూ. ఈ సినిమాలో అందరూ చూసి వారిని ఆదరించి ఆశీర్వదిం చాలని. మీరుఇంకా మంచి చిత్రాలు తీసి నటించి మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని నాగార్జున రెడ్డి కోరారు.

## మట్టిలో మాణిక్యం..చదువులో ఉన్నతం

### - జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్

### - గ్రూప్-2 విజేత అనిత కు ఘన సత్కారం



ప్రజాభూమి,వేంపల్లె

మట్టిలో మాణిక్యంలా వికసించి చదువులో ఉన్నతంగా రానించిన గ్రూప్- 2 ఫలితాల విజేత నల్లబోతుల అనిత ని, జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గం సీనియర్ నేత డా. దాసరి రవిశంకర్ అభినందించారు. శుక్రవారం స్థానిక శ్రీరామనగర్ ప్రాంతానికి చెందిన అనిత ని కలిసి ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదరికం నుంచి వచ్చి కఠినశ్రమ, ఏకాగ్రతతో ఉన్నత విద్య అభ్యసించి.. గ్రూప్-2 ఫలితాల్లో నల్లబోతుల అనిత విజేతగా నిలవడం గర్వించదగ విషయమన్నారు. అనితకు తల్లిదండ్రులు లేకపోయినా భర్త శ్రీనివాసులు, అత్త మామ ల సహకారంతో అద్భుతమైన ఫలితం సాధించి రాష్ట్ర ప్రభుత్వ ట్రెజరీ విభాగంలో డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీ ఉద్యోగానికి ఎంపికైనట్లు తెలిపారు. భవిష్యత్ లో ఉద్యోగ రీత్యా మంచి పేరు తెచ్చుకొని.. గ్రూప్-1 వంటి పోస్ట్ లు సాధించేలా కృషి చేయాలని సూచించారు. అలాగే ఈ విజయం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ.. ప్రోత్సాహం అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ఆంజనేయులు, నాగమల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## డ్రిప్ సాగుతో నీటి పొదుపు

### - రైతులకు భారీ రాయితీలు





ప్రజా భూమి తొండూరు:

డ్రిప్ విధానం ద్వారా సాగును ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని రాష్ట్ర మైక్రో ఇరిగేషన్ ఓఎస్డీ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం మండల పరిధిలోని మాదూరు గ్రామంలో రైతులకు డ్రిప్ సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన ఓఎస్డీ రమేష్, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన రైతులకు 100శాతం రాయితీ, ఇతర వర్గాల రైతులకు 90శాతం రాయితీతో డ్రిప్ పరికరాలు అందించనున్నట్లు తెలిపారు. డ్రిప్ సాగు ద్వారా నీటి వినియోగం తగ్గడంతో పాటు పంట దిగుబడి పెరుగుతుందని వివరించారు. అలాగే ఆధునిక సాగు పద్ధతులను రైతులు వినియోగించుకోవాలని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటేష్ రెడ్డి, మైక్రో ఇరిగేషన్ ఎంఐ ఇంజనీర్ శ్రీనివాసులు, ఎంఐఏఓ యేసునాధరెడ్డి, కంపెనీ ప్రతినిధులు, పలువురు రైతులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎంపీ



ప్రజాభూమి,పులివెందుల

పట్టణంలోని శ్రీ వెంకటరమణ స్వామి బ్రహ్మోత్సవా ల్లో భాగంగాశ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ వెంకటేశ్వర స్వామిని పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి, వైయస్ మనోహర్ రెడ్డి లు దర్శించుకున్నారు. ముందుగా ఆలయ కమిటీ సభ్యులు వారిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు వరదాచార్యులు వారిని దుశ్శాలవాతో ఘనంగా సత్కరించారు.

## గాంధీ వర్ధంతి సందర్భంగా జైభారత్ సంస్థ ఆధ్వర్యంలో జాతీయ సమైక్యతా ర్యాలీ

### దేశభక్త జైభారత్ సంస్థ సేవలు ప్రశంసనీయం

### పులివెందుల అర్బన్ సీఐ సీతారామిరెడ్డి



ప్రజాభూమి, పులివెందుల

భారతదేశ సార్వభౌమాధికారాన్ని, సమగ్రతను పరిరక్షించేందుకు జాతీయ సమైక్యత, మతసామ రస్యం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, విశ్వ మానవ సోదరభావం పెంపొందించేందుకు దేశ వ్యాప్తంగా అహర్నిశలు శ్రమిస్తున్న జైభారత్ స్వచ్ఛందసంస్థ సేవలు ప్రశంసనీయమని, హిందూ - ముస్లిం సమైక్యత కొరకు సంస్థ చేపట్టిన కార్యక్ర మాలు దేశ లౌకిక వాదాన్ని పటిష్టపరిచే విధంగా, దేశఔన్నత్యాన్ని చాటే విధంగా ఉన్నాయని, మహా త్మాగాంధీ వర్ధంతి సందర్భంగా, అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని,దివ్యాం గులతో సమైక్యతా ర్యాలీ నిర్వహించి,వారికిచేయూ తనందించడం అభినందనీయమని, జైభారత్ సంస్థ రాష్ట్రఅధ్యక్షులు విశ్వధర్మ ఓబులేసు సేవలు అమూల్యమైనవని పులివెందుల అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సీతారామిరెడ్డి పేర్కొన్నారు.జాతిపిత మహాత్మాగాంధీ 78వ వర్ధంతిని పురస్కరించుకొని, జైభారత్ సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని ముద్ద నూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనం నుండి దివ్యాంగులు, స్వచ్ఛంద సేవకులు సమైక్య తా ప్రదర్శన నిర్వహించి, పూలంగళ్ళ సర్కిల్లో దేశ ఐక్యత కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ, జాతీయ సమైక్యతా ప్రతిజ్ఞ నిర్వహించారు. అనంతరం నినాదాలు చేస్తూ, నాలుగు రోడ్ల కూడలిలోని గాంధీ సర్కిల్లో మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనని వాళులు అర్పించి, భారతదేశ అఖండత, సమగ్రత కొరకు పాటుపడతామని ప్రతిన పూనారు.ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అర్బన్ సీఐ సీతారామిరెడ్డి చేతుల మీదుగా జై భారత్ సంస్థ సభ్యులు దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం స్వీట్లు, పండ్లు అందించారు. ఈ కార్యక్ర మంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు డాక్టర్ ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, కార్యదర్శి సునీల్, జై భారత్ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు బ్రాహ్మణ పల్లె విశ్వధర్మ ఓబులేసు, కార్యవర్గ సభ్యులు మహబూబ్ బాషా, భరత్, షేక్ వలి, సూర్యసేన్, గంగరాజు, శివయ్య, మైత్రేయి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీజీ వర్ధంతి వేడుకలు

### - టిడిపి క్లస్టర్ ఇంచార్జి మహమ్మద్



ప్రజాభూమి, వేంపల్లె

జాతిపిత మహాత్మా గాంధీజీ వర్ధంతి సందర్భంగా స్థానిక పట్టణంలోని చైతన్య స్కూల్ ఏరియాలో టిడిపి టౌన్ క్లస్టర్ ఇంచార్జి మహమ్మద్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి స్మరించుకున్నారు. అనంతరం మహమ్మద్ మాట్లాడుతూ గాంధీజీ బోధించిన సత్యం, అహింస మార్గాలు నేటి సమాజానికి ఎంతో అవసరమని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీజీ చేసిన త్యాగాలు ఎన్నటికీ మరువలేనివని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ గాంధీజీ ఆదర్శాలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాము, ఫయాజ్, బాలవెంకట రెడ్డి, మనోహర్, వెంకట రామిరెడ్డి, ఇస్మాయిల్, తిరుమల్ రెడ్డి, నాగేష్, రాజశేఖర్ రెడ్డి, కరీం, హాజీవలి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలలో లయోలా పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రతిభ



ప్రజాభూమి,పులివెందుల

ఈనెల 28వ తేదీ తిరుపతిలో జరిగిన ఐపీఎసీఎం రాష్ట్రస్థాయి పోటీలలో పులివెందుల లయోలా పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపారని కళాశాల ప్రిన్సిపల్ బ్రిట్టో, వైస్ ప్రిన్సిపల్ ప్రవీణ్ణ పేర్కొన్నారు. శుక్రవారం కళాశాలలో రాష్ట్రస్థాయి ప్రతిభ చూపిన విద్యార్థులకు అభినందన సభ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ క్రీడలలో తమ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో రాణించడం గర్వించదగ్గ విషయమన్నా రు. ఇందులో టేబుల్ డబుల్స్ టెన్నిస్లో సాల్మన్ రాజ్, నాగమణికంఠలు సౌత్ జోన్ మీట్లో అర్హత సాధించారన్నారు. అలాగే లాంగ్జంప్, ట్రిపుల్ జంప్లలో 2వ, 3వ స్థానాలలో ఎస్.ఎం.అజరుద్దీన్, 1500మీటర్ల పరుగు పందెంలో గంగా ప్రణయ్ కుమార్ రెడ్డి 3వ స్థానంలోనూ, లు ప్రతిభ చూపార న్నారు. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ తోపాటు పీడీలు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు



ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలోని ఆర్యవైశ్య అఫీసియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవోపా) ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ 78వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అవోపా అధ్యక్షులు బైరిశెట్టి వెంకట సునీల్ మాట్లాడుతూ శుక్రవారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా వేంపల్లెలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థాన కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించామన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గాంధీజీ స్ఫూర్తితో అహింసా మార్గంలో దేశాన్ని ముందుకు నడిపిద్దామని పిలుపునిచ్చారు. అలాగే గాంధీజీ దేశానికి చేసిన త్యాగాలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో అవోపా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో కూడా రానించాలి






ప్రజాభూమి, సిద్దవటం

విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని మండల ఎస్సై మహమ్మద్ రఫీ తెలిపారు మండలంలోని మాధవరం-1 గ్రామం పార్వతీపురంలో హ్యాపీకిడ్స్ స్కూలు ఆద్వర్యంలో శనివారం స్పోర్ట్స్ మీట్ ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మహమ్మద్ రఫీ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు క్రీడారంగంలో ముందుండాలని నేటి యువత క్రీడల పట్ల ఎంతో ఆసక్తి చూపుతున్నారని హ్యాపీ కిడ్స్ స్కూల్ కరస్పాండెంట్ అనిల్ కుమార్ రెడ్డి విద్యార్థుల నైపుణ్యత వెలికి తీసేందుకు క్రీడలు ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమని తెలిపారు కరస్పాండెంట్ అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో మానసిక దృఢత్వంతో పాటు శారీరిక ఒత్తిడి తగ్గించేందుకు క్రీడలు రెండు రోజులపాటు కొనసాగుతాయని మాధవరం, పార్వతిపురం బంగారుపేట నుండి విద్యార్థులచే స్పోర్ట్స్ మీట్ ర్యాలీ నిర్వహించామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు, జిలాని భాష, కృష్ణయ్య, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్మశాన దారిలో ఉన్న కంపచెట్లు తొలగింపు



ప్రజాభూమి, సిద్దవటం

మండలంలోని మాధవరం 1 గ్రామపంచాయతీ అలీనగర్ నుండి ఈద్గా వద్దకు రోడ్డు నిర్మించమని ఎన్నో సార్లు అడిగిన గత ప్రభుత్వం పట్టించుకోలేదని నేడు కూటమి ప్రభుత్వంలో రాజంపేట నియట్టజక వర్గ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ఆదేశాలతో సాధ్యమవుతున్నదని ఆశిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ నూర్ భాషా దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ నాగూరు వీరభద్రుడు అన్నారు శుక్రవారం వీరభద్రుడు నేతృత్వంలో మాధవరం 1 గ్రామంలోని కూటమి ప్రభుత్వం గ్రామానికి సంబంధించిన శ్మశానం దారిలో కడప చెట్లు తొలగింపు పనులు మొదలుపెట్టారు. త్వరలో ఈ దారిలో సీసీ రోడ్డు నిర్మాణం చేసి ఎన్నో సంవత్సరాల నుండి కార్యాచరణకు నోచుకోని అలీ నగర్ నుంచి మహబూబ్నగర్ ఈద్గా వద్దకు వెళ్లేదారిని వేయించడం పట్ల ముస్లిం మైనారిటీ సోదరులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అవ్వారు రాజారాం, జింకా శ్రీనువాసులు, మామిళ్ళ మురళి, మహబూబ్ బాషా, డాక్టర్ షాహిద్ ఖాన్, మస్తాన్, జిలాని, తాజుద్దీన్, వెంకటేష్ మరియు అలీనగర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో పూర్వపు విద్యార్థులు అన్నప్రసాదాలు వితరణ





ప్రజాభూమి, సిద్దవటం

మండలంలోని భాకరాపేట జిల్లా పరిషత్ హై స్కూల్లో 1991,1992 సంవత్సరంలో చదువు కొన్న, పూర్వపు విద్యార్థులు భాకరాపేట, సిద్ధవటం రహదారి ప్రక్కన ఉన్న పరమాత్మ సేవా ఆశ్రమంలో శుక్రవారం వృద్ధులకు మానవత్వం చాటుకుని అన్న ప్రసాదాలు వితరణ చేశారు ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు నారాయణరెడ్డి మాట్లాడుతూ పూర్వపు విద్యార్థులు వృద్ధుల, పేదల ఆకలి తీర్చేందుకు నిరుపేదలకు అండగా నిలిచి వృద్ధాశ్రమంలోని 60 మందికి పైగా వృద్ధులకు అన్నప్రసాదాలు ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని ఇటువంటి సేవా కార్యక్రమాలు పూర్వపు విద్యార్థులు ప్రతి ఒక్కరూ మానవతా హృదయంతో స్పందించి సేవా కార్యక్రమాలు చేయాలని, పూర్వపు విద్యార్థి మధు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉపాధ్యాయుల పట్ల క్రమశిక్షణతో ఉండి ఎంతో ఉన్నతమైన స్థాయికి ఎదగాలని ఇటువంటి సేవా కార్యక్రమాలు పూర్వపు విద్యార్థులు నిర్వహించి పేదల ఆకలి తీర్చాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పరమాత్మ సేవా ట్రస్ట్ అధినేత మలిశెట్టి వెంకటరమణ పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మా గాంధీ త్యాగాన్ని అందరూ స్మరించుకోవాలి- జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్




ప్రజాభూమి, వేంపల్లె

జాతిపిత మహాత్మా గాంధీ త్యాగాన్ని అందరూ స్మరించుకోవాలని పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ నేత డా.దాసరి రవిశంకర్ అన్నారు శుక్రవారం స్థానిక పట్టణంలోని ఆయన కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ వర్ధంతి ప్రతి సంవత్సరం జనవరి 30న నిర్వహిస్తారని చెప్పారు. సత్యం, అహింస ఆదర్శాలను పాటించే గాంధీతో పాటు స్వాతంత్రం కోసం ప్రాణాలు అర్పించిన వారందరినీ స్మరించుకోవడం మన బాధ్యత అన్నారు. అమరవీరుల దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ అహింస వాదంతో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. బ్రిటిష్ పాలకుల చెరనుండి అఖండ భారతావనికి విముక్తిని కలిగించిన మహాత్మ గాంధీతో పాటు అనేకమంది స్వాతంత్ర సమరయోధులు దేశంలో ఉన్నారని చెప్పారు. మహానేత జాతిపిత మోహన్ చంద్ కరంచంద్ గాంధీ ఆశయాలను కొనసాగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ యువ నాయకులు గోసల ఆంజనేయులు, నాగ మల్లికార్జున, ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డిని కలిసిన వైకాపా సంయుక్త కార్యదర్శి ప్రవీణ్



ప్రజాభూమి,పులివెందుల

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శి ప్రవీణ్ ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి నివాస ప్రాంగణం లో ఎంపీ అవినాష్ రెడ్డిని, పులివెందుల వైకాపా ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డిని శుక్రవారం మర్యా దపూర్వకంగా కలిసి వారిని దుశ్శాలవాలతో, పూలహారాలతో సత్కరించారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర జగన్ 2.0 క్యాలెండర్, డైరీల ను వారికిఅందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కోసం ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలన్నారు.

# ప్రజాభూమి

**తిరుపతి,చిత్తూరు** **8**

శనివారం 31 జనవరి 2025


## మహాత్మునికి ఘన నివాళి



ప్రతిభూమి ప్రతినిధి – కోట

నెల్లూరు జిల్లా కోట మండలం కోటలో స్వాతంత్ర పోరాట యోధులు జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా..కోట మండల తెలుగుదేశం పార్టీ ఘన నివాళి అర్పించింది. ఈ సందర్భంగా..కోట పట్టణంలోని మహాత్ముని విగ్రహానికి పూలమాల వేసి మహాత్మా గాంధీకి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కోట మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాని కార్యదర్శి తిరుమల శెట్టి.కోటేశ్వరరావు, కోట మండల సోషల్ మీడియా అధ్యక్షుడు మీజురు.మధు బాబు, సోషల్ మీడియా ప్రధాని కార్యదర్శి ఏంబేటి.రూపేష్, సోషల్ మీడియా ఉపాధ్యక్షులు పునమల్లి.నీలేష్, సోషల్ మీడియా కార్యదర్శి పంత్రరంగం.చంటి పాల్గొన్నారు...

## జాతిపిత మహాత్మా గాంధీజికి ఎంపీ వేమిరెడ్డి నివాళి



ప్రజాభూమి ప్రతినిధి – నెల్లూరు టౌన్

మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా నెల్లూరు నగరంలోని విపిఆర్ నివాసంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భం గా..ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. సత్యం, అహింసలనే ఆయుధంగా చేసుకుని స్వాతంత్ర్యం సంపాదించిపెట్టిన జాతిపిత మహాత్మా గాంధీ ఆదర్శప్రాయులని అన్నారు. గాంధీజి పోరాటాల స్ఫూర్తిని నేటి యువత ముందుకు తీసుకుపోవాలన్నారు. ఆయన ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. పేదలు, గ్రామీణ ప్రజలు, అణగారిన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా తన జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తి గాంధీజీ అని గుర్తు చేశారు. గాంధీజీ కలలు కన్న సుపరిపాలనను అందించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోందని చెప్పారు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని భావించి గ్రామ స్వరాజ్యం కోసం గాంధీజీ కలలు కన్నారని గ్రామాలలో మౌలిక వసతులు కల్పించి కూటమి ప్రభుత్వం ఆయన కలలను నిజం చేస్తోందన్నారు...

## నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్టులో ప్రతిభ చాటిన శ్రీ చైతన్య విద్యార్థులు



ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి

తిరుపతి జిల్లా తిరుపతి బైరాగి పట్టడలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ఐపీఎల్ బ్రాంచ్ పాఠశాల విద్యార్థులు ప్రతి సంవత్సరం నేషనల్ లెవెల్ లో నిర్వహించే నాలెడ్జ్ అసెస్మెంట్ క్యాట్ టెస్ట్ లో ఈ ఏడాది కూడా అద్భుతమైన ప్రతిభను కనబరుస్తూ విజేతలుగా నిలిచారు. 2025 – 26వ సంవత్సరం నవంబర్ నెలలో జరిగిన క్యాట్ పరీక్షకు లెవెల్ 2లో 153 మంది విద్యార్థులు ఎంపిక కావడం విశేషంగా నిలిచింది. గెలుపొందిన విద్యార్థులలో 27 మంది విద్యార్థులు నగదు బహుమతులు గెలుపొందారు. 80 మందికి మెడల్స్ తో పాటు మెరిట్ సర్టిఫికెట్లు మరో 46 మందికి మెరిట్ సర్టిఫికెట్లు అందాయి. ఈ విజయం పై పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా..పాఠశాల ప్రిన్సిపల్ ధనలక్ష్మి మాట్లాడుతూ.. పాఠశాలలో నిర్వహించే ఇటువంటి పోటీ పరీక్షలు విద్యార్థులు పోటీ తత్వాన్ని పెంపొందించడంతో పాటు జ్ఞాన స్థాయి, ఆలోచన శక్తిని మెరుగుపరుస్తాయని తెలిపారు. ఆత్మవిశ్వాసం తెలివితేటలను పెంచే ఈ తరహా పరీక్షల్లో తమ విద్యార్థులు సాధించిన విజయం పాఠశాలకు గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఏజీఎం సురేష్ మాట్లాడుతూ..క్రమశిక్షణతో కూడిన చదువు ఉపాధ్యాయులకు సరైన మార్గం నిర్దేశం తల్లిదండ్రుల సహకారంతో విద్యార్థులు ఈ స్థాయి విజయాన్ని సాధించారని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ధనలక్ష్మి, డీన్ సురేష్, మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు...

## మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను కలసిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి

### మద్యం అక్రమ కేసులో 226 రోజుల అక్రమ నిర్బంధం నుంచి బయటకు వచ్చిన చెవిరెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి

ఏపీ హైకోర్టు గురువారం బెయిల్ మంజూరు చేయడంతో విడుదలైన చెవిరెడ్డి, తాడేపల్లిలోని వైఎస్ జగన్ నివాసంకు శుక్రవారం ఉదయం చేరుకున్నారు. తన ఇద్దరు కుమారులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డిలతో కలసి జగన్‌ను కలసి సంభాషించారు. ఈ సందర్భంగా..చెవిరెడ్డి మాట్లాడుతూ..నమ్మిన పార్టీ, నమ్ముకున్న నాయకుని కోసం ఎంతకైనా పోరాడుతానని ఎంత కష్టమైనా భరిస్తానని మరోసారి రుజువు చేసుకున్నారు..226 రోజులుగా వారి తండ్రిని జైలులో పెట్టినప్పటికీ ధైర్యంగా పోరాడిన చెవిరెడ్డి కుమారులకు వైఎస్ జగన్ ప్రసంశలు కురిపించారు. రాజకీయ కక్షలతో ప్రభుత్వం ఎంత ఇబ్బంది పెట్టినా పోరాటంతో ముందుకు వెళుతున్న చెవిరెడ్డితో పాటు ఆయన ఇద్దరు కుమారులను వైయస్ జగన్ అభినందించారు. మీ పోరాటం ఊరికే పోదని మనకు మంచి రోజులు వస్తాయని వైయస్ జగన్ వారిని ఓదార్చారు...

## స్వాతంత్ర సమరయోధులు మన జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి నివాళులు- పేట బ్రదర్స్ మిత్ర బృందం

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్



మన భారతదేశ స్వాతంత్రం కోసం ఎన్నో త్యాగాలు, పోరాటాలు చేసి సత్యం, అహింస, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమం, అంటరానితనం, అనేక సిద్ధాంతాల మీద పోరాటం చేసి బ్రిటిష్ పరిపాలన నుంచి విముక్తి చేసి మన భారతదేశ స్వాతంత్రం కోసం ఎంతో కృషి చేసి గొప్ప చరిత్ర కలిగినటువంటి వ్యక్తి మహాత్మా గాంధీ అని ఈ సందర్భంగా నాయకులు తెలుపుతూ..ప్రతి ఒక్కరు కూడా న్యాయ మార్గంలో నడిచే విధంగా కృషి చేయాలని ఈ సందర్భంగా..పేట బ్రదర్స్ మిత్ర బృందం తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పేట.చంద్రశేఖర్, పేట చిరంజీవి, మనీ, ప్రదీప్ కుమార్, నవీన్, హరి, చందు, జానీ, రాజా, భాను, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు...

## ఎఫ్.ఆర్టిఐ నేతలు, మున్సిపల్ కమిషనర్ మరియు ఆర్టీఓతో భేటీ.

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి



ఎఫ్.ఆర్టిఐ జాతీయ అధ్యక్షులు ప్రత్తిపాటి.చంద్రమోహన్, జాతీయ అధ్యక్షులు మట్టా.ప్రసాద్ సూచనల మేరకు జాతీయ సంయుక్త కార్యదర్శి కుప్పాల.అజయ్ ప్రసన్న కుమార్ నేతృత్వంలో దేశ ప్రఖ్యాతి గాంచిన తిరుపతిలో మున్సిపల్ ఆఫీసు కమిషనర్ జెసి.మౌర్యని తిరుపతి రీజియన్ రోడ్స్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ ఆర్టిఓ కె.మురళి క్రిష్ణని ఆర్టిఓ ఆఫీసులో బ్రేక్ ఇన్స్పెక్టర్, ఎస్ఓ ని, తిరుపతి మున్సిపల్ ఆఫీస్ డిప్యూటీ కమిషనర్ ఎన్.అమరయ్యతో సమావేశం అయ్యి సమాచార హక్కు చట్టం, హ్యూమన్ రైట్స్, లోకాయుక్త చట్టములతో కూడిన ఎఫ్ఆర్టిఐ నూతన సంవత్సర క్యాలెండర్ అందించి ప్రజలు అందరికీ పారదర్శకంగా..ఎక్కడా అవినీతి లేకుండా సేవలు అందేలా చూడాలని



అలాగే తమ ఆఫీసుల్లో వర్క్ చేస్తున్న విభాగాల్లోని గవర్నమెంట్ సిబ్బంది అందరికీ దిశానిర్దేశం చేసి పబ్లిక్ కు మంచి సేవలు అందించాలని ప్రజలకు కావలసిన సమాచారాన్ని రాజ్యాంగంలో రూపొందించిన ఆర్టిఐ చట్ట ప్రకారం, నిర్దేశిత గడువులోపల నిజాయితీగా.. బాధ్యతతో అందించాలని ఎఫ్.ఆర్టిఐ నేతల బృందం కోరటం జరిగింది. దానికి వారు సామాన్య ప్రజలకు కూడా ఆర్టిఐ యాక్ట్ ప్రకారం ప్రజలు ఎవ్వరు అడిగినా డైరెక్ట్ గా గానీ లేదా రిజిస్టర్ పోస్ట్ ద్వారా కానీ తప్పకుండా గడువు లోపల ఇస్తామని అవినీతికి తావు లేకుండా చూస్తామని తెలిపారు. స్వచ్ఛందంగా రాష్ట్ర వ్యాప్తంగా.. మీటింగ్ ల ద్వారా మరియు వివిధ మాధ్యమాల ద్వారా ఆంధ్రా, తెలంగాణ మరియు వివిధ రాష్ట్రాల్లో ప్రజలకు,నిజాయితీగా.. గవర్నమెంట్ కు అనుబంధంగా ఆర్టిఐ చట్టం మీద అవేర్నెస్ కల్పిస్తున్న విధానం అభినంద నీయంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా..తిరుపతి జిల్లాలో వివిధ కమిటీల ఎఫ్.ఆర్టిఐ నేతల బృందం, అధికారులను భారత రాజ్యాంగశీలోని సహ.చట్టం నియమానుసారం తమ ఆఫీసుల్లో డిస్ప్లేబోర్డుల ద్వారా..సహ.చట్టం పౌర సమాచార అధికారి, ఫస్ట్ అప్పీలేట్ అధికారుల పేర్లు, ఫోన్ నంబర్స్, ఆఫీసు అడ్రస్ వివరాలను కూడా ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంచాలని నిరక్షరాసులకు కూడా ఆర్టిఐ యాక్ట్ ద్వారా కావలసిన సమాచారం ఎలా అప్లై చేయాలో అనే విషయాల్లో కూడా సంబంధిత ఆఫీసు సిబ్బంది, సామాన్య ప్రజలకు సూచనలు చేయటంలో హెల్ప్ చేయాలని కోరారు. దానికి వారి ఆఫీసు సిబ్బంది తప్పకుండా సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ కమిటీ నేత అజయ్ ప్రసన్న కుమార్ తో పాటు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ కరాటే డిసిఎస్ రాయల్, రాష్ట్ర ఎంప్లాయ్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.సుధాకర్ యాదవ్, తిరుపతి జిల్లా మహిళా ఇంచార్జి అధ్యక్షురాలు వి.జయ లక్ష్మి, తిరుపతి పట్టణ కమిటీ అధ్యక్షులు జి.వేణు గోపాల్, తదితరులు పాల్గొన్నారు...

## మాజీ గ్రామ సర్పంచ్ దశరథన్ నుంచి నగదు లాక్కెళ్ళిన దుండగులు -నాలుగు లక్షల 60 వేల రూపాయలతో ఉడాయింపు

ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు



సాగు చేసిన పంట చేతికందే వరకూ రైతు వేయి కళ్ళతో ఎదురు చూస్తుంటారు. పైగా ప్రకృతి వైపరీత్యాల నుంచి పంటలను కాపాడుకోవడానికి రైతు శ్రమ చెప్పలేనిది. చేతికొచ్చిన పంట దిగుబడులు వ్యాపారస్తులకు అమ్మేసి తన బ్యాంకు ఖాతాలో నగదు జమ అయినట్టు సమాచారం అందుకున్న రైతు కళ్ళల్లో ఆనంద భాష్పాలు వెలువడ్డాయి. ఊహించని విధంగా అ ఆనందభాష్పాలు రైతు బ్యాంకులో నగదు డ్రా చేసిన క్షణాల్లోనే ఆవిరైపోయి. ఆ రైతు కళ్ళల్లో కన్నీరు ధారావాహికగా వెలువడ్డ సంఘటన సత్యవేడు పట్టణంలో చోటు చేసుకుంది. తిరుపతి జిల్లా సత్యవేడు మండలం కాదర్వేడు గ్రామం మాజీ సర్పంచ్ దశరథన్ నుంచి 4,60,000 రూపాయల నగదు బ్యాగును కొందరు గుర్తు తెలియని దుండగులు లాక్కొని వెళ్లారు. తన పంట పొలంలో వచ్చిన వరి ధాన్యాలను ఇటీవల మాజీ సర్పంచ్ దశరథన్ వ్యాపారస్తులుకు అమ్మేశారు. ఇందుకు సంబంధించి వ్యాపారస్తులు దశరథన్ స్టేట్ బ్యాంకు అకౌంట్ కు నగదు జమ చేశారు. ఈ నేపథ్యంలో దశరథన్ ద్విచక్ర వాహనం పై స్టేట్ బ్యాంకు చేరుకుని బ్యాంకు ఖాతా నుంచి నాలుగు లక్షల అరవై వేల రూపాయలు డ్రా చేసుకొని బ్యాగులో ఉంచారు. బ్యాగతో పాటు స్టేట్ బ్యాంకు వెలుపలకు వచ్చి ద్విచక్ర వాహనం పెట్రోల్ ట్యాంక్ పై నగదు బ్యాగు పెట్టి వాహనాన్ని నడుపుకుంటూ గాంధీ విగ్రహం వద్దకు చేరుకొని అక్కడ రోడ్డు పక్కగా వాహనం అపారు. అదే సమయంలో బ్యాంకు నుంచే ద్విచక్ర వాహనం పై దశరథన్ ను అనుసరిస్తూ వచ్చిన ఇద్దరు దుండగులు నగదు బ్యాగును తస్కరించి ఉడాయించారు. దీంతో బాధితుడు దశరథన్ కుప్పకూలాడు. ఏకంగా నాలుగు లక్షల అరవై వేల రూపాయలు దుండగులు తస్కరించడం పై కన్నీరు మున్నీరయ్యారు. సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై సాయినాథ్ చౌదరి వెంటనే స్పందించి స్టేట్ బ్యాంకు వద్దకు చేరుకుని అక్కడ సిసి కెమెరాల పుటేజిని పరిశీలించడంతో పాటు బ్యాంక్ అధికారుల నుంచి పుటేజిని సేకరించారు. అనంతరం సంఘటన జరిగిన గాంధీ విగ్రహం చేరుకుని స్థానికులను విచారించారు. బాధితుడు దశరథన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్టు ఈ సందర్భంగా ఎస్సై సాయినాథ్ చౌదరి చెప్పారు. త్వరలోనే నగదు లాక్కెళ్ళిన దుండగులను గుర్తించి అదుపులోకి తీసుకుంటామన్నారు.

**బ్యాంకులో నగదు చెల్లింపు, తీసుకెళ్లేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి-ఎస్సై సాయినాథ్ చౌదరి**

ఖాతాదారులు ఎవరైనా సరే పెద్ద మొత్తంలో నగదును బ్యాంకులో జమ చేయాలన్న లేదంటే బ్యాంకు నుంచి నగదును డ్రా చేసుకొని తీసుకొనిపోవాలన్న అప్రమత్తంగా వ్యవహరించాలని స్థానిక ఎస్ఐ సాయినాథ్ చౌదరి సూచించారు. అధిక మొత్తంలో నగదు తీసుకెళ్లేటప్పుడు గోప్యత పాటించడంతో పాటు మరొకరుని తోడుగా తీసుకెళ్లాలని ఆయన చెప్పారు. పైగా అధిక మొత్తంలో నగదు చేతిలో పెట్టుకొని పట్టణంలో చక్కర్లు కొట్టడం తగదన్నారు. ఈ విషయంలో ప్రజలు వ్యక్తిగతంగా నగదుకు సంబంధించి తగు జాగ్రత్తలు పాటించాలన్నారు...

## పారదర్శకతతోనే భూసమస్యలకు శాశ్వత పరిష్కారం

### -రెవిన్యూ క్లినిక్‌ల ప్రారంభంలో ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ స్పష్టం



ప్రజాభూమి ప్రతినిధి– వెంకటగిరి టౌన్

ప్రజలు ఏళ్ల తరబడి ఎదుర్కొంటున్న భూ సంబంధిత సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రెవిన్యూ క్లినిక్‌లను పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహిస్తున్నట్లు వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. సమస్యల పరిష్కారంలో ఆలస్యం, అవినీతి, అనవసర తిరుగుడుకు ఇక అవకాశం ఉండదని ఆయన స్పష్టం చేశారు.




శుక్రవారం వెంకటగిరి పట్టణంలోని పింజల వీరయ్య కళ్యాణ మండపంలో నిర్వహించిన రెవిన్యూ క్లినిక్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... భూముల పట్టాలు, వారసత్వ హక్కులు, సర్వే సమస్యలు, రికార్డుల సవరణ వంటి అంశాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వాటన్నింటినీ ఒకే వేదికపై, అధికారుల సమక్షంలో పరిష్కరించడమే రెవిన్యూ క్లినిక్‌ల ఉద్దేశమన్నారు. ప్రజలకు సులభమైన సేవలు ఇప్పటి వరకు భూ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేదని, రెవిన్యూ క్లినిక్‌లతో ఆ పరిస్థితికి తెరపడుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. సమస్య వచ్చిన రోజే పరిష్కారం చూపే దిశగా అధికారులు పని చేయాలన్నారు. అవినీతికి తావులేకుండా చర్యలు ప్రజల భూములు, హక్కులతో ముడిపడిన అంశాల్లో ఎలాంటి అవినీతి, నిర్లక్ష్యానికి చోటు లేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రతి దరఖాస్తును పరిశీలించి నిబంధనల ప్రకారం నిర్ణయం తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. రెవిన్యూ వ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరగాలంటే పారదర్శకతే మూలమని ఆయన వ్యాఖ్యానించారు.అవకాశాన్ని వినియోగించుకోవాలి, మండల ప్రజలు ఈ రెవిన్యూ క్లినిక్‌లను పూర్తిగా వినియోగించుకుని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్రజల అవసరాలే ప్రభుత్వానికి ప్రాధాన్యమని, ప్రజాసేవే లక్ష్యంగా ఈ కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ గోవిందు రావు , శ్రీకాళహస్తి ఆర్టీవో భానుప్రకాష్ రెడ్డి గారు, డి డి ఓ సుష్మిత రెడ్డి, సర్వే ఏడి అరుణ్ కుమార్, సర్వే డిప్యూటీ డైరెక్టర్ రాఘవయ్య గార్లు, వెంకటగిరి బాలయపల్లి, డక్కిలి మండల ఎమ్మార్వో లు, రెవిన్యూ అధికారులు, మండలాల ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ఎంజీఎం స్కూల్లో రహదారి భద్రత మహోత్సవాలు ప్రోగ్రాం

### -మోటార్ వాహన తనిఖీ అధికారి దామోదర్ నాయుడు



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్



ఎంజీఎం డైరెక్టర్ గుడ్లూరు మయూర్ ఆధ్వర్యంలో..రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా శ్రీకాళహస్తి నందు గల ఎంజీఎం స్కూల్ నందు విద్యార్థులకు రహదారి భద్రత పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి మోటార్ వాహన తనిఖీ అధికారి దామోదర్ నాయుడు మాట్లాడుతూ..రహదారి భద్రత పై, రహదారి నియమ నిబంధనల పై విద్యార్థి దశ నుండే అవగాహన అవసరమని తెలిపారు. రహదారి పై ప్రయాణించే ప్రతి ఒక్కరూ నియమ నిబంధనలు పాటించినప్పుడే ప్రమాదాలు నివారించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. మీరు మీ తల్లిదండ్రులతోపాటు వాహనాలలో ప్రయాణించేటప్పుడు మోటార్ సైకిల్ పై ప్రయాణించినప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కారులో వెళుతున్నప్పుడు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని తెలిపారు. పాఠశాలకు మోటార్ సైకిల్ మీద ప్రయాణించే విద్యార్థులు వారి తల్లిదండ్రులు హెల్మెట్ ధరించిన తర్వాత మాత్రమే ప్రయాణించాలని విద్యార్థులు రహదారి పై వెళ్తున్నప్పుడు ఎడమవైపున వెళ్లాలని రహదారి పై ఎలాంటి ఆటలు ఆడరాదని అలా ఆడుతున్నప్పుడు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని తెలియజేశారు. 18 సంవత్సరాలు నిండకుండా ఎవరూ వాహనాలు నడపరాదని అలా నడిపినచో చట్ట ప్రకారం నడిపిన వారు, వాహన యజమాని బాధ్యులవుతారని తెలిపారు. పాఠశాలకు వచ్చినప్పుడు ఆటోలో ప్రయాణించే విద్యార్థులు పరిమితికి మించి ఆటోలో ప్రయాణించడం ప్రమాదకరమని అలా ఉన్నప్పుడు మీ తల్లిదండ్రులతో మాట్లాడి వేరే ఆటో ఏర్పాటు చేసుకోవాల్సిందిగా తెలిపారు. రహదారి భద్రత పై జరిగిన వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంజీఎం డైరెక్టర్ డా. మయూర్ మాట్లాడుతూ..రహదారి నియమ నిబంధనలు చిన్నప్పటి నుండి అలవాటు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్, టీచర్లు తదితరులు పాల్గొన్నారు...

## ఎర్రచందనం స్మగ్గరుకు ఐదేళ్ల జైలు శిక్ష - రూ.6లక్షల రూపాయలు జరిమానా..

### తీర్పు వెల్లడించిన ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి



ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి

తిరుపతి జిల్లా తిరుపతిలోని శేషాచలం అడవుల్లో ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ..పట్టుబడిన స్మగ్గరుకు ఐదేళ్ల జైలు శిక్ష, రూ. 6లక్షలు రూపాయలు జరిమానా విధిస్తూ ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి నరసింహమూర్తి శుక్రవారం తీర్పు నిచ్చారు. ఆంధ్రప్రదేశ్ శేషాచలం రిజర్వు అటవీ ప్రాంతంలో జరుగుతున్న ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టే లక్ష్యంతో ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక దళం కఠిన చర్యలు అమలు చేస్తోంది. ఆర్ఎస్ఎఎస్టీఎఫ్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు రూపొందించిన ప్రత్యేక కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్సు ఎస్పీ పి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎఎస్పీ జె.కులశేఖర్ పర్యవేక్షణలో గతంలో నమోదయ్యి, కోర్టులో విచారణ దశలో ఉన్న కేసుల గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అలుగూరి అమర నారాయణ ద్వారా పగడ్బందీగా.. సాక్ష్యాధారాలను నిరూపించి ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా ప్రణాళికలు రూపొందించారు. ఇందులో భాగంగా క్రైమ్ నెంబరు 57/2017 కేసులో ఈ ముద్దాయి తిరుపతి జిల్లా పెరుమాల్ల పల్లి బీట్, టీఎన్ పాళెం సెక్షన్ అటవీ పరిధిలో అరెస్టయ్యాడు. ఈ వ్యక్తి తమిళనాడు, తిరువన్నామలై జిల్లా కు చెందిన ఎం.రామకృష్ణ , కాగా ఇతని నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి ఈ స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్షతో పాటు రూ. 6లక్షల రూపాయలు జరిమానా విధిస్తూ.. తీర్పునిచ్చారు. తదుపరి కోర్టు ఆదేశాలు మేరకు అతనిని నెల్లూరు సెంట్రల్ జైలులో అప్పగించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ లోని శేషాచలం రిజర్వు ఫారెస్టులోని అతి విలువైన సహజ సంపద ఎర్రచందనం చెట్లను నరికి అక్రమ రవాణా చేయడం, అడవిలోకి అక్రమంగా ప్రవేశించే నేరస్తులకు ఇది ఒక హెచ్చరికగా పరిగణించబడుతుందని టాస్క్ ఫోర్సు ఎస్పీ పి.శ్రీనివాస్ తెలిపారు. ముద్దాయిలకు శిక్షలు పడేలా సహకరిస్తున్న కోర్టు సిబ్బందిని ఆయన అభినందించారు...

ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 9
శనివారం 31 జనవరి 2025

# కుష్టు వ్యాధి ప్రాణాంతకం కాదు చికిత్సతో నివారణ సాధ్యం

## కుష్టు వ్యాధి నయం చేయవచ్చు అసలు సమస్య వ్యాధిపట్ల వివక్ష -స్విమ్స్ డీన్ డా.అలోక్ సచన్

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి




శ్రీవేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ స్విమ్స్ దెర్మటాలజి విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ కుష్టు వ్యాధి దినోత్సవం పై అవగాహన కార్యక్రమాన్ని శ్రీపద్మావతి మెడికల్ కళాశాల హాస్పిటల్, దెర్మటాలజి విభాగం, నందు నిర్వహించినట్లు మెడికల్ సూపరింటెండెంట్ డా.రామ్ తెలియజేశారు. స్విమ్స్ డీన్ మరియు ఎండోక్రైనాలజీ విభాగాధిపతి డాక్టర్ అలోక్ సచన్, దెర్మటాలజీ విభాగాధిపతి డా.సురేఖ, కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డా.నాగరాజ్, ఆర్.ఎం.ఓ. డా.కోటి రెడ్డి, జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డీన్ మరియు ఎండోక్రైనాలజీ విభాగాధిపతి డాక్టర్ అలోక్ సచన్ మాట్లాడుతూ..ప్రాథమిక దశలోనే గుర్తించి తగిన చికిత్స తీసుకుంటే కుష్టు వ్యాధి నివారణ సాధ్యమేనని అన్నారు. సమాజంలో కుష్టు నిర్మూలనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చర్యలు చేపడుతున్నాయన్నారు.



కుష్టు వ్యాధిగ్రస్థుల పట్ల వివక్ష చూపడం అమానవీయమని ఆయన పేర్కొన్నారు. కుష్టు వ్యాధి ఒక సాధారణ జబ్బు, సామాజిక వివక్ష కాదు. వ్యాధిని నిర్మూలిద్దాం, మానవత్వాన్ని చాటుకుందామని పిలుపు నిచ్చారు. కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ నాగరాజ్ మాట్లాడుతూ..చర్మం పై రంగు మారిన మచ్చలు, కళ్లు, కాళ్లు, చేతులు అంగవైకల్యం కలిగి ఉండడం, అరచేతులు, అరికాళ్లలో పుండ్లు కుష్టు లక్షణాలుగా చెప్పారు. ఈ వ్యాధి తుమ్మినా, దగ్గినా తుంపర్ల ద్వారా మరియు దీర్ఘకాలికంగా వ్యాధి సోకిన వారి చర్మంతో సంబంధం ద్వారా వ్యాప్తి చెందుతుందని చెప్పారు. కుష్టు నొప్పి లేని వ్యాధి కావడంతో రోగులను గుర్తించిన వెంటనే చికిత్స అందించి అంగవైకల్యాన్ని అరికట్టవచ్చునని లెప్రసీ మందులతో పూర్తిగా నయమవుతుందనీ ప్రాథమిక దశలో చికిత్స చేసుకుంటే వీటిని పూర్తిగా నయం చేసుకోవచ్చని తెలియజేశారు. డెర్మటాలజీ విభాగాధిపతి డా.సురేఖ మాట్లాడుతూ..కుష్టు వ్యాధిని నయం చేయగలదు, నిజమైన సవాలు కళంకం ఈ సంవత్సరం అనే థీమ్‌తో నిర్వహించుకొంటామని తెలిపారు. కుష్టు రోగులను దూరం పెట్టకండి, వారిని ప్రేమతో ఆదరించండం ద్వారా త్వరగా వ్యాధి నయం అవుతుందన్నారు. వారి పట్ల వివక్షను తొలగించి వారిని ఆదరించాలని సూచించారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం చివరి ఆదివారం మన భారతదేశంలో జనవరి 30వ తేది మహ్మాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా కుష్టు వ్యాధి దినోత్సవాన్ని నిర్వహించుకోంటామని తెలియజేశారు. కార్య క్రమం డైరెక్టర్ డా.ఆర్.వి కుమార్ ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగింది. కమ్యూనిటీ మెడిసిన్ అసోసియేట్ ప్రొఫెసర్ డా.చంద్రశేఖర్, మెడిసిన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.రమ, దెర్మటాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.హీరా, కుష్టు వ్యాధి ప్రారంభ దశలో వున్నప్పుడు లక్షణాలను కనుగొనుట వైకల్యం, చికిత్స విధానాలు మరియు తీసుకోవాల్సిన జాగ్రత్తలను, నివారణలను పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ప్రజలకు కుష్టు వ్యాధి గురించిన వివరాలు కలిగిన కరపత్రాలను అందజేసారు. ఈ కార్యక్రమంలో దెర్మాటాలజీ, మెడిసిన్, కమ్యూనిటీ మెడిసిన్ విభాగాల వైద్యులు, సిబ్బంది, పేషంట్లు, సహాయకులు పాల్గొన్నారు...




# రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

## - అవకతవకలకు తావులేకుండా, ప్రజలకు పారదర్శక సేవలు అందించాలి" -- జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్

ప్రజాభూమి ప్రతినిధి – రేణిగుంట :



ఇటీవల రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పై వచ్చిన అవినీతి ఆరోపణలు మరియు వివాదాల నేపథ్యంలో, గౌరవనీయులైన జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ ఈ రోజు ఉదయం కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ, సేవల వేగం, ప్రజలకు అందుతున్న సౌకర్యాలపై కలెక్టర్ ఆరా తీసి వివరాలు తెలుసుకున్నారు. చాలా మంది సేవలపై సంతృప్తి వ్యక్తం చేసినప్పటికీ, మార్కెట్ విలువ ధ్రువపత్రాలు, భార రహిత ధ్రువపత్రాలు, జారీ విషయంలో ఆలస్యాలు ఉన్నట్లు కొన్ని ఫిర్యాదులు అందాయి. దీనిపై స్పందించిన జిల్లా



కలెక్టర్ గారు సబ్ రిజిస్ట్రార్ మరియు సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సేవల అందజేతను వేగవంతం చేయాలి. పత్రాల ప్రాసెసింగ్ ఆలస్యం కాకుండా చూడాలి. సాధ్యమైనంతవరకు రిజిస్టర్ చేసిన పత్రాలను అదే రోజున ప్రజలకు తిరిగి అందించాలి. సేవల అందజేతలో ఏవైనా సాంకేతిక లోపాలు లేదా సిస్టమ్ సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని, ప్రజలకు అవినీతి రహిత, పారదర్శక, నిరంతరాయ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో అత్యధిక ఆదాయం సమకూర్చే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రేణిగుంట ఎస్ ఆర్ ఓ ఒకటని పేర్కొన్నారు. గత కొంతకాలంగా ఈ కార్యాలయంపై వచ్చిన ఫిర్యాదులను ప్రభుత్వం అత్యంత సీరియస్‌గా పరిగణించి, అవసరమైన ప్రక్షాళన చర్యలు చేపట్టిందని తెలిపారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన సిబ్బందిపై సస్పెన్షన్ చర్యలు కూడా తీసుకున్నట్టు వెల్లడించారు. ప్రభుత్వం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, పత్రాలను సకాలంలో స్వీకరించి వేగవంతంగా ప్రాసెస్ చేసే విధంగా స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసినట్టు ఆయన తెలిపారు. ఆ ఆదేశాల అమలులో భాగంగానే ఈ ఆకస్మిక తనిఖీ నిర్వహించామని చెప్పారు. భవిష్యత్తులో ఇలాంటి ఫిర్యాదులు పునరావృతం కాకుండా, ప్రజలకు అనుకూలమైన, సులభతరమైన విధానాలతో మెరుగైన సదుపాయాలు మరియు మంచి వాతావరణంలో సేవలు అందించాలన్నారు. అందుకు తగిన చర్యలు తీసుకోవాలని కార్యాలయ సిబ్బందికి కలెక్టర్ గారు సూచించారు. రేణిగుంట ఎస్ ఆర్ ఓ రాష్ట్రంలో అగ్రశ్రేణి ఆదాయం సమకూర్చే కార్యాలయం కావడంతో, ప్రజలకు మరింత సౌకర్యవంతంగా ఉండే విధంగా విశాలమైన మరియు అనుకూలమైన భవనం కోసం పరిశీలన చేయాలని కూడా సూచించారు. తనిఖీ సందర్భంగా కార్యాలయ గదిలో అనధికార వ్యక్తుల ఉనికిని గమనించిన కలెక్టర్, ఈ విధమైన చర్యలు కొనసాగితే తీవ్రమైన పరిణామాలు ఉంటాయని సబ్ రిజిస్ట్రార్‌ను హెచ్చరించారు. కార్యాలయ పరిధిలో కేవలం అధికారిక సిబ్బందికే అనుమతి ఉండేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు సమర్థవంతమైన, పారదర్శక, అవినీతి రహిత మరియు ప్రజాహిత సేవలు అందించడం జిల్లా పరిపాలన యొక్క ప్రధాన కర్తవ్యమని జిల్లా యంత్రాంగం పునరుద్ఘాటించింది. ఈ కార్యక్రమంలో జిల్లా రిజిస్ట్రార్ శ్రీరామ్ కుమార్ పాల్గొన్నారు.

# పాత్రికేయుల కోరకు ఆలయ తరుపున సౌకర్యాల పై ఎమ్మెల్యేకి వినతిపత్రం

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్



మహాశివరాత్రి ఉత్సవాలు సందర్భంగా పాత్రికేయుల కోరకు ఆలయ తరుపున కల్పించవలసిని సౌకర్యాల పై ఎమ్మెల్యేకి, ఆలయ కార్యనిర్వహణాధికారి, ప్రెస్ క్లబ్ కమిటీ తరపున వినతిపత్రం అందించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా పత్రికలకు ఛానల్స్ కు ఎటువంటి షరతులు లేకుండా విరివిగా దేవస్థానం తరపున ప్రకటనలు ఇచ్చేలా



ఎమ్మెల్యే బొజ్జల. వెంకట సుధీర్ రెడ్డి దృష్టికి ప్రెస్ క్లబ్ కమిటీ క్లుప్తంగా వివరించారు. ఎమ్మెల్యే స్పందించి పాత్రికేయుల సమస్యలను పరిష్కరించేల ఇ.ఓ కి ఫోన్ ద్వారా తగు సూచనలు ఇచ్చారు. ఎమ్మెల్యే సూచనల మేరకు నేడు ఆలయ ఇ.ఓ ని వారి ఆఫీసు నందు మర్యాద పూర్వకంగా ప్రెస్ క్లబ్ కమిటీ కలిసి వినతిపత్రం అందించారు. ఆలయ చైర్మన్ కొట్టే.సాయి ప్రసాద్ ను కుడా మర్యాద పూర్వకంగా కలసి పాత్రికేయుల సమస్యలు పరిష్కారానికి మీ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. మహా శివరాత్రి సందర్భంగా ఎలక్ట్రానిక్ మీడియా వారికి అనుకూలంగా ఉండేలా మీడియా పాయింట్ ఏర్పాటు చెయ్యాలి అని కోరారు. మహాశివరాత్రి సందర్భంగా పత్రికలకు, ఛానల్స్ కు ప్రకటనలు పెంచి ఇవ్వాలి అని కోరారు. మహా శివరాత్రి సందర్భంగా చిన్న పత్రికలకు ఎటువంటి షరతులు లేకుండా ప్రకటనలు ఇవ్వాలి అని కోరారు. మహాశివరాత్రి సందర్భంగా పాత్రికేయుల కుటుంబ సభ్యులకు దర్శనం కల్పించాలని కోరారు. మహా శివరాత్రి సందర్భంగా పాత్రికేయులకు దేవస్థానం తరపున సకాలంలో పాసులు ఇచ్చేలా చూడాలని కోరారు. పై వాటి అన్నింటికి ఆలయ కార్యనిర్వహణాధికారి టి.బాపి రెడ్డి సానుకూలంగా స్పందించి తగు న్యాయం చెయ్యడం జరుగుతుంది అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

# ప్రపంచ కుష్టు వ్యాధి దినోత్సవం

ప్రజాభూమి ప్రతినిధి – ఏర్పేడు



తిరుపతి జిల్లా ఏర్పేడు మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించబడింది. కుష్టు వ్యాధి పై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, వ్యాధి పట్ల ఉన్న అపోహలను తొలగించడం, ఈ ర్యాలీ యొక్క ప్రధాన లక్ష్యం. ఈ కార్యక్రమాన్ని డేవిడ్ అండ్ లోయిస్ రీస్ హాస్పిటల్ డైరెక్టర్ ఎమ్రిస్ ఐ.రీస్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీలో హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్ డా.కె. స్వాతి, మెర్సీ క్లినిక్ వైద్య సిబ్బంది మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. జెడ్పీ హై స్కూల్, ఏర్పేడు ప్రధానోపాధ్యాయురాలు మునిలక్ష్మి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు. ఈ ర్యాలీ ఏర్పేడు మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా సాగింది. ఈ సందర్భంగా కుష్టు వ్యాధి పూర్తిగా నయం అయ్యే వ్యాధి అని సమయానికి చికిత్స తీసుకుంటే ఎలాంటి ఇబ్బందులు ఉండవని ప్రజలకు వివరించారు. కుష్టు వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపకుండా మానవత్వంతో వ్యవహరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు...

# నేషనల్ హైవే రోడ్డు పనులను పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు

ప్రజాభూమి ప్రతినిధి – ఏర్పేడు, ఐఐటీ



తిరుపతి జిల్లా ఏర్పేడు ఐఐటీ సమీపంలోని నేషనల్ హైవే పనులను రోడ్డు పనులను ఏర్పేడు తాసిల్దార్ భార్గవి ఎన్ హెచ్ అధికారులతో పరిశీలిస్తూ..ఎన్ హెచ్ – 565లోని ఎల్.సీ నంబర్ 36 ఆర్వోబి స్థలాన్ని సందర్శించి పనులలో పురోగతి ఉండాలన్నారు. రెండు స్పాన్లతో కూడిన రైల్వే భాగం మాత్రమే పెండింగ్‌లో ఉందని త్వరితగతిన ఒక వైపు ట్రాఫిక్ పనులను ప్రారంభించాలని నేషనల్ హైవే అధికారులకు మరియు కాంట్రాక్టర్‌కు కలెక్టర్ సూచించారు...



# కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర స్థాయి సమావేశమునకు హాజరైన తిరుపతి జిల్లా కాంగ్రెస్ నేతలు

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్



విజయవాడ ఆంధ్ర రత్న భవనం నందు పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి అధ్యక్షతన జరిగినటు వంటి రాష్ట్ర స్థాయి కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశము నకు తిరుపతి జిల్లా డిసిసి అధ్యక్షులు బాలగురవం



బాబు ఆధ్వర్యంలో పాల్గొన్న తిరుపతి జిల్లా కాంగ్రెస్ శ్రేణులు. వైస్ షర్మిలా రెడ్డి మాట్లాడుతూ.. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నీరుగారుస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్నటువంటి కొత్త పథకంవీబీ రామ్ జీ పథకం వల్ల నిరుపేదలకు తీరని అన్యాయం జరుగు తుందని రాబోవు రోజుల్లో ఆ పథకం పై నిరసన తెలుపుతూ జిల్లాల పర్యటన కార్యక్రమంతో ప్రజలకు చేరువై ఉపాధి హామీ పథకం యొక్క విశిష్టతను తెలియజేసి ఈ ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న ద్రోహాన్ని కాంగ్రెస్ పార్టీ తరఫున తెలియజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి తమటం.వెంకట నరసింహులు, శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా.దామోదరం రెడ్డి, సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త బల్ల.హరి, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు జ్యోతిశ్వర్ నాయక్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సీతారామ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శివశంకర్, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, రేణిగుంట మండల అధ్యక్షులు రాహుల్ తదితరులు పాల్గొన్నారు...

# తుకాకుల హనుమంత రెడ్డి మృతికి తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి నివాళులు

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి



పెరుమాళ్ళపల్లి మాజీ సర్పంచ్ మరియు తిరుపతి టౌన్ క్లబ్ లైఫ్ టైమ్ మెంబర్ తుకాకుల హనుమంత రెడ్డి మృతి చెందడం జరిగింది. తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో



మెంబర్ మరియు తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్.దివాకర్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. హనుమంత రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడు వారి కుటుంబానికి ధైర్యాన్ని ప్రసాదించాలని ఆయన ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బందువులు, నాయకులు మరియు ప్రముఖులు పాల్గొన్నారు...

# ఉత్తమ పోలీసు అధికారి దొరకడం మన అందరికి అదృష్టం

ప్రజాభూమి ప్రతినిధి – కోట



ముక్కు రాధాకృష్ణ గౌడ్ ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ముక్కు.రాధాకృష్ణ గౌడ్ జిల్లా నెల్లూరు జిల్లా కోట పట్టణంలో పర్యటించి కోట పోలీస్ స్టేషనులో సర్కిల్ ఇన్స్పెక్టర్ ని కలిసి ఘనంగా సన్మానించడం జరిగింది. గూడూరు డివిజన్ లోనీ రూరల్ సర్కిల్ పరిధిలో సిఐ కిషోర్ బాబు ఆధ్వర్యంలో ఫ్రెండ్లీ పోలిసింగ్ సేవలు నిర్వచడమే కాకుండా రౌడీలను ఉక్కుపాదంతో అణిచి వేయడం జూలాయిలు ఈవ్ టీజర్ లకు తనదైన తరహాలో తగు బుద్ధి చెపుతూ..సమాజం పట్ల బాధ్యతా యుతంగా నడుచుకునేవిధంగా పాటు పడుతున్నారు అని అభినందించారు. విధ్యార్దిని విద్యార్థులలో యవతలో సమాజం పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించడం నైతిక విలువలు దేశభక్తి జాతీయ భావాలు పెంపొందించే విధంగా పలు కార్యక్రమాలు పోత్సహిస్తున్నారు. అని అలాంటి పోలీసు అధికారి దొరకడం ఈ ప్రాంత ప్రజల అదృష్టంగా భావించాలాని అన్నారు. అయన పర్యావేక్షణలో మాధక ద్రవ్యాల నిరోదం మహిలల పై వేదింపులు అకృత్యాలు అడ్డుకోవడంతో పాటు మహిళా సంరక్షణకు పాటుపడడం చాలా సంతోషం అన్నారు. దోషుల పట్ల కఠినంగా వ్యవహరించడం, నిర్దోషుల పట్ల ఆధారాభిమానాలు చూపడం ఆయన ఇన్విస్టిగేషన్ ల దిన చర్యల బాగంగా నిత్యకృత్య మయ్యాయి అన్నారు. కావున అన్ని వర్గాల ప్రజలు ఇలాంటి మంచి అధికారులతో కూడిన పోలీసు సేవలు సద్వినియోగం చేసుకొవాలని కోరారు. ప్రతి ఒక్కరు

# కుటుంబ సమగ్ర సమాచార సర్వే వేగవంతం చేయండి -డిప్యూటీ ఎంపీడీవో తేజోవతి

ప్రజాభూమి ప్రతినిధి, రామచంద్రపురం



రామచంద్రాపురం మండలం అన్ని పంచాయతీల్లో జరిగే కుటుంబ సమగ్ర సమాచార సర్వే వేగవంతంగా చేయాలని మండల డిప్యూటీ ఎంపీడీవో తేజోవతి అన్నారు. శుక్రవారం మండలంలోని సికేపల్లి పంచాయితీ లో చిట్టతూరు కాలేపల్లి గ్రామం నందు జరుగుతున్న (యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను) కుటుంబ సమగ్ర సమాచారం సర్వేలను ఆమె పర్వేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ వారి వారి కుటుంబ సభ్యుల వివరాలను సచివాల సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులకు తెలియపరచి సర్వే త్వరితగతిన చేయడానికి సహకరించాలన్నారు. సర్వే చేస్తున్న సిబ్బంది ప్రతి ఒక్కరి ఆధార్ ఐడిని ఉన్నంగా పరిశీలించి కుటుంబ సర్వే చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సికె పల్లి పంచాయతీ కార్యదర్శి పి శిరీష, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీనివాసపురం పంచాయతీలో అభివృద్ధి పనులకు శ్రీకారం

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి



తిరుపతి జిల్లా తిరుపతి రూరల్ మండలం శ్రీనివాసపురం పంచాయతీలో అభివృద్ధి పనులకు



శ్రీకారు చుట్టిన ఎమ్మెల్యే పులివర్తి నాని. తనపల్లి జంక్షన్ నుండి మామిడికాయల మండీ వరకు ప్రారంభంకానున్న డబుల్ రోడ్డు పనులు. జిల్లా, మండల స్థాయి, పంచాయతీ అధికారులతో కూటమి ప్రభుత్వం నాయకులతో కలసి రోడ్డును ఎమ్మెల్యే పులివర్తి నాని పరిశీలించారు. అత్యం త రద్దీ ప్రాంతంగా ఉండడంతో ప్రజలకు, వాహనదారులకు సమస్యలు రాకూడదన్న దూరదృష్టితో డబుల్ రోడ్ వెండింగ్ పనులకు మరో ముందగు ఎమ్మెల్యే వేశారు. ముక్యంగా వర్షాకాలంలో తనపల్లి కూడలి వద్ద నీరు నిలవకుండా ప్రణాళిక బద్దగా కాలవలను ఏర్పాటు చేయాలని అధికారులకు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి అధికారులు కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

# ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి - ఎస్టియు

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్



తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలం తహసీల్దార్ కార్యాలయం నందు ఎస్టియు రాష్ట్ర శాఖ ఆదేశాలు మేరకు శ్రీకాళహస్తి మండల శాఖ ఆధ్వర్యంలో తహసీల్దారులకు వినతి పత్రం సమర్పణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుణశేఖర్ మరియు ప్రధాన కార్యదర్శి వి.మధు, జిల్లా అధ్యక్షులు వూడి.సుధాకర్ యాదవ్, రాష్ట్ర కౌన్సిలర్ చిర్రి. హరికృష్ణ యాదవ్, జిల్లా ఆదనపు ప్రధాన కార్యదర్శి గుమ్మడి మురళి, జిల్లా ఉపాధ్యక్షులు తొండు కృష్ణయ్య, శ్రీకాళహస్తి డివిజనల్ కన్వీనర్ సురగాని.నాగూర్ పాల్గొని ఉపాధ్యాయుల సమస్యలను తహసీల్దార్ కి వివరించి వినతి పత్రాన్ని అందజేశారు. ఎస్టియూ నాయకులు శివ కుమార్, మోహన్, దామోదరం, స్టాలిన్, రమణయ్య, శ్రీనివాసులు, హరినాధ రెడ్డి, శ్రీహరి, చంద్రశేఖర్, ధన కిషోర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ మద్దతు తెలియజేశారు. ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాల్సిందిగా ఈ సందర్భంగా..ఎస్టియు నాయకులు కోరారు. సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ సానుకూలంగా స్పందించారు...

# ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 10

శనివారం 31 జనవరి 2025


## ఉంజల్ సేవలో పద్మావతి అమ్మవారు



ప్రజాభూమి ప్రతినిధి నారాయణ వనం మండల కేంద్రమైన నారాయణవనంలో వెలసిన ప్రముఖ ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం టిటిడి ఆలయమైన శ్రీ పద్మావతి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం పద్మావతి అమ్మవారికి ఘనంగా ఉంజల సేవ నిర్వహించారు. ఉదయం6 గంటలకు సుప్రభాత సేవతో స్వామి అమ్మవార్లను మేల్కొల్పి, నిత్య పూజా కార్యక్రమాల అనంతరం10 గంటలకు స్వామి అమ్మవార్లకు పాలు పెరుగు నెయ్యి కొబ్బరి నీళ్లు సుగంధ ద్రవ్యాలతో అభిషేకం చేశారు. తర్వాత వివిధ పుష్పాలతో సు మనోహరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.సాయంత్రం పద్మావతి అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో సు మనోహరంగా అలంకరించి తిరుచ్చి వాహనంపై అధిరోహించి ఆలయ ప్రాంగణంలో ఊరేగించి ఉంజల సేవ వేడుకగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి నాగరాజు, అర్జిత్ ఇన్స్పెక్టర్ భరత్, ఆలయ అర్చకులుశ్రీధర్ భట్టాచార్యులు, శ్రీనివాస భట్టాచార్యులు, ఆలయ సిబ్బంది, వాహన మోతగాళ్లు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## క్యాట్ ఒలింపియాడ్ లెవెల్--2 లో ఘన విజయం

**వెంకటగిరి శ్రీ చైతన్య సీబీఎస్ఈ బ్రాంచ్ మరోసారి తన విద్యా ప్రతిభను చాటుకుంది**




ప్రజా భూమి ప్రతినిధి- వెంకటగిరి టౌన్

తిరుపతి జిల్లా వెంకటగిరి శ్రీ చైతన్య సీబీఎస్ఈ బ్రాంచ్ మరో సారి తన విద్యా నాణ్యతను, విద్యార్థుల మేధస్సును నిరూపించింది. జాతీయ స్థాయిలో నిర్వహించిన క్యాట్ ( నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్) ఒలింపియాడ్ -- లెవెల్--2 లో ఈ బ్రాంచ్ విద్యార్థులు అసాధారణ ప్రతిభను కనబరిచి ఘన విజయాన్ని సాధించారు. క్యాట్ ఒలింపియాడ్‌కు మొత్తం 87 మంది విద్యార్థులు పరీక్ష వ్రాయగా, అందులో 68 మంది విద్యార్థులు ఎంపిక కావడం విశేషం. ఇది విద్యార్థుల పట్టుదల, క్రమశిక్షణతో కూడిన అభ్యాసానికి నిదర్శనంగా నిలిచిందని బ్రాంచ్ ప్రిన్సిపల్ శ్రీదేవి మీడియాకు తెలిపారు. ఈ విజయంలో భాగంగా విద్యార్థులు రూ.15,000 నగదు బహుమతిని కూడా సొంతం చేసుకున్నారని, ఇది వారి కృషికి లభించిన తగిన గుర్తింపని ఆమె పేర్కొన్నారు. చిన్న వయసులోనే ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడమే క్యాట్ ఒలింపియాడ్ ప్రధాన లక్ష్యమని, ఈ జాతీయ స్థాయి పరీక్ష,విద్యార్థుల భవిష్యత్ పోటీ పరీక్షలకు బలమైన పునాదిని వేస్తుందని తెలిపారు. ఈ ఘన విజయంతో వెంకటగిరి శ్రీ చైతన్య సీబీఎస్ఈ బ్రాంచ్ నాణ్యమైన విద్య, క్రమశిక్షణతో కూడిన బోధనలో మరోసారి తన ప్రత్యేకతను చాటుకుందని ఆమె స్పష్టం చేశారు. విద్యార్థులను సరైన దిశలో నడిపించిన ఐ కాన్ ఇంచార్జి నిరంజన్ కు, సి బ్యాచ్ ఇంచార్జి నరేష్ కు, ఉపాధ్యాయ బృందానికి, పిల్లలను నిరంతరం ప్రోత్సహించిన తల్లిదండ్రులకు ఈ విజయం గర్వకారణంగా నిలిచిందన్నారు. ప్రతిభకు ప్రోత్సాహం... కృషికి గుర్తింపు...విజయానికి సరైన మార్గదర్శనం... తీసుకురావడమే, వెంకటగిరి శ్రీ చైతన్య సీబీఎస్ఈ బ్రాంచ్ ప్రత్యేకత! అని ఆమె ప్రకటించారు.

## కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ చేతుల మీదుగా కోటి రూపాయల చెక్కు అందజేత




ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్: రోడ్డు ప్రమాదములో మరణించిన బి. సునీత కుటుంబానికి ఎస్ బి ఐ ఎస్ జి ఎస్ పి శాలరీ ప్యాకేజి ద్వారా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ చేతుల మీదుగా కోటి రూపాయల చెక్కు అందజేయడం జరిగినది. శుక్రవారం 30 వ తేదీన ఎస్‌బీఐ రీజినల్ మేనేజర్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ కలెక్టరేట్ కార్యాలయంలో చెక్కును బి. సునీత భర్త జి. వెంకటేశులు కి అందజేశారు. 2025 సంవత్సరం అక్టోబర్ 16వ తేదీన తేదీన సాయంత్రం సుమారు 6:30 గంటలకు ఎన్‌హెచ్-716ఏ పుత్తూరు -- ఉత్తుకోటై హైవే రోడ్డులో, బైట కొడియంబేడు గ్రామం, నాగలాపురం మండలం, తిరుపతి జిల్లా పరిధిలో బి. సునీత, 41 సంవత్సరాలు రోడ్ ప్రమాదం జరిగింది. బి. సునీత, 41 సంవత్సరాలు, ఎస్ బి ఐ , పద్మావతి పురం బ్రాంచ్ (13401) శాఖలో తన జీత ఖాతా కలిగి ఉండి ఆ ఖాతా రాష్ట్ర ప్రభుత్వ జీత ప్యాకేజీ పథకంలో ఉన్నందున పద్మావతిపురం శాఖ మేనేజర్ ద్వారా మృతురాలు బి. సునీత భర్త జి. వెంకటేశులు కి ప్రమాద మరణ క్లెయిమ్ కోటి రూపాయలు, ఎస్‌బీఐ లైఫ్ మరణ క్లెయిమ్ 10 లక్షలకు దరఖాస్తు చేయడం జరిగింది. ఎస్‌బీఐ వారితో అనుబంధం ఉన్న ఓరియంటల్ ఇన్సూరెన్స్ వారు మరియు ఎస్‌బీఐ లైఫ్ వారు ఆ క్లెయిమ్‌ను పరిశీలించి మృతురాలు బి. సునీత భర్త జి. వెంకటేశులు గారికి కోటి రూపాయల బీమా మంజూరు చేయడంజరిగింది.

## తిరుపతిలో “కాన్ఫ్లుయెన్స్ -- ది ఇన్నోవేటర్స్ సమ్మిట్” ఘనంగా నిర్వహణ




ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్: రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్, తిరుపతి ఆధ్వర్యంలో “కాన్ఫ్లుయెన్స్ -- ది ఇన్నోవేటర్స్ సమ్మిట్” ను విజయవంతంగా నిర్వహించారు. స్టార్టప్‌లు, ఇన్నోవేటర్లు, విద్యార్థులు, అకాడమిషియన్లు మరియు పరిశ్రమల నాయకులు ఒకే వేదికపై కలుసుకుని ఆవిష్కరణలు, వ్యాపారోత్పత్తి ఆలోచనలను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రతన్



టాటా ఇన్నోవేషన్ హబ్ సీఈఓ విజయవంత్ మాథూర్, బిజ్‌డాటప్ వైస్ చైర్మన్ మీట్ జైన్, కడిరి అంగ్రా యూనివర్సిటీ సీఈఓ డా. మోహన్, అమర రాజా గ్రూప్ ఏజీఎం పూడి హరిప్రసాద్, ఆటల్ ఇన్క్యూబేషన్ సెంటర్ సీఈఓ యోగా నర్సింహులు నాయుడు, ఐ ఐ ఐ టి శ్రీ సిటీ డీన్ పాల్గొన్నారు. సమ్మిట్ సందర్భంగా పలువురు ఇన్నోవేటర్లు తమ అత్యాధునిక ప్రోటోటైపులు మరియు పరిష్కారాలను వివిధ రంగాలలో ప్రదర్శించారు. అనేక కళాశాలలు, పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు ఎక్స్‌పోను సందర్శించి, స్టార్టప్‌లు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించి వ్యవస్థాపకులు, మెంటర్లతో పరస్పర చర్చలు జరిపారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ తిరుపతి చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథులు ప్రశంసించారు. ఇన్నోవేటర్లకు వేదిక కల్పించడం, వ్యాపార నైపుణ్యాలను పెంపొందించడంలో సంస్థ చేస్తున్న కృషిని అభినందించారు. ప్రదర్శించిన ప్రోటోటైపుల నాణ్యతను మెచ్చుకుంటూ, విద్యార్థులు మరియు స్టార్టప్‌లు సమాజానికి మరియు పరిశ్రమలకు ఉపయోగపడే సాంకేతిక పరిష్కారాలను అభివృద్ధి చేయాలని సూచించారు. “కాన్ఫ్లుయెన్స్ -- ది ఇన్నోవేటర్స్ సమ్మిట్” ద్వారా ప్రాంతీయ స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేయడంలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ తిరుపతి కట్టుబాటును మరోసారి చాటిచెప్పిందని పేర్కొన్నారు.

## కోటలో కీర్తన ఏంజెల్ జ్యువలరీ గొప్ప ప్రారంభం

- కీర్తన ఏంజెల్ జ్యువలరీ దువ్వూరు.బాలచంద్రారెడ్డి చేతుల మీదగా ప్రారంభం
- తరుగు కూలి 50% తగ్గింపుతో బంగారం అమ్మకాలు
- నమ్మకం, తూకం, నాణ్యత క్వాలిటీ ఆభరణాలను అందించడమే లక్ష్యం - కమతం పోలయ్య

ప్రజాభూమి ప్రతినిధి - కోట



వినియోగదారులందరికీ నమ్మకమైన, నాణ్యమైన ఆభరణాలను అందుబాటులోకి తీసుకురావాలనే సంకల్పంతో కోట పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ‘కీర్తన ఏంజెల్ జ్యువెలరీ’ శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. చిట్టమూరు మండలం, వేముగుంటపాలెం గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కమతం.పోలయ్య సారథ్యంలో ఈ నూతన షాపు కొలువుదీరింది.

**ప్రముఖుల చేతుల మీదుగా ప్రారంభోత్సవం :** శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోట పట్టణంలోని మెయిన్ రోడ్డులో కేంద్ర సహాయ సహకార బ్యాంకు ఎదురుగా..అరుణ థియేటర్ సందు ఆనుకుని ఏర్పాటు చేసిన ఈ షోరూమ్‌ను సూళ్లూరుపేట శ్రీశ్రీ చెంగాళమ్మ ఆలయ ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ దువ్వూరు.బాల చంద్రారెడ్డి రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చిట్టమూరు మాజీ జడ్పిటిసి సభ్యురాలు దువ్వూరు భారతమ్మతో పాటు పలువురు ప్రముఖులు, బంధుమిత్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా షాపు యజమాని కమతం.పోలయ్య మాట్లాడుతూ.. తమ జ్యువెలరీ కస్టమర్ల కోసం ప్రత్యేక ప్రయోజనాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. బంగారు ఆభరణాల కొనుగోలు పై తరుగు మరియు కూలి చార్జీలలో 50% వరకు రాయితీ ఇస్తున్నట్లు ప్రకటించారు. తూకం, నాణ్యత విషయంలో రాజీ లేకుండా సరికొత్త డిజైన్లను అందరికీ అందుబాటు ధరల్లో అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. బంగారంతో పాటు ఆకర్షణీయమైన వెండి ఆభరణాలు, రకరకాల డిజైన్ల ఇమిటేషన్ జ్యువెలరీ కూడా అత్యంత చౌకగా లభిస్తాయని తెలిపారు. అత్యవసర అవసరాల కోసం తక్కువ వడ్డీకే బంగారు కుదవ వ్యాపారం కూడా అందుబాటులో ఉందని కోట పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు...



## హిందూ జాతికి జగన్ మోహన్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

- కల్తీ నెయ్యి నిందితులను వదిలిపెట్టే ప్రసక్తే లేదు.
- టీటీడీ చైర్మన్ బి.ఆర్ నాయుడు, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి.



ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి - తిరుపతి

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వాడకంపై టీటీడీ చైర్మన్ బి.ఆర్ నాయుడు అధ్యక్షతన తిరుపతి పద్మావతి గెస్ట్ హౌస్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో తుడా చైర్మన్ డాలర్స్.దివాకర్ రెడ్డి పాల్గొన్నారు. టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడుతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్.దివాకర్ రెడ్డి గత ప్రభుత్వ తీరును, అక్రమాలను ఎండగట్టారు. గత ఐదేళ్లలో హిందూ దేవాలయాలపై జరిగిన దాడులు, లడ్డూ ప్రసాదం అపవిత్రతకు బాధ్యత వహిస్తూ జగన్ మోహన్ రెడ్డి మరియు ఆయన అనుచర వర్గం హిందూ సమాజానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో నెయ్యి టెండర్ల ప్రక్రియలో టీటీడీ రూల్స్ అండ్ రెగ్యులేషన్స్‌ను పూర్తిగా తుంగలో తొక్కారని కేవలం తమకు అనుకూలమైన వ్యక్తులకు లబ్ధి చేకూర్చేలా నిబంధనలు మార్చారని ఆరోపించారు. నెయ్యిలో వాసన కోసం అత్యంత ప్రమాదకరమైన కెమికల్స్ వాడారని ఇది భక్తుల ప్రాణాలతో చెలగాటం ఆడటమేనని మండిపడ్డారు. శ్రీవారి ప్రసాదాన్ని అపవిత్రం చేసిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని, సిబిఐ మరియు సిట్ విచారణ ద్వారా దోషులందరినీ వెలికితీస్తామని ఆయన పునరుద్ఘాటించారు. టీటీడీ చైర్మన్ బి.ఆర్ నాయుడు మాట్లాడుతూ.. సామర్థ్యం లేని ‘బోలే బాబా’ వంటి డైరీలకు 60 లక్షల కిలోల నెయ్యి సరఫరా ఆర్డర్లు ఇచ్చారని, సుమారు 250 కోట్ల రూపాయల విలువైన ఈ నెయ్యిలో జంతువుల కొవ్వు ఉన్నట్లు యన్డిడిబి రిపోర్టులో తేలిందని స్పష్టం చేశారు. ఆ కల్తీ నెయ్యితో దాదాపు 20 కోట్ల లడ్డూలు తయారు చేసి భక్తులకు పంచడం మహా పాపమని అన్నారు. గతంలో టీటీడీ నుంచి సిబ్బందిని పంపి తనిఖీలు చేయించినా..అక్కడ ఆవులు లేవని అసలు పాలు లేవని తెలిసినా కేవలం కమిషన్ల కోసమే ఆర్డర్లు ఇచ్చారని పేర్కొన్నారు. సుబ్బారెడ్డి ఆఫీస్ నుంచి వెళ్లిన మెయిల్స్ మరియు ‘చిన్నప్ప’ అనే వ్యక్తి ఖాతాల్లోకి చేరిన కోట్ల రూపాయల లావాదేవీలపై సిట్ విచారణలో కీలక ఆధారాలు దొరికాయని వెల్లడించారు. తిరుమల పవిత్రతను దెబ్బతీసి దానిని అప్రతిష్ట పాలు చేయాలనే కుట్రతోనే కొందరు పని చేశారని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాతే ఈ కల్తీ నెయ్యి భాగోతం బయటపడిందని ఇక పై ఇలాంటి ఘటనలు జరగకుండా కూటమి ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని భరోసా ఇచ్చారు. మీడియా సమావేశంలో టీటీడీ చైర్మన్ బి.ఆర్ నాయుడుతో పాటు, బోర్డు సభ్యులు పనబాక లక్ష్మి, భాను ప్రకాశ్ రెడ్డి, డాలర్స్.దివాకర్ రెడ్డి, నరేష్ కుమార్, దర్శన్, తదితరులు పాల్గొన్నారు...

## పరీక్షల వేళ విద్యార్థులకు హ్యూమన్ రైట్స్ అండ

- ఆరూరులో రీడింగ్ ప్యాడ్స్ ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు పెన్సిల్స్ పంపిణీ
- అమ్మ ఫౌండేషన్ ప్రతినిధులకు నియామక పత్రాలు అందజేత







ప్రజభూమి ప్రతినిధి - చిట్టమూరు

తిరుపతి జిల్లా చిట్టమూరు మండలం ఆరూరు జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్లో హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో అవసరమైన విద్యా సామాగ్రిని అందజేశారు. పరీక్షల సమయంలో విద్యార్థులకు ఉపయోగపడేలా రీడింగ్ ప్యాడ్స్, ఎగ్జామ్ ప్యాడ్స్, బుక్స్, పెన్నులు, పెన్సిల్స్ సహా ఇతర సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో నేషనల్ చైర్మన్ డాక్టర్ ఎస్.కె.జిలాని భాష మాట్లాడుతూ..విద్యార్థుల భవిష్యత్తు కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మరో ముఖ్యాంశంగా అమ్మ ఫౌండేషన్ కు సంబంధించిన ముగ్గురు ప్రతినిధులకు నియామక పత్రాలు అందజేయడం జరిగింది. రోటరీ క్లబ్ ప్రతినిధి ఎన్. రామ్మోహన్ చేతుల మీదుగా కృష్ణవేణమ్మ, స్వప్న, ఎస్.కె. పర్వీన్లకు నియామక పత్రాలు అందజేశారు. ఇందులో రాష్ట్ర మహిళా ప్రెసిడెంట్‌గా కృష్ణవేణమ్మ, తిరుపతి జిల్లా ప్రెసిడెంట్‌గా స్వప్న, తిరుపతి జిల్లా మహిళా సెక్రెటరీగా ఎస్.కె.పర్వీన్ ను నియమించారు. నియామక పత్రాలు అందుకున్న ముగ్గురిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. నియామక పత్రాలు స్వీకరించిన కృష్ణవేణమ్మ, స్వప్న, ఎస్.కె.పర్వీన్ మాట్లాడుతూ..తమ పై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన నేషనల్ చైర్మన్ డాక్టర్ ఎస్.కె.జిలాని భాషకు రుణపడి ఉంటామని ఎల్లప్పుడూ ప్రజా సేవలో ముందుండి పని చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరం సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఇదే కార్యక్రమంలో రామ్మోహన్ మాట్లాడుతూ..హ్యూమన్ రైట్స్ సంస్థ సమాజంలో చేస్తున్న సేవలను కొనియాడారు. ఎక్కడా అవినీతి లేకుండా అంకిత భావంతో పనిచేస్తూ ప్రజల సమస్యలకు స్పందించడం తనకు ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో నేషనల్ సెక్రెటరీ సుధాకర్, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్.సురేందర్ రెడ్డి, స్టేట్ సెక్రెటరీ గిరిబాబు, స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ మోహన్ రెడ్డి, నెల్లూరు జిల్లా సెక్రెటరీ మీరా.మొహిద్దిన్, కరిముల్లా, పసల.వెంకటేశ్వర్లు, కిషోర్, సాయిబాబా, స్కూలు ప్రధాన ఉపాధ్యాయురాలు శ్రీలక్ష్మి, స్కూలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

## చంద్రబాబు నాయుడు ఎప్పుడు ముఖ్యమంత్రి అయినా తనకు అరెస్టులు, శిక్షలు తప్పడం లేదు -వైసీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి - తిరుపతి


ఎన్ని అక్రమ కేసులు పెట్టినా భయపడే వ్యక్తిని కాదని తన పోరాటం కొనసాగుతుందన్నారు. తామిద్దరూ ఒకే ఊరి నుంచి ఎదిగిన వారు కావడంతో తన ఎదుగుదలను చంద్రబాబు ఓర్వలేకపోతున్నారని ఆరోపించారు. 2014 నుండి 2019 వరకు తన పై సుమారు 72 కేసులు బనాయించి చిత్తూరు జిల్లాలోని అన్ని జైళ్లకు తిప్పారని గుర్తు చేశారు.

**కళ్లకు గంతలు కట్టి తీసుకెళ్లి దాడి చేశారు**

గతంలో తనను అక్రమంగా అరెస్టు చేసి కడప, నెల్లూరు సెంట్రల్ జైళ్లకు తరలించి కొట్టించారని ఎమ్మెల్యేగా చేసిన తనను కళ్లకు గంతలు కట్టి తీసుకెళ్లి తిరువళ్ళూరు వద్ద దాడి చేశారని సంచలన ఆరోపణలు చేశారు. అసలు తనను చిత్తూరు నుంచి నెల్లూరుకు ఎందుకు తీసుకెళ్లారో కూడా ఇప్పటికీ తెలియదని చెవిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు సీఎం అవ్వగానే మళ్ళీ తనను అక్రమ కేసుల్లో ఇరికించి 8 నెలల పాటు జైల్లో నిర్బంధించారని చెవిరెడ్డి అన్నారు.

**వారిపై కూడా కేసులు పెట్టేవారు**

తన కుటుంబం పై కూడా కక్ష సాధింపులు జరుగుతున్నాయని ఎమ్మెల్యేగా పోటీ చేసిన తన పెద్ద కొడుకు పై ఇప్పటికే 10 కేసులు పెట్టారని విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న చిన్న కొడుకును కూడా అరెస్టు చేస్తామని బెదిరిస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు పుట్టిన ఊరిలో పుట్టడమే మేం చేసిన తప్పా? అని ప్రశ్నించారు. ఒక వేళ తన తల్లిదండ్రులు బతికి ఉంటే వారిపై కూడా కేసులు పెట్టేవారేమోనని ఎద్దేవా చేశారు. తాను రాజకీయాల్లోకి పైరవీలతో రాలేదని పోరాటాల ద్వారా వచ్చానని స్పష్టం చేశారు. రాజారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి వంటి మూడు తరాల నాయకులతో కలిసి పని చేసిన అనుభవం తనకు ఉందని ఎన్ని వేధింపులు గురి చేసినా.. అసత్య ప్రచారాలు చేసినా తాను భయపడనని చెవిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఇవన్నీ ఎదుర్కొని ఈ స్థాయికి వచ్చిన తాను దేనికీ వెనకడుగు వేయబోనని స్పష్టం చేశారు.



అక్రమ కేసులో 8 నెలల పాటు పాటు జైల్లో ఉంచినప్పటికీ, తన పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

**లిక్కర్ స్కామ్ కేసు**

ఆంధ్రప్రదేశ్‌లో వేల కోట్ల మద్యం కుంభకోణం జరిగిందన్న ఆరోపణలతో 2025 జూన్ 17న బెంగళూరు విమానాశ్రయంలో సిట్ అధికారులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని అరెస్ట్ చేశారు. ఈ కేసులో ఆయనను ఏ-38గా పేర్కొన్నారు. సుమారు 226 రోజుల పాటు విజయవాడ జిల్లా జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న ఆయనకు వెన్ను నొప్పి సమస్య కారణంగా ఉండవల్లిలోని మంతెన సత్యనారాయణరాజు ప్రకృతి చికిత్సాలయంలో ఫిజియోథెరపీ చేయించుకునేందుకు ఏసీబీ కోర్టు 15 రోజుల పాటు అనుమతినిచ్చింది. చివరకు జనవరి 29 ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆయనకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేయడంతో ఆయనకు ఊరట లభించింది.

**లిక్కర్ కేసులో అరెస్ట్.. బెయిల్ మంజూరు**

వైసీపీ హయాంలో ఏపీలో మద్యం కుంభకోణంలో పాత్ర ఉందనన్న ఆరోపణలతో 2025 జూన్ 17న బెంగళూరులో సిట్ అధికారుల వైసీపీ నేత చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అరెస్ట్ చేశారు. 226 రోజుల తర్వాత ఆయనకు బెయిల్ లభించింది. వెన్ను నొప్పి కారణంగా మంతెన సత్యనారాయణరాజు ఆశ్రమంలో 15 రోజుల పాటు ఫిజియోథెరపీ చేయించుకోవడానికి విజయవాడ ఏసీబీ కోర్టు అనుమతినిచ్చింది. బెయిల్ మీద విడుదలైన తరువాత చెవిరెడ్డి ఏపీ ప్రభుత్వం పై సీఎం చంద్రబాబు పై ఘాటు వ్యాఖ్యలు చేశారు...

## చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి హైకోర్టు బెయిల్ - కనకదుర్గమ్మ తల్లికి మొక్కులు చెల్లించిన వైఎస్సార్ సీపీ నేతలు

ప్రజాభూమి ప్రతినిధి, రామచంద్రపురం



చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి గురువారం హైకోర్టు బెయిల్ మంజూరు కావడంతో ఆయన సాయంత్రం జైలు నుంచి విడుదలయ్యారు. ఈ నేపథ్యంలో, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి బెయిల్ లభిస్తే విజయవాడ శ్రీ కనకదుర్గమ్మకు తలనీలాలు సమర్పిస్తామని ముందుగా మొక్కుకున్న వైఎస్సార్ సీపీ నాయకులు తమ మొక్కులు చెల్లించుకున్నారు.రామచంద్రాపురం మండలం నడవలూరు గ్రామ సర్పంచ్ ఎన్. గణపతి రెడ్డి, కేసీ పేట మాజీ ఉపసర్పంచ్ టి. తులసి రామిరెడ్డి శుక్రవారం విజయవాడ కనకదుర్గమ్మ ఆలయానికి చేరుకుని తలనీలాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ సేవాదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాదెండ్ల గోపి చౌదరి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు.చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి బెయిల్ మంజూరు కావడం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ, దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఆయనకు ఉండాలని ఆకాంక్షించారు.

# సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో ఎక్స్ పర్ట్ టాక్స్, సెమినార్స్ వర్క్ షాప్

## - ఘనంగా సిద్దార్థ ఇన్స్టిట్యూషన్స్( ఆటోనమస్) సిల్వర్ జూబ్లీ వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి నారాయణవనం



సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో సిల్వర్ జూబ్లీ వేడుకలలో భాగంగా మూడవ రోజు శుక్రవారం వివిధ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఎక్స్ పర్ట్ టాక్స్, సెమినార్స్, వర్క్ షాప్, గెస్ట్ లెక్చర్స్, ప్రముఖ విద్యాసంస్థలు మరియు టాప్ ఎంఎన్ సి కంపెనీల రిసోర్స్ పర్సన్స్ ద్వారా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో 17 మంది రిసోర్స్ పర్సన్స్ తో సమావేశమైన కళాశాల చైర్మన్ అశోక రాజు మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో విద్యార్థులకు ఎలాంటి స్కిల్డ్ కోర్సులు అందించాలి అలాగే ప్యాకల్టీని ఎలా ట్రైనప్ చేయాలి ఎలాంటి కోర్సులు అకడమిక్ లో అందించాలి అని అడగగా ఎక్స్ పర్ట్ ( నిపుణులు) స్టాఫ్ వేర్ హార్డ్ వేర్ కంపెనీలలో ఎంప్లాయిస్ అభ్యసించాల్సిన కోర్సులు క్యాంటీమ్ ఇంజనీరింగ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటి సీన్స్, మిషన్ లర్నింగ్ లాంటి కోర్సులను బోధించి తగిన ప్రాక్టికల్ నాలెడ్జ్ ను అందించాలని సూచించారు. చెన్నై సీయమ్ టీఐ సివిల్ ఇంజనీరింగ్ ప్రేమ కుమార్, తిరుపతి ఐఐటి ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ విగ్నేష్, తిరుపతి ఐఐటి మెకానిక్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ వెంకయ్య, చెన్నై విఇఐ టెక్నాలజీస్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ డాక్టర్ ఎయిలవన్, శ్రీ సిటీ ఐఐఐటి కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ డాక్టర్ రాజేంద్రప్రసాద్, తిరుపతి కౌసల్య ఇన్స్టిట్యూట్ ఐటీ అండ్ ఎంసీఏ డైరెక్టర్ శ్రీధర్, తిరుపతి ఎక్స్ పర్ట్ ట్రైనర్ ఎంటిసీ కన్సల్ టెన్సీ ఎంబీసీ తేజస్వి పై తెలిపిన నిపుణులు వివిధ ఇంజనీరింగ్ విద్యార్థులకు ప్రస్తుతం పరిశ్రమలకు అనుగుణంగా బోధిస్తూ ప్రాక్టికల్ నాలెడ్జ్ ను అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ అశోక్ రాజు మాట్లాడుతూ సిల్వర్ జూబ్లీ 12 రోజులు నిద్ర వస్తున్న సందర్భంగా మూడవరోజు విద్యార్థులకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని మొత్తం రిసోర్స్ పర్సన్స్ మరియు ట్రైనర్స్ 31 మంది విచ్చేసి విద్యార్థులకి సెమినార్స్ నిర్వహించటంతో పాటు ప్రాక్టికల్ స్కిల్స్ ను ట్రైనర్స్ ద్వారా అందజేశారని తెలిపారు. అలాగే వీరందరూ సిద్ధార్థ కళాశాలకు నిరంతరమైన సపోర్టు అందిస్తామని విద్యార్థులకు ఎప్పటికప్పుడు అప్ డేటెడ్ నాలెడ్జ్ అందించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ అశోక్ రాజు , ఎక్స్ పర్ట్ (నిపుణులు ) ట్రైనర్స్, ప్రిన్సిపాల్స్ మధు, జనార్దన్ రాజు, రమేష్, విభాగాది పతులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎం.వి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు. లీలా.మోహన్ కృష్ణ కు జాతీయ ఉత్తమ సేవా రత్న పురస్కారం

ప్రజాభూమి ప్రతినిధి – కోట




తిరుపతి జిల్లా తిరుపతి కేంద్రంగా సేవా కార్యక్రమాలకు నిలయమైన శ్రీపతి చారిటబుల్ ట్రస్ట్ ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని తిరుపతి పట్టణంలో శుక్రవారం మహతి ఆడిటోరియం నందు జాతీయ ఉత్తమ సేవా రత్న పురస్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తిరుపతి పట్టణానికి చెందిన పలువురు మేధావులు, ఆధ్యాత్మిక, వేత్తలు, సేవా తత్పరులు, పురపాలక శాఖ అధికారులు, ముఖ్య అతిథులుగా పాల్గొని చారిటబుల్ ట్రస్ట్ హెల్పింగ్ ఫర్ పూర్ పీపుల్ అని నీనాదంతో ఏడాదిగా..తిరుపతి ఇతర ప్రాంతాల్లో పేదలకు అన్నదానం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా..నెల్లూరు జిల్లా కోట మండలం చెందోడు గ్రామానికి చెందిన ఎం.వి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు.లీలా మోహన్ కృష్ణ కార్యదర్శి ఎం.విజయలక్ష్మి, మరియు ఫౌండేషన్ కార్యవర్గ సభ్యులు ముప్పవరపు.పద్మజ, ముప్పవరపు. సుధారాణి మరియు వారి కుటుంబ సభ్యులను శ్రీపతి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. శ్రీపతి చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ నరసింహులు వారి శ్రీమతి మరియు ముఖ్య అతిథుల చేతుల మీదుగా శాలువాతో షీల్డ్ మరియు ప్రశంసా పత్రాన్ని అందజేసి అత్యంత ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎం.వి రావు. ఫౌండేషన్ నిర్వాహకులు గత 18 సంవత్సరాలుగా సంస్థ వారు నిస్వార్థంగా నిరుపేద ప్రజలకు సేవలు అందిస్తూ.. ఘనంగా సేవలందిస్తూ ఎంతో మంది ప్రతిభావంతులకు గత 18 సంవత్సరాలుగా ఉత్తమ ఉపాధ్యాయులకు కళా రంగాల వారికి ప్రతిభా పుష్కరాలను అందజేస్తున్నారని శ్రీపతి చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, శ్రీపతి. నరసింహులు వారి శ్రీమతి శ్రీపతి స్వర్ణలత అన్నారు. శ్రీపతి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు తమ ఫౌండేషన్ సేవలను గుర్తించి మాకు అందిస్తున్న ఈ పురస్కారానికి వారికి తమ వంతు సహకారం అందిస్తామని ఎం.వి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు.లీలా మోహన్ కృష్ణ అన్నారు. శ్రీపతి చారిటబుల్ ట్రస్ట్ త్వరలో నిర్వహించే అనాధ ఆశ్రమానికి కూడా తన వంతు సహకారం అందిస్తామని లీలా మోహన్ కృష్ణ నిర్వాహకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం తనతో పాటు తమ ఫౌండేషన్ 18 వ వార్షికోత్సవంలో మేము సన్మానించిన తిరుపతి పట్టణానికి చెందిన ఎస్సార్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత సంధ్యారాణి, చెర్లోపల్లి ఎంపీ పాఠశాల ఉపాధ్యాయుడు ఎం.సుధాకర్, రాజమండ్రికి చెందిన డాక్టర్ షమీ తదితరులకు మరో 50 మందికి శ్రీపతి చారిటబుల్ ట్రస్ట్ అధినేతలు రాజకీయ నాయకులు సేవకులు తదితరులు సమక్షంలో ఘనంగా సన్మానించారు...

# ఘనంగా వీఆర్వో బాబు పదవి విరమణ

- విచ్చాటూరు రెవెన్యూ కార్యాలయంలో ఘన సన్మానం
- ప్రజా సేవలో నిబద్ధత.. సమస్యల పరిష్కారంలో ముందుండిన బాబు

ప్రజాభూమి ప్రతినిధి – పిచ్చాటూరు :



మండలం లోని కారూరు రెవెన్యూ పరిధిలో సుదీర్ఘకాలంగా విధులు నిర్వహించిన వీఆర్వో బాబు పదవి విరమణ కార్యక్రమం స్థానిక పిచ్చాటూరు రెవెన్యూ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ప్రజా పరిపాలనలో నిబద్ధతతో సేవలందిస్తూ, ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించే అధికారిగా గుర్తింపు పొందిన బాబు పదవి విరమణ సందర్భంగా సహోద్యోగులు, అధికారులు ఆప్యాయంగా అభినందనలు తెలిపారు. వీఆర్వో బాబు తన సేవా కాలంలో ప్రజలు ఎదుర్కొనే చిన్నా పెద్ద సమస్యలను శ్రద్ధగా విని, వీలైనంత త్వరగా పరిష్కారం చూపేందుకు కృషి చేశారని సహోద్యోగులు తెలిపారు. ముఖ్యంగా రెవెన్యూ సంబంధిత దరఖాస్తులు, ధృవీకరణలు, కార్యాలయ ప్రక్రియల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా సమన్వయంతో పనిచేస్తూ మంచి పేరు సంపాదించుకున్నారని పేర్కొన్నారు.

**తాసిల్దార్ టీవీ సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా సన్మానం**

ఈ సందర్భంగా తాసిల్దార్ టీవీ సుబ్రహ్మణ్యం వీఆర్వో బాబుకు పూలమాలలు వేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. తాసిల్దార్ టీవీ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ... వీఆర్వో బాబు సౌమ్య స్వభావం కలిగిన వ్యక్తి, మితవాది, ప్రజల ఇబ్బందులను ప్రశ్నలను శ్రద్ధగా విని పరిష్కరించే వ్యక్తి అని అభినందించారు. విధుల్లో బాధ్యత, క్రమశిక్షణతో పనిచేసిన తీరు అందరికీ ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, వీఆర్ఏలు, అధికారులు, రెవెన్యూ సిబ్బంది, బాబు కుటుంబ సభ్యులు, పాల్గొనారు

# తిరుమలలో దొంగతనాలు పాల్పడుతున్న ఇద్దరు అంతరాష్ట్ర దొంగలు అరెస్టు

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి



తిరుపతి జిల్లా తిరుమలలో భక్తుల నుండి దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగలను తిరుమల టూ టౌన్ పోలీసులు అరెస్టు చేసి వారి వద్ద నుండి దొంగిలించిన నగదు మరియు సెల్ ఫోన్ను స్వాధీనం చేసుకోవడమైనది తెలిపారు. కార్ పార్కింగ్ వద్ద ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారించగా.. వారు భక్తుల రద్దీని ఆసరాగా చేసుకొని మొదట అమాయకులైన భక్తులే లక్ష్యముగా వారిని పరిచయము చేసుకొని వారి వెంట వెళ్ళి భక్తులు స్నానానికి వెళ్ళిన క్రమములో వీరు భక్తుల యొక్కబ్యాగులను దొంగిలించి బ్యాగులో గల విలువైన వస్తువులు, డబ్బు దొంగిలించి దొంగతనాలకు పాల్పడుతున్నట్లు నేరం ఒప్పుకున్నారని తెలిపారు. అరెస్టు చేయబడిన ముద్దాయిలు: కొండ.బాలకృష్ణ 35 సం" జనగామ జిల్లా తెలంగాణ రాష్ట్రం మండ నవీన్ 32 సం" హనుమకొండ జిల్లా తెలంగాణ రాష్ట్రం వీరు ఇరువురు కలసి కర్ణాటక చెందిన శివకుమార్ అనే భక్తుడు వద్ద మరియు తెలంగాణకు చెందిన మరో భక్తుడి నుండి తిరుమలలోని పిఎసి – 5, కళ్యాణకట్ట షెడ్ల పరిసర ప్రాంతాల్లో వారితో పరిచయం పెంచుకొని వారి లగేజ్ బ్యాగులను మాయ మాటలతో స్వాధీనం చేసుకొని దొంగతనాలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడైంది. వారి వద్ద నుండి విలువైన సెల్ఫోన్లు, 45 వేలు నగదు దొంగతనానికి సంబంధించిన సొత్తు స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. వీరు గతంలో తెలంగాణ రాష్ట్రంలో పలు కేసులలో అరెస్టయి జైలు శిక్ష అనుభవించి వచ్చినట్లు విచారణలో వెల్లడైనది. ఈ ఇద్దరు ముద్దాయిలను చట్ట ప్రకారం అరెస్టు చేసి, తదుపరి న్యాయ చర్యల నిమిత్తం రిమాండ్కు తరలించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా తిరుమల టూ టౌన్ పోలీస్ వారు భక్తులు అప్రమత్తంగా ఉండాలని, అపరిచితులను నమ్మి తమ లగేజ్ లేదా విలువైన వస్తువులు అప్పగించవద్దని సూచించారు.

# కేంద్ర ప్రభుత్వం పేదల పని హక్కును కాలరాసిన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి - సి.పి.ఎం

ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు టౌన్



కేంద్ర ప్రభుత్వం పేదల పని హక్కును కాలరాసిన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం జాతిపిత మహాత్మా గాంధీజీ 79 వర్ధంతి సందర్భంగా నెల్లూరు జిల్లా గూడూరు రాజా వీధిలో జాతి మహాత్మా గాంధీజీ పూ లమాలలు వేసి సి.పి.ఎం పార్టీ ప్రాంతీయ కార్యదర్శి జోగి.శివకుమార్ ఆధ్వర్యంలో..ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అందరి ఎదుట మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పరిరక్షణ కోసం మహాత్మా గాంధీ స్ఫూర్తితో గ్రామీణ పేదలకు, రైతు, కూలీలకు అండగా..ఉన్న జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవడానికి నేను అందరితో కలిసి పోరాడుతాను.. గ్రామీణ పేదలమైన మనకు "పని" హక్కును కల్పించిన చట్టం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం. ఈ చట్టం వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పిస్తుంది. గ్రామాభివృద్ధికి తోడ్పడింది. పురుషులతో పాటు మహిళలకు సమాన వేతనం ఇచ్చింది. వికలాంగులకు పనులు కనిపించింది. పని ప్రదేశాల్లో కనీస సదుపాయాలు ఏర్పాటు చేసిందని. శ్రమకు గౌరవాన్ని ఇచ్చిందని. వ్యవసాయాభివృద్ధికి, గ్రామాభివృద్ధికి తోడ్పడిందని, ఈ చట్టం. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పరిరక్షణకు ఉద్యమిస్తామని గాంధీ వర్ధంతి సందర్భంగా అందరి ఎదుట పై విధంగా ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గూడూరు సి.పీ.ఎం నాయకులు టి.వెంకటరామిరెడ్డి, బి.వి. రమణయ్య, పామంజి మణి,ధారా కోటేశ్వరరావు, పుట్టా శంకరయ్య, ఎస్.డి.రఫీ ఎస్.కే.జిలాని, గండికోట మధు, వెంకటరమణ, జి.శివయ్య, కెవిపిఎస్ నాయకులు అడపాల.ప్రసాద్, ఎంబేటి. చంద్రయ్య, గుర్రం.రమణయ్య, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# "ఆమ్మో" తిరుమలేశ్..నీవు పుష్ప రాజ్

**–ఆఫీస్ సబార్డినేట్ ఇంట్లో రూ.50 కోట్ల రూపాయలు ఆస్తులు..విస్తుపోయిన ఏసీబీ అధికారులు**
**–రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ ఉద్యోగి ఇంట్లో ఏసీబీ సోదాలు**
**–అక్రమాస్తుల కేసులో అటెండర్ తిరుమలేశ్ పై చర్యలు**
**– రూ.50 కోట్లకు పైగా మార్కెట్ విలువైన ఆస్తులు గుర్తింపు**
**– 11 స్థిరాస్తులు, భారీగా బంగారం, వెండి స్వాధీనం**

ప్రజాభూమి గూడూరు ఆర్సీ ఇంచార్జి కట్టా.జనార్దన్



తిరుపతి, నెల్లూరు జిల్లాల్లో ఏకకాలంలో తనిఖీలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్గా పని చేస్తున్న ఓ ఉద్యోగి ఇంట్లో రూ.50 కోట్లకు పైగా అక్రమాస్తులు బయటపడటం తీవ్ర కలకలం రేపింది. తిరుపతి జిల్లా రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో గ్రేడ్ – 3 ఆఫీస్ సబార్డినేట్గా పని చేస్తున్న నల్లిపోగు. తిరుమలేశ్ ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారన్న ఆరోపణలతో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ సోదాల్లో గుర్తించిన ఆస్తుల మార్కెట్ విలువ చూసి అధికారులే విస్మయానికి గురయ్యారు. అక్రమాస్తుల కేసులో కొద్ది రోజుల క్రితమే సస్పెన్షన్కు గురైన తిరుమలేశ్ పై ఏసీబీ అధికారులు నిఘా పెట్టారు. గురువారం తిరుపతిలోని ఆయన నివాసంతో పాటు నెల్లూరు జిల్లా





డీసీ పల్లెలోని ఆయన బంధువుల ఇళ్లలో ఏకకాలంలో సోదాలు చేపట్టారు. మొత్తం ఐదు చోట్ల ఈ తనిఖీలు జరిగాయి. ఈ సోదాల్లో ఇప్పటి వరకు 11 స్థిరాస్తులకు సంబంధించిన పత్రాలు, 1.47 కిలోల బంగారం, 8.77 కిలోల వెండి ఆభరణాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు రూ.15.26 లక్షల నగదు, ఇంట్లోని విలువైన ఫర్నిచర్, ఇతర గృహో పకరణాలను కూడా సీజ్ చేశారు. ఓ సాధారణ స్థాయి ఉద్యోగికి ఈ స్థాయిలో ఆస్తులు ఎలా సమకూరాయన్న కోణంలో ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు...

# నేడు పవర్ కట్

ప్రజాభూమి ప్రతినిధి – పిచ్చాటూరు :



పిచ్చాటూరు, వేలూరు సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో విద్యుత్ సరఫరా శనివారం నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ రాజ్ కిరణ్ తెలిపారు.ఈ రెండు సబ్ స్టేషన్ ల పరిధిలో కొత్త లైన్ ఎరక్షన్ నిమిత్తం ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ వెల్లడించారు. ఈ విద్యుత్ అంతరాయానికి రైతులు, వినియోగదారులు అన్యథా భావించకుండా సహకరించాలని ఏఈ విజ్ఞప్తి చేశారు.

# ఎం బి యు లో కామన్ ఎంట్రన్స్ టెస్ట్ 2026 సం" ఫేజ్ -1 ఫలితాలు విడుదల చేసిన మంచు విష్ణు..!

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:




మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో కామన్ ఎంట్రన్స్ టెస్ట్ 2026వ సంవత్సరానికి గాను ఫేజ్ 1 ఫలితాలుశుక్రవారం సాయంకాలం 4: 30 నిమిషాలకు ఎంబీయూ ప్రో ఛాన్సర్ మంచు విష్ణు విడుదల చేశారు. 6246 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్షలో పాల్గొనగా 4969 విద్యార్థులు అర్హత సాధించారు. ఇందులో ఐదు శాతం నుండి 100 శాతం వరకు ఫ్రీ స్కాలర్షిప్ అర్హత సాధించిన విద్యార్థులు కూడా ఉన్నారు. వారు వెంటనే యూనివర్సిటీకి వచ్చి తమ పేర్లు నమోదు చేసుకుని విశ్వవిద్యాలయంలో చేరవలసిందిగా రిజిస్టర్ డాక్టర్ సారధి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం బి యు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వినయ్ మహేశ్వరి, వైస్ ఛాన్సర్ డాక్టర్ నాగరాజ రామారావు , రిజిస్టర్ సారధి , ఫైనాన్స్ ఆఫీసర్ రవి శేఖర్ పాల్గొన్నారు.

# మజ్జిగుంట.వెంకటేశ్వర దాసరి ఇండ్లకు ఇంటి స్థలాలు ఇవ్వాలని తిరుపతి ఆర్డీవోకి వినతి పత్రం

ప్రజాభూమి ప్రతినిధి – పుత్తూరు



తిరుపతి జిల్లా పుత్తూరు మండలం తడుకు పంచాయతీలో మజ్జిగుంట వెంకటేశ్వర దాసరి ఇండ్లకు ఇంటి పట్టాలు ఇవ్వాలని తిరుపతి ఆర్డిఓ రామ్మోహన్ కి శుక్రవారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా దళిత గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వై.నందయ్య మాట్లాడుతూ..తడుకు లెక్క దాకాలా సర్వే నెంబరు 6/2 లో చెట్టు పుట్ట కొట్టుకొని గుట్టను తీర్పు చేసుకుని దాసరి ఇండ్ల వారు ఆరు సంవత్సరాలుగా గుడిసెలు వేసుకుని కాపురం ఉన్నారు. ఇంటి స్థలాల కోసం గతంలో పుత్తూరు తాసిల్దార్ జి.వెంకటేశ్వర్లుకి కూడా అర్జీలు ఇవ్వడం జరిగింది. తాసిల్దార్ ఓటు కార్డు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు కూడా వీరికి ఏర్పాటు చేయడం జరిగింది. కావున తిరుపతి ఆర్డీవో గారు వెంటనే దాసరి ఇండ్లకు ఇంటి పట్టాలు ఇవ్వాలని కోరడమైనది. స్పందించిన ఆర్డీవో అర్హులైన వారికి పుత్తూరు తాసిల్దార్ తో మాట్లాడి ఇంటి పట్టాలు మంజూరు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అంబేద్కర్ యువ సంఘం కార్యదర్శి ఏ.శివ అన్న గ్రామస్తులు కే.మారెమ్మ,టీ.మురుగమ్మ పి.చందు, వినాయక, ఎన్.ఉష, వెంకట్రాజమ్మ, బోయినమ్మ, టి.సెసమ్మ తదితరులు పాల్గొన్నారు...

# శ్రీ ప్రసన్నాంభ సమేత నీలకంటేశ్వర స్వామి ఆలయంలో వైభవంగా మృత్యుంజయ హోమం

ప్రజాభూమి ప్రతినిధి – నాయుడుపేట



భీష్మ ఏకాదశి సందర్భంగా నాయుడుపేట పట్టణ సమీపంలోని స్వర్ణముఖి నది తీరాన వెలసి ఉన్న శ్రీ ప్రసూనాంబ సమేత నీలకంటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం మృత్యుంజయ హోమం కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మద్దాలి సోమశేఖర్ రెడ్డి ఇందిర దంపతులు, మర్లపల్లి ఆనంద్ ఉభయ దాతలుగా వ్యవహరించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ధర్మకర్త గూడూరు సుధీర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు గూడూరు ప్రభావతమ్మ, పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ నాన బాల సుబ్బారావు, ఆలయ ప్రధాన అర్చకులు బాలాజీ స్వామి, ఆలయ కమిటీ సభ్యులు సతీష్ రెడ్డి, అంకయ్య అవధానం సుధీర్, అరిగొండ జయ రామ్, రేవతి, నిత్యా కృష్ణారెడ్డి, సంపత్,సురేష్ స్వామి, సందీప్, సుబ్బారెడ్డి, భాను తేజ, ఏఎన్ఆర్ సాయి పలువురు భక్తులు పాల్గొన్నారు...

# దాహం దాహం దాహం

- **కొత్త శివగిరి ఆది ఆంధ్రవాడలో త్రాగునీటి కష్టాలు..!**
- **బోరు మోటారు రిపేరై 3 రోజులు.. పట్టించుకోని అధికారులు**

ప్రజాభూమి ప్రతినిధి – పిచ్చాటూరు :



మండలం లోని కొత్త శివగిరి గ్రామంలోని ఆది ఆంధ్రవాడలో త్రాగునీటి సమస్య తీవ్రంగా మారింది. గ్రామంలో ఉన్న త్రాగునీటి బోరు మోటారు రిపేరై మూడు రోజులవుతున్నా ఇప్పటివరకు మరమ్మతులు చేయకపోవడంతో ప్రజలు నీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. త్రాగునీటి కోసం ఇళ్ల నుంచి బయటకు వెళ్లి నీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడటంతో వృద్ధులు, మహిళలు, చిన్నారులు ఎక్కువ ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. గ్రామ ప్రజలు పలుమార్లు తెలియజేసినా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో తక్షణమే స్పందించి బోరు మోటారును బాగుచేసి త్రాగునీటి సరఫరా పునరుద్ధరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# చంద్రగిరిలో కుష్టు వ్యాధిపై అవగాహన ర్యాలీ - వైద్యాధికారి డాక్టర్ బొల్లినేని కుసుమ..!

ప్రజాభూమి ప్రతినిధి,చంద్రగిరి:

కుష్టు వ్యాధి రహిత సమాజమే లక్ష్యంగా చంద్రగిరి మండల కేంద్రంలో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రగిరి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బొల్లినేని కుసుమ మాట్లాడుతూ,



కుష్టు వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తిస్తే అంగవైకల్యాన్ని పూర్తిగా నివారించవచ్చని పేర్కొన్నారు. వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు మరియు అంగన్వాడీ కార్యకర్తలతో కలిసి నిర్వహించిన ఈ ర్యాలీలో కుష్టు వ్యాధి పట్ల ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించేందుకు నినాదాలు చేశారు. ముఖ్య అంశాలు: ప్రభుత్వ ఆసుపత్రుల్లోఉచిత చికిత్స తో లభించేఎం డి టి మందుల ద్వారా 6 నుండి 12 నెలల్లో వ్యాధిని నయంచేయవచ్చుని,స్పర్శ లేని మచ్చలు, చర్మంపై నొప్పిలేని బొడిపెలు, చేతులు కాళ్లలో తిమ్మిర్లు మరియు కనుబొమ్మలు రాలిపోవడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే పరీక్ష చేయించుకోవాలి.కుష్టు వ్యాధిగ్రస్తులపై వివక్ష చూపడం చట్టరీత్యా నేరం. వారిని ప్రేమతో ఆదరించి, వారు సాధారణ జీవితం గడిపేలాప్రతిఒక్కరూ సహకరించాలి.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైద్య సిబ్బంది గ్రామాల వారీగా సర్వే నిర్వహించి, అనుమానిత లక్షణాలు ఉన్నవారికి తక్షణమే చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని డాక్టర్ కుసుమ ఆదేశించారు. కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్నవారు భయపడకుండా ముందుకు వచ్చి చికిత్స పొందాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# ప్రజాభూమి

జనరల్

శనివారం, జనవరి 31, 2026



## రఘువీరారెడ్డికి గాంధేయవాది జాతీయ పురస్కారం-2026

ప్రజాభూమి, హిందూపురం టౌన్
గాంధేయ సిద్ధాంతాల ప్రచారానికి గుర్తింపుగా మాజీ మంత్రి రఘువీరారెడ్డికి "గాంధేయవాది జాతీయ పురస్కారం-2026" ప్రదానం చేశారు. అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ అధ్య క్షులు కల్లూరు ఉమర్ ఫారూఖ్ ఖాన్ ఈ సత్కా రం అందజేశారు. నీలకంఠా పురం నుండి హిందూపురం గాంధీ వృత్తం వరకు జరిగిన గాంధేయ పాదయాత్ర ముగింపు సందర్భంగా అవార్డు అందజేశారు. మత సామరస్యం, సోదరభావం, గాంధేయ మార్గం



దేశానికి అవసరమని ఉమర్ ఫారూఖ్ ఖాన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోనల్లపురెడ్డి (మాజీ ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్), లైఫ్ వరల్డ్ ఉదయ్ కుమార్, బాబా ఫక్రుద్దీన్ (గుండుభాయ్), దళిత హక్కుల పరిరక్షణ సమితి నాయకులు హనుమంతు, ఎస్సీ నాయకులు రామ్మూర్తి, బహుజన నాయకులు, న్యాయవాది శివరామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు శ్రీధర్, రవూఫ్, జమీల్, వైఎస్సార్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి, బాలాజీ మనోహర్, అమానుల్లా, రహమత్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కార ధ్యేయమే వైకాపా లక్ష్యం

### ప్రజా దర్బార్ లో ఎంపీ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల
అభివృద్ధి సమస్యలను గాలికి వదిలేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని, 19 నెలల్లో రాష్ట్రంలో ఎక్కడ అభివృద్ధి జరిగిందని,కమిటీలతోనే పార్టీ బలోపేతం అవుతుందని, జరగబోయే ఎన్నికల్లో ప్రతి ఒక కార్యకర్త సైనికుల్లా పనిచేసే కూటమి కుట్రలను తిప్పి కొట్టాలని, రైతులను దగా చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని ప్రజా సమస్యల పరిష్కారమే వైకాపా లక్ష్యం అని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. శుక్రవారంఆయన నివాస ప్రాంగణంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వమే అని చేతల ప్రభుత్వం కాదని ఆయన అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఇంతవరకు నెరవేర్చ కపోవడం దారుణం అన్నారు . రైతుల సమస్యలను గాలికి వదిలేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నా రు.రైతన్న పండించిన పంటకు గిట్టుబాటు ధర కూడా ప్రభుత్వం కల్పించలేదని ఆయన అన్నారు.ఎన్నికలకు ముందు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇవ్వకపోవడం ఏమిటి అన్నారు. నిరుద్యోగులు నిరుద్యోగ భృతి కోసం ఎదురుచూ స్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు నుండి పెండింగ్లో ఉన్న పనులు ఇంతవరకు పూర్తి చేయడం లో విఫలమైందన్నారు.

జగనన్న రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు నిర్మిస్తే వాటిని కూడా ప్రైవేట్ పరం చేయాలని కూటమి ప్రభుత్వం చూడడం దారుణమన్నారు. గత ప్రభుత్వంలోనే ఐదు మెడికల్ కాలేజీలు పూర్తి కావడం జరిగింద న్నారు.వచ్చిన మెడికల్ సీట్లను వెనక్కి పంపించిన ఘనత కూటమి ప్రభుత్వం చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. పేద ప్రజల ఉసురు చంద్రబాబు నాయుడుకు కూటమి నాయకులకు తగులుతుందన్నారు. మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం చేస్తే వైకాపా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు జరుగుతూనే ఉంటాయన్నారు. కూటమి కుట్రలను తిప్పికొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అంతకు ముందుగా పులివెందులనియోజకవర్గం ప్రజలు ఇతర ప్రాంతాల ప్రజలు ఆయననుకలిసి వినతిపత్రాలను అందజేశారు. మరి కొంతమంది సమస్యలను ఆయనకు నేరుగా వివరించారు. ఆయన వారి సమస్యలను సావాదానంగా విని వారి సమస్య లను పరిష్కరింపజేసేందుకు కృషి చేస్తా అన్నారు. మరి కొంతమంది సమస్యలను అధికా రులతో చరవాణిలో మాట్లాడి పరిష్కరింపజేశారు.

## పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు మానవతా చేయూత



ప్రజాభూమి బ్యూరో అన్నమయ్య జిల్లా
పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు మానవతా చేయూతనందిస్తుందని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ బాలసుబ్రమణ్యం పేర్కొన్నారు శుక్రవారం స్థానిక ఏపీ మోడల్ స్కూల్లో పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించిన సౌమ్యశ్రీ తేజశ్రీ వెంకట సాయి కుమార్తెలకు ప్రశంసాపత్రాలు బహుమతులు అందజేశారు ఈ సందర్భంగా బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ మార్చిలో జరగబోవు 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో మండల స్థాయిలో మంచి మార్కులు వచ్చిన వారికి మానవతా తరఫున నగదు బహుమతులు అందజేస్తామన్నారు అంతేగా కుండా పేద విద్యార్థులకు పై చదువుకోవడానికి మానవత 25వేల నుంచి 50 వేల రూపా యలకు సహాయం చేస్తామని ఆయన అన్నారు అంత కాకుండా ప్రతి ఏటా మానవతా తరఫున నిరుపేద లకు అనారోగ్యతో బాధపడే వారికి పేద విద్యార్థులకు తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందజేస్తా మని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మానవత మండల అధ్యక్షుడు మాజీ ఎంపీపీ ఉమా పతి రెడ్డి మానవతా సభ్యులు పకీరయ్య శివయ్య ఉపాధ్యాయుడు జాఫర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు అభినందనీయమైనవి

- డాక్టర్ ఎన్.తులసి రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె
మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు అభినందనీయమైనవి అని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నరెడ్డి తులసి రెడ్డి అన్నారు. శుక్రవారం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ వేంపల్లి శాఖ వారు దివ్యాంగుడైన బ్రహ్మానంద రెడ్డికి ఎలక్ట్రిక్ ట్రై సైకిల్ ఉచితంగా బహుకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా.తులసి రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ మానవ సేవయే మాధవసేవ, పరుల సేవచే పరమాత్ముని సేవ అన్న సూక్తులను ఆచరణలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చూపి స్తున్నదని అన్నారు. నానాటికి మానవత్వం అంతరించిపోతున్న నేటి సమాజంలో మానవత్వం ఇంకా ఉంది అని మానవతా సంస్థ సభ్యులు నిరూపించడం సంతోషకరమన్నారు. అలాగే మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మండల అధ్యక్షుడు డాక్టర్. యోగీశ్వర బాబు మాట్లాడుతూ సమాజ సేవే ధ్యేయంగా పని చేస్తున్న మానవత స్వచ్ఛంద సేవా సంస్థ పేదలు, నిరుపేదల జీవితాల్లో మార్పుకు దోహదప డుతోందని అన్నారు.నిస్వార్థ సేవాభావంతో సంస్థ చేస్తున్న కార్యక్రమాలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నా యని తెలియజేశారు. ఈ



కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ చక్రపాణి రెడ్డి, సభ్యులు చల్లా బాలాజీ, రామ మోహన్ రెడ్డి, డా.రంగయ్య, సుభాష్, ఈశ్వర్, దిలీప్ కుమార్, డా. సుబ్రహ్మణ్యం, నాగేశ్వ రరావు, వెంకటేశు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, రవీంద్రనాథ్ రెడ్డి, నామా వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం కుంభకోణంలో ఆస్తు ల జప్తుకు గ్రీన్ సిగ్నల్

### రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం ప్రశంసనీయ

### న్యాయవాది బి.పాల్ సుధాక ర్

ప్రజాభూమి, కడప సిటీ:



శుక్రవారం తన కార్యాలయం ఏర్పాటుచేసిన విలేకర్ల సమా వేశంలో న్యాయవాది బి పాల్ సుధాకర్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 2019-2024 కాలంలో అమలైన మద్యం విధానంలో చోటు చేసుకున్న భారీ అక్రమాలు, అవినీతి, కమిషన్లు,కిక్‌బ్యాక్‌ల వ్యవహా రంలో అక్రమంగా సంపాదించి న ఆస్తులను జప్తు చేయడాని కి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం న్యాయానికి దారి చూపే కీలక అడుగు అని అడ్వకేట్ బి. పాల్ సుధాకర్ ప్రశంసించారు.హోం శాఖ ద్వా రా ప్రభుత్వ ప్ర త్యేక కార్యదర్శి గుడి విజయ్ కుమార్ జారీ చే సిన ప్రభుత్వ ఉత్తర్వు నెం.27 ప్రకారం,ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ జ నరల్ ఆఫ్ పోలీస్,మంగళగిరి వాళ్లు సమర్పించిన నివేదిక ఆధారంగ ఈ చర్యలు చేపట్ట డం హర్షనీయం అన్నారు.డి జీపీ నివేదిక ప్రకారం,క్రైమ్ నెం.21/2024 కేసులో నింది తులపై మద్యం విధానం అమ లులో మాన్యువల్ ఓ ఎఫ్ ఎ స్ జారీ, నిర్దిష్ట బ్రాండ్లకు లబ్ధి చేకూర్చడం,ధరల అక్రమ పె ంపు,ప్రభుత్వాధికారుల నిర్ణ యాల ద్వారా కొందరికి అను చితఆర్థి కలాభాలుకల్పించడం వంటి తీవ్రమైన ఆరోపణలున మోదయ్యాయి. ఈ క్రమంలో నేర ఆదాయంతో కొనుగోలు చేసిన అనేక స్థిర ఆస్తులు గు ర్తించబడ్డాయి.దీనిలో ప్రధాననిందితుడు కేసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఏ-1తన అక్రమ ఆదాయ ంతో,తన భార్య దివ్య రెడ్డి పై రెడ్డి పేరిట అధిక విలువ గల విల్లాలు,ప్లాట్లు కొనుగోలు చే సి,మార్కెట్ విలువకు భిన్నమ గా తక్కువ రిజిస్ట్రేషన్ విలువ చూపించి అక్రమ నగదునుదా చినట్లు దర్యాప్తులో వెలుగు లోకి వచ్చిందని తెలిపారు.జూబ్లీహిల్స్,గండిపేట, పప్ప లగూడ వంటి ప్రాంతాల్లో కోట్ల రూపాయల విలువైన ఆస్తులు అండర్ వాల్యుయేషన్ చేసి కొనుగోలు చేయడం నేర పద్ధ తిగా గుర్తించబడిందన్నారు.క్రిమినల్ లా అమెండ్మెంట్ ఆర్డినెన్స్1944లోని సెక్షన్లు 3,4 ప్రకారం, సంబంధిత స్థిర, చర ఆస్తులను జప్తు చేయాల ని ప్రభుత్వం అడ్-ఇంటిరిమ్ ఉత్తర్వులు జారీ చేయడం ప్ర జా ప్రయోజనానికి అనుకూల మని పేర్కొన్నారు. విజయవాడలోని ప్రత్యేక న్యాయస్థానం లో జప్తు కోసం దరఖాస్తు సె యడానికి సిఐడి అధికారుల ను అధికృతం చేయడం చట్ట బద్ధమైన, సాహసోపేతమైన నిర్ణయమని అన్నారు.ఈ నిర్ణయం ద్వారా అవినీతికి తా వు లేదనే స్పష్టమైన సందేశం సమాజానికి చేరుతుందని, నేరాల ద్వారా సంపాదించిన ఆస్తులు ఎంత కాలమైనా త ప్పించుకోలేరని నిరూపించడం ఆయన అభిప్రాయపడ్డారు.ఇలాంటి చర్యలు కొనసాగితే ప్ర జలకు న్యాయంపై విశ్వాసం మరింత బలపడుతుందని బి పాల్ సుధాకర్ తెలిపారు.

## మ్యాథమెటిక్స్ సైన్స్ లో సాధన చేస్తే జీవితంలో మంచి భవిష్యత్తు

ప్రజా భూమి బ్యూరో అన్నమయ్య జిల్లా



10 తరగతిలో మ్యాథమెటిక్స్ సైన్స్ లో సాధన ఉంటే మంచి భవిష్యత్తు ఉంటుందని ఎంపీడీవో రెడ్డయ్య పేర్కొన్నారు శుక్రవారం స్థానిక ఏపీ మోడల్ స్కూల్ 10వ తరగతి విద్యార్థులతో ఆయన సమావేశమ య్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఫ్ ఏ 1ఎఫ్ ఏ 2 ఎఫ్ ఏ 3 పరీక్షల్లో ఫలితాల గురించి విద్యార్థులతో మాట్లాడారు సబ్జెక్టుల వారిగా అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చిలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ఉంటాయని మీరు దృష్టిలో పెట్టుకొని విద్యార్థులు రాత్రింబవులు కష్టపడితే మంచి ఫలితాలు వస్తాయన్నారు పదవ తరగతి లోనే పునాది గట్టిగా ఉంటే జీవితంలో మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు ప్రతి సబ్జెక్టులోని సబ్జెక్టులను సాధన చేస్తే సాధన చేస్తే పరీక్షలు నిర్భయంగా రాయచ్చు ఆయన అన్నారు ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు అన్నిటిలోనూ మిన్నగా వస్తున్నారని ఈ ఏడాది పరీక్షలు కొడకా మండల స్థాయిలో మంచి ఫలితాలు సాధించాలన్నారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ చక్రే నాయక్ ప్రిన్సిపాల్ వారాల రమేష్ శివరామకృష్ణ విద్యార్థులు పాల్గొన్నారు .

## జంతు సంరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత..

### బాల్య దశ నుండే మూగజీవాల సంరక్షణ పై అవగాహన అభినందనీయం...

### జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ..



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
జంతు సంరక్షణ ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలని చిన్నతనం నుండే మూగజీవుల సంరక్షణపై అవగాహన కలిగి ఉండడం అభినందనీ యమని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు.జంతు సంరక్షణ పక్షోత్సవాలను పుస్కరించుకుని పశు సంవర్ధక శాఖ అధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు జంతు సంరక్షణ అంశంపై నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు శుక్రవారం జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ప్రశంసా పత్రాలు జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జంతువులపై జంతువులపై క్రూరత్వ నివారణ చట్టం పటిష్ట అమలు వీధులల వెంట తిరిగే పశువులను గురించి వాటిని పశువుల షెడ్లు ఏర్పాటు చేసి వాటిని సంరక్షించడం వేసవి కాలంలో ఆవాసా ప్రాంతాలలో నీటి తొట్టెల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం వంటి జంతు సంక్షేమ చర్యల పట్ల విద్యార్థులలో పూర్తి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. తద్వారా బాబితారలకు జంతువుల సంరక్షణకు పూర్తి చర్యలు తీసుకున్న వారమవుతామన్నారు. జంతు సంరక్షణపై పాఠశాల మండల జిల్లా స్థాయిలో విద్యార్థులకు వ్యాస రచన క్విజ్ వకృత్వం పోటీలు నిర్వహించడం అభినంద నీయమన్నారు. పోటీలలో విజేతలకు అభినందిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.పోటీలలో జిల్లా స్థాయిలో ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందిన విజేతలైన నందిగామ పాఠశాల విద్యార్థి ఎస్ కె సాహెబ్, చందర్లపాడు పాఠశాలకు విద్యార్థిని ఎం శ్రీలేఖ, విజయవాడ సివిఆర్ హైస్కూల్ విద్యార్థులు బి. షర్మిల, ఎస్ శ్రీవల్లి, ఎం రాజవెంకట్, వీర్లపాడు మండలం దొడ్డదేవరపాడు పాఠశాల విద్యార్థులు ఎస్ సాయి ఉత్తజ్, పి. రోహిత్ కుమార్, పి. సాయి జస్వత్లకు కలెక్టర్ ప్రశంసా పత్రాలు జ్ఞాపికలను అందజేశారు.



## హిందూ తత్వం, దైవ విశ్వాసాలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

### అలాంటి వారికి కఠిన చర్యలు తప్పవు!

### రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ జాతీయ అధ్యక్షులు యర్రపు రెడ్డి సురేంద్ర రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల
హిందూతత్వం దైవ విశ్వాసాలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని అలాంటి వారికి కఠిన చర్యలు తప్పవని, రెడ్డి కమ్యూనిటీ డెవల ప్మెంట్ సొసైటీ జాతీయ అధ్యక్షుడు ఎర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి,జాతీయ వర్కింగ్ అధ్యక్షులు గిరిధర్ రెడ్డి, రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు లెక్కల మణికంఠ రెడ్డి లు అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామివారి లడ్డూ ప్రసాదం వంటి అత్యంత పవిత్రమైన అంశంపై ఆధారరహిత ఆరోపణలు, తప్పుడు ప్రచారాలు చేయడం కోట్లాది మంది భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసే విషయం అన్నారు. జంతు కొవ్వు కలుపుతున్నా రనే అపోహలను వ్యాప్తి చేసి భక్తుల్లో అనవసర ఆందోళన కలిగించడం దురదృష్టకరం అన్నారు. విచారణలు, అధికారిక స్పష్టీకరణల తర్వాత అలాంటి ఆరోపణలకు ఆధారాలు లేవని వెల్లడైన నేపథ్యంలో కూడా ఈ అంశాన్ని వక్రీకరించడం తగదు అన్నారు. ఈ తరహా విషయాల్లో నిజానిజాలు నిర్ధారించుకోవాల్సిన అవసరాన్ని భారత సుప్రీంకోర్టు కూడా పలు సందర్భాల్లో గుర్తు చేసింది అని తెలిపారు.నిర్ధారణ లేకుండానే అప్పటి బాధ్యులపై ఆరోపణలు చేయడం సరికాదు అన్నారు. ఆ సమయంలో బాధ్యతలు నిర్వహించి న మాజీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి ని లక్ష్యంగా చేసుకుని నిందలు వేయడం అన్యాయం అన్నారు. అదేవిధంగా రోజా గురించి వ్యక్తిగతంగా అవమాన కర వ్యాఖ్యలు చేయడం, అసభ్యంగా మాట్లాడడం అత్యంత ఖండనీయమైనది అన్నారు. రాజకీయ భేదాలు ఉండవచ్చు, కానీ వ్యక్తిగత దూషణలు సమాజానికి హానికరం అన్నారు.హిందూ ధర్మంలో ఆరాధ్యమైన దేవతలు, ఆలయాలు, సంప్రదాయా ల గురించి తక్కువ చేసి మాట్లాడటం ఎవరికీ శ్రేయస్కరం కాదు అని తెలిపారు.

పవిత్ర దైవ స్వరూపాల గురించి అనుచిత వ్యాఖ్యలు చేయడం భక్తుల విశ్వాసాలపై నేరుగా దెబ్బ కొట్టినట్టే అన్నారు. భక్తి విషయాల్లో సంయమనం, గౌరవం అత్యవసరం అన్నారు.అందువల్ల హిందూ తత్వం మీద గానీ, శ్రీ వెంకటేశ్వర స్వామివారి లడ్డూ ప్రసాదంపై గానీ తప్పుడు ప్రచారాలు చేసిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుని వారు కోరారు. అవసరమైతే వెంటనే అరెస్టులు చేసి, భవిష్యత్తులో ఎవరూ ఇలాంటి అసత్య ప్రచారాల కు ముందుకు రాకుండా ప్రభుత్వం తీవ్రంగా వ్యవ హరించాలని మేము స్పష్టంగా కోరుకుంటున్నాము అన్నారు. హిందూ సంఘాలవారు కూడా ఈ విషయాన్ని తీవ్రంగా తీసుకుని, భవిష్యత్తులో ఎవరూ హిందూ ధర్మం, దేవాలయాలు, దైవ విశ్వాసాలపై అనుచిత వ్యాఖ్యలు చేయకుండా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది అన్నారు. సమాజంలో అవగాహన కల్పిస్తూ, భక్తుల విశ్వాసా లను కాపాడే దిశగా ముందుకు రావాలి అన్నారు. భక్తుల విశ్వాసాలను కాపాడటం, దేవాలయాల గౌరవాన్ని నిలబెట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఎవరైనాఎంత పెద్ద నాయకులైనా, ఎంత పెద్ద హోదాలో ఉన్నవారైనా—ధర్మం, దైవ విశ్వాసా లను దెబ్బతీసేలా మాట్లాడితే సమాజం సహించ దు అన్నారు. పరస్పర గౌరవం, బాధ్యతా యుతమై న మాటలు, నిజాల ఆధారంగా మాట్లాడటం ద్వారానే మన సంస్కృతి, విశ్వాసాలు రక్షించబ డతాయి అన్నారు.

## ఫిబ్రవరి నెలలోపు ఈ క్రాప్ బుకింగ్ తప్పనిసరిగా చేయాలి

జె డి ఏ శివనారాయణ

ప్రజాభూమి బ్యూరో అన్నమయ్య జిల్లా
రబీలో సాగు చేసిన అన్ని పంటలకు ఫిబ్రవరి నెల ఆఖరిలోపు ఈ క్రాఫ్ట్ బుకింగ్ తప్పు జరిగే చేయించాలని జెడిఎ శివనారాయణ పేర్కొన్నారు శుక్రవారం లక్కిరెడ్డిపల్లి మండలంలోని రెడ్డివారిపల్లి దండోలపల్లి గ్రామాలలో పర్యటించి వరి పంటను ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఈ రబీకి ఏఏ పంటలు సాగు చేశారు ఎన్ని ఎకరాల్లో పంట సాగు చేశారని వ్యవసాయ అధికారులు అడిగారు లక్కరెడ్డిపల్లి మండలంలో ఈ రబీకి 2100 ఎకరాలలో పంటలు సాగు చేశారని సాగుచేసిన ప్రతి పంటకు 90% ఈక్రాప్ బుకింగ్ చేశామని ఏవో రాజకుమారి జెడిఎ దృష్టికి తీసుకెళ్లారు ఈ సందర్భంగా జేడీఏ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో వెలిగల్లు ప్రాజెక్టు నీరు ఉన్నాయని ప్రతి రైతు ఏదో ఒక పంట సాగు చేసుకుంటున్నారని రైతులను ఇబ్బందులు పెట్టకుండా సాగు చేస్తున్న ప్రతిపంట ఈ క్రాఫ్ట్ బుకింగ్ చేయించాలన్నారు అంతేకాకుండా పంట సాగు చేసిన ప్రతి రైతు నుంచి ఈ కేవైసీ చేయించాలన్నారు సకాలంలో రైతులకు ఎరువులు అందించే విధంగా చూడాలన్నారు అన్ని ఎరువులు అందుబాటులో ఉన్నాయని రైతులను ఇబ్బంది పెట్టకుండా ఎరువులు విత్తనాలు అందించాలన్నారు ఎరువుల దుకాణాలలో అక్రమాలు జరగకుండా నకిలీ ఎరువులు విక్రయించకుండా తగు చర్యలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు రైతులకు అందుబాటులో ఉండి పంట సాగు విధానము సలహాలు సూచనలు రైతులకు అందించాలని వ్యవసాయ అధికారులకు సూచిం చారు ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది అసిస్టెంట్ అగ్రికల్చర్ అధికారులు పాల్గొన్నారు .



Printed by MK PUBLICATIONS AND OFFSET PRINTERS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at visakhapatnam and published at D. No.k31-27-31/3,oppsite pavanpublic school,duvvada station road,kurmnnapalem, visakhapatnam, editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1888.cell:9502116677.

# ఇంటి కంటే పాఠశాలే... ఆమాష్టారుకు అమిత ప్రేమ

- విద్యార్థులే ఆయన కుటుంబం
- నేటి ఉపాధ్యాయ తరానికి ఆదర్శంగా నిలిచిన భవానిప్రసాద్ మాస్టారు




**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

పాఠశాల సమయం తర్వాత ఏమాత్రం సమయం దొరికిన ప్రైవేట్లు చెప్పుకోవడం ద్వారానో, రీల్స్ చేసుకోవడం ద్వారానో, ఫైనాన్స్, ఏజెన్సీ ల ద్వారానో జీతం కాకుండా అదనపు ఆదాయం సంపాదించుకునే మార్గాలు వెతుక్కునే ఉపాధ్యాయులను ఎందరునో మనం చూస్తుంటాం. కానీ ఇందుకు భిన్నంగా ఉంటారు పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు పట్టణంలోని వివర్స్ కాలనీ జి వి ఎస్ వి ఆర్ ఆర్ ఎం మున్సిపల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయపూడి భవాని శంకర్ ప్రసాద్ మాస్టారు. ఉదయం లేచినది మొదలు రాత్రి నిద్ర పోయే వరకు ఆయన ఆలోచనలన్నీ పాఠశాల, విద్యార్థుల అభివృద్ధి గురించే అంటే ఆయన మనస్తత్వం అని అర్థం చేసుకోవచ్చు. భవాని శంకర్ ప్రసాద్ మాస్టర్ విద్యార్థులని ఆయన సొంత కుటుంబంగాను, పాఠశాల ని సొంత ఇల్లుగా భావిస్తున్నారు అంటే ఉద్యోగ జీవితం పట్ల ఆయన మమకారాన్ని అర్థం చేసుకోవచ్చు అని పలువురు వ్యాఖ్యానించడం విశేషం.

**పాఠశాల అభివృద్ధి ఇలా::**

భవాని ప్రసాద్ మాస్టారు తన పని చేసే పాఠశాలను కార్పొరేట్ స్కూల్ మాదిరిగా రూపురేఖలు మార్చేశారు. ఓ ప్రభుత్వ పాఠశాలకు స్టీల్ అక్షరాలతో పాఠశాల పేర్లు సొంత సొమ్మును ఖర్చు చేసి వ్రాయించారంటే దాన్నిబట్టి పాఠశాల అభివృద్ధి చేయాలని తపన ఏ మేరకు ఉందో అర్థం చేసుకోవచ్చు. అలాగే పాఠశాల వరండా అంతా నీట్ గా దాతలను పట్టుకుని వారి విరాళంతో టైల్స్ వేయించారు. గోడలన్నీ సూక్తులతో నింపేశారు. పాఠశాల చుట్టూ సొంత ఖర్చుతో మట్టిని తోలించి మెరక చేయించి, అరటి చెట్లు, మొక్కలు నాటి గార్డెనింగ్ చేయించారు. ప్రతిరోజు సాయంత్రం స్కూలు వదిలిన తర్వాత ఆ మొక్కలకు స్వయం గా నీళ్లు పోసి పెంచుతుంటారు. ఈ విధంగా కార్పొరేట్ స్కూల్ ను తలపించే విధంగా పాఠశాల పరిసరాల పరిశుభ్రత చేయించడంతో విద్యార్థులు కూడా ఈ స్కూల్లో జాయిన్ అవ్వడానికి శ్రద్ధ చూపడం గొప్ప విశేషం.

**విద్యార్థుల ఆరోగ్యం,చదువుల పట్ల ప్రత్యేక శ్రద్ధ:**

పాఠశాల అభివృద్ధి ఒకవైపు చూసుకుంటూ, మరువైపు విద్యార్థులు ఆరోగ్యం, చదువులు పట్ల కూడా శ్రద్ధ చూపించడం భవాని శంకర్ ప్రసాద్ మాస్టారు ఉన్నత వ్యక్తిత్వం అని పలువురు చెబుతున్నారు . విద్యార్థుల్లో ఎవరికైనా ఆరోగ్యం దెబ్బతింటే అవసరమైతే ఆయన సొంత ఖర్చులు కూడా వేసుకుని, డాక్టర్లతో మాట్లాడి రాయితీతో వైద్యం చేయిస్తుంటారు. అలాగే విద్యార్థులు చదువుల్లో వెనుక పడకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అత్యధిక మార్కులు వచ్చేలా తీర్చిదిద్దుతుంటారు భవాని ప్రసాద్ మాస్టర్.

**నేటి ఉపాధ్యాయ తరానికి ఆదర్శంగా నిలిచిన భవాని శంకర్ ప్రసాద్ మాస్టారు:**

విద్యార్థులకు చదువులోనే కాకుండా, పాఠశాల అభివృద్ధిలోనూ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని సొంత సొంత డబ్బులు కూడా లక్షల్లో ఖర్చుచేసి సేవలందిస్తున్న భవాని శంకర్ ప్రసాద్ మాస్టారు నేటి ఉపాధ్యాయ తరానికి ఆదర్శంగా నిలిచారని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. భవాని శంకర్ ప్రసాద్ మాస్టర్ను ఉపాధ్యాయులు అందరూ స్ఫూర్తిగా తీసుకుని సేవలందించాలని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## అమరవీరుల సంస్మరణ దినోత్సవం...

**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**



పాలకొల్లు పట్టణ పరిధిలో గల జీవీఎస్వీఆర్ మున్సిపల్ మోడల్ ప్రైమరీ స్కూల్ నందు మహాత్మ గాంధీ వర్ధంతి కార్యక్రమం నిర్వహించాము. పాఠశాల శాశ్వతదాత లావణ్య హాస్పిటల్ అధినేత డాక్టర్ జి స్వరూప్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ 1948 జనవరి 30న ఢిల్లీలోని బిర్లా హౌస్ లో ప్రార్థన కార్యక్రమానికి హాజర ఆగుటకు వెళుతూ హత్య చేయబడ్డాడు. వీరి జీవితం నుంచి మనం నేర్చుకోవాల్సిన కొన్ని అంశాలు చిన్నతనం నుండే చదువు ఆటల పాటలలో ముందుండాలి. నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని. మంచి నడవడిక కలిగి ఉండాలి, మానవసేవయే మాధవ సేవగా భావించాలని, నమ్మిన సిద్ధాంతానికి ఎంతటి త్యాగానికైనా సిద్ధపడాలని విద్యార్థులకు వివరించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాయపూడి భవానీ ప్రసాద్. ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## డిప్యూటీ తహసీల్దార్‌కి వినతి పత్రం అందజేత



**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

ఎస్టియు రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపుమేరకు ఉపాధ్యాయులకు న్యాయంగా రావలసిన ఆర్థిక పరమైన డిమాండ్ల సాధన కోసం ఎస్టియు రాష్ట్ర సంఘం ప్రకటించిన దశల వారి పోరాట కార్యక్రమం లో భాగంగా ఎమ్మార్వోలకు వినతిపత్రం అందజేసే కార్యక్రమం లో భాగంగా పాలకొల్లు మండలం ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర నిరసన కార్యక్రమం నిర్వహించబడింది వినతిపత్రం ఎమ్మార్వో కి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి గుత్తుల శ్రీనివాస్ , పాలకొల్లు పట్టణ అధ్యక్షులు ఆర్ . భవానీ ప్రసాద్,ప్రధాన కార్యదర్శి డి .రాజ కుమార్,పాలకొల్లు మండల ప్రధాన కార్యదర్శి ఈద డేవిడ్ ప్రసాద్, అధ్యక్షులు గలవిల శ్రీనివాస్ , జిల్లా ఉపాధ్యక్షులు కే .దానేశ్వర రావు,ఎస్ టి యు కార్యకర్తలు పాల్గొని డిప్యూటీ తహసిల్దార్ ఎన్ .బి .కే దుర్గ కి వినతి పత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు.

## మొక్కజొన్న పంటలో రైతులు నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలి



**ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయిగూడెం**

మొక్కజొన్న పంటలో రైతులు నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలని ఎ ఓ ఎం.ప్రియాంక చెప్పారు.సీతప్పగూడెం,విప్పలపాడులలో పంటలను శుక్రవారం ఎ వో ప్రియాంక సందర్శించారు. ఈ సందర్భంగా ప్రియాంక మాట్లాడుతూ మొలకశాతం సంతృప్తికరంగా ఉన్నట్లు తెలిపారు. రైతులు మొలక శాతం, సస్యరక్షణకు కావలసిన సలహాలకు సంప్రదించవచ్చని చెప్పారు. మొక్కజొన్న పంటలో జింకు లోపం నివారణకు 0.1% జింక్ సల్ఫేట్ ను రెండు గ్రాములు/ ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని తెలిపారు. రైతులు సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టి అధిక దిగుబడులను సాధించాలని అన్నారు.ప్రతి రైతు పంట నమోదు చేయించుకోవాలని తెలిపారు. ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలతో పాటు, సాగు అలాగాహన కార్యక్రమాలను కూడా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## దిగమర్రు, పెదమామిడిపల్లిలలో 100 కేవీ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్‌లు ప్రారంభం

**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**



పాలకొల్లు మండలం దిగమర్రు దిగమర్రు గ్రామ రాపాక పేటలో 100కేవీ , పెద్దమామిడిపల్లి దుర్గమ్మ గుడి ప్రాంతంలో 100కేవీ విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్లను కూటమి నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దిగమర్రు పెద్ద మామిడిపల్లి గ్రామాల్లో విద్యుత్ లో వోల్టేజ్ సమస్యను తీర్చేలా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను మంత్రి రామానాయుడు మంజూరు చేశారని, అందుకు గ్రామస్తులు తరపున కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాపాక నగేష్ కరుణాకర్, ఏ ఎం సి చైర్మన్ కోడి విజయ భాస్కర్, ఏ డి ఈ సి హచ్ .రామ కృష్ణ,ఏ ఈ ఎల్. శ్రీనివాస్, నాయకులు పాముల రజని కుమార్, కౌరు సందీప్ కుమార్, నెక్కంటి ఆదినారాయణ, సాగ సత్యనారాయణ, తమ్మినీడి చంద్రశేఖర్, రాపాక దేవిద్రాజు, తమ్మనీడి సాయి,, బండి పెద్దిరాజు, గుబ్బల కృష్ణమోహన్, బండి మహేశ్వరరావు, కడలి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణ దశలో ఉన్న పెట్రోల్ బంకును పరిశీలించిన డి ఎల్ పి ఓ.

**ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయిగూడెం**



మండలంలోని నందాపురం సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న పెట్రోల్ బంకును డివిజనల్ పంచాయతీ అధికారి ఎ వి. సుబ్బరామన్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా తనను కలిసిన స్థానిక విలేకరులతో డి ఎల్ పి ఓ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తన పరిధిలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న పెట్రోల్ బంకు నిర్మాణాలను పరిశీలించి, పన్నులను నిర్ధారణ చేయనున్నట్లు చెప్పారు. ఈయన వెంట గ్రామ కార్యదర్శి విమలాదేవి, తదితరులు ఉన్నారు.

## 5.90 లక్షలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

**ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి**



పేదల ఆరోగ్య భద్రతకు కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పూర్తి భరోసా కల్పిస్తున్నామని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు.శుక్రవారం జీలుగుమిల్లి మండలంలో నిర్వహించిన కార్యక్రమం లో భాగంగా, ఏడుగురు లబ్ధిదారులకు సుమారు రూ.5 కోట్ల 92 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేద కుటుంబాలకు ఆరోగ్య సమస్యలు ఆర్థిక భారంగా మారకుండా ప్రభుత్వం నిరంతరం అండగా నిలుస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సహాయ నిధులు అందేలా కృషి చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, కూటమి నాయకులు కోన కుమార్ బాబు, రాయి సుబ్బారావు, తమ్మన సాంబశివరావు, బుడిపుట్టి చిరంజీవి, తమ్మన నాగేశ్వరావు, అలవాల గగిరెడ్డి, అక్కిసెట్టి విజయప్రసాద్, కోనేటి హనుమంతరావు, బొర్రా సురేష్, దుర్గారావు, పద్మారావు, ఉలవలు శివ, చామన శేఖర్, నారగాని నరేంద్ర, కక్కిరాల శ్రీను, కాగితాల సూర్యతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వడలివానిపేట పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణానికి శంకుస్థాపన



**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

పాలకొల్లు పట్టణ 31 వ వార్డు వడలివాని పేటలో రూ 3.60 లక్షలతో మరుగుదొడ్ల నిర్మాణానికి ఆ ప్రాంత వాసులతో కలిసి కూటమి నాయకులు కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పాలకొల్లు నియోజకవర్గంలో అన్ని పాఠశాలల్లో మౌలిక సౌకర్యాలు కల్పించే దిశగా మంత్రి రామానాయుడు నిధులు మంజూరు చేస్తున్నారని అందుకు కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెచ్చెట్టి బాబు, తులా రామలింగేశ్వర రావు,,జక్కంపూడి కుమార్, ఉన్నమట్ల కబర్ధి,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు



**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు లో శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. సంఘ అధ్యక్షుడు రేపాక ప్రవీణ్ భాను గాంధీ విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ లీలా భావన్నారాయణ, మాటూరు వీర వెంకట నరసింహమూర్తి, నాలంబాపిరాజు, ఎస్ కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని హార్టికల్చర్, కోకో హబ్‌గా రూపొందిస్తాం

- కోకో పంటకు ఆయిల్ పామ్ పంట రీతిలో గిట్టుబాటు ధర కల్పించేందుకు కొత్త చట్టాన్ని తీసుకువస్తాం
- నాణ్యమైన కోకో ఉత్పత్తిపై రైతులకు అవగాహన కలిగిస్తున్నాం
- త్వరలో విజయవాడలో అంతర్జాతీయ హార్టికల్చర్ కాంక్లేవ్ సదస్సు నిర్వహిస్తాం
- ఉద్యానవన పంటల అభివృద్ధి దిశగా రాష్ట్రం
- ఏలూరులో రాష్ట్ర స్థాయి కోకో కాంక్లేవ్ సదస్సును ప్రారంభించిన వ్యవసాయ శాఖా మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు

**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

రాష్ట్రాన్ని హార్టికల్చర్, కోకో హబ్ గా తీర్చిదిద్దేలా ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చెప్పారు. స్థానిక చింతలపూడి రోడ్డులోని బాలాజీ గార్డెన్స్ ఫంక్షన్ ఫంక్షన్ హాలులో శుక్రవారం రాష్ట్ర స్థాయి కోకో కాంక్లేవ్ సదస్సును మంత్రి జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ కోకో ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము దేశంలోనే ప్రధమ స్థానంలో ఉందన్నారు. కోకో పంటను మరింత విస్తీర్ణంలో పెంచేలా రైతులను ప్రోత్సహించేందుకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన కోకో ఉత్పత్తి, సాగులో తీసుకోవలసిన మెళకువలు, మార్కెటింగ్ సౌకర్యాలు, తదితర అంశాలపై అధికారులు, ఉద్యానవన శాస్త్రవేత్తలతో కోకో అభ్యుదయ రైతులకు అవగాహన కలిగించడమే రాష్ట్ర స్థాయి కోకో కాంక్లేవ్ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. రైతుల ప్రతీ సమస్యను ముందుగానే తెలుసుకుని వాటి పరిష్కార దిశగా తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రాష్ట్ర జిఎస్డిపి లో వ్యవసాయం 50 వేల కోట్ల రూపాయలు ఉంటె ఉద్యానవన శాఖ 1. 68 లక్షల కోట్లు ఉందన్నారు. రాష్ట్రంలో రైతులకు మంచి ఆదాయం అందించేలా ఉద్యానవన పంటలకు ప్రోత్సాహం అందిస్తున్నామని, ఉద్యానవన రైతులకు డ్రిప్, స్ప్రింక్లర్లు, ఆటోమేషన్ అందిస్తున్నామన్నారు. విజయవాడలో అంతర్జాతీయ స్థాయిలో హార్టికల్చర్ కాంక్లేవ్ సదస్సును త్వరలో పెద్దఎత్తున నిర్వహించి ఉద్యానవన పంటల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ని ఏర్పాటు చేసి, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నదన్నారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ పథకానికి గత ప్రభుత్వం 7500 కోట్లు కేటాయించినప్పటికీ, 5 సంవత్సరాలలో కేవలం 1300 కోట్లు రూపాయలు మాత్రమే రైతులకు అందించిందన్నారు. తమ ప్రభుత్వం గత బడ్జెట్లో 300 కోట్లు కేటాయించి సంవత్సరకాలంలో 1200 కోట్ల రూపాయలు మార్కెట్ ఇంటర్వెన్షన్ పథకానికి రైతులకు అందించామన్నారు. రాష్ట్రంలో నాణ్యమైన కోకో ఉత్పత్తిపై రైతులకు అవగాహన కలిగిస్తున్నామని, పంట కోత అనంతరం కోకో గింజల నాణ్యత తగ్గకుండా ఉండేలా తీసుకోవలసిన చర్యలపై రైతులకు తెలియజేస్తున్నామన్నారు. దీని కారణంగా కోకో పంటకు మంచి ధర లభిస్తుందన్నారు. కోకో పంట సాగులో తక్కువ ఖర్చుతో, నాణ్యమైన పంట అధిక దిగుబడి, రైతుకు లాభసాటిగా ఉండాలన్నది ప్రభుత్వ ఉద్దేశ్యమన్నారు. కోకో కాంక్లేవ్ సదస్సును శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కలిస్తారని, నాణ్యమైన కోకో ఉత్పత్తి, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, ప్రభుత్వ, బ్యాంకర్ల సహకారం తదితర అంశాలు కాంక్లేవ్ లో తెలియజేస్తారన్నారు.

జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో 44 వేల 984 ఎకరాలలో కోకో సాగవుతూ, 10 వేల మెట్రిక్ టన్నుల పంట ఉత్పత్తి తో దేశంలోనే ఏలూరు జిల్లా ప్రథమస్థానంలో ఉందన్నారు. స్వర్ణాంధ్ర సాధనలో భాగంగా జిల్లా జిడిపి వృద్ధిలో లో ఉద్యానవన పంటల పాత్ర ప్రధానమైనదన్నారు. పంట కోత అనంతరం కోకో గింజల నాణ్యత తగ్గకుండా ఉండేలా తీసుకోవలసిన చర్యలపై రైతులకు అవగాహన కాలిస్తున్నామన్నారు. జిల్లాలో అదనంగా 1200 హెక్టార్లలో కోకో పంట వేసేలా 15 వేల మంది రైతులకు శిక్షణ అందించామన్నారు. నాణ్యమైన కోకో గింజల




సాగుపై అధ్యాయానికి జిల్లాలోని కోకో అభ్యుదయ రైతులను కేరళ, కర్ణాటక రాష్ట్రాలకు పంపించామన్నారు. జిల్లాలో 100 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాట్లలో భాగంగా 7 చాకొలేట్ పరిశ్రమలు డ్వాక్రా సంఘాలచే ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చం టి) మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో నాణ్యమైన కోకో ఉత్పత్తికి రాష్ట్ర స్థాయి కోకో కాంక్లేవ్ సదస్సులో శాస్త్రవేత్తల సూచనలు రైతులకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. గత సంవత్సరం కోకో పంటకు ధర లేనప్పుడు రాష్ట్రప్రభుత్వం కిలోకి 50 రూపాయలు అందించిందన్నారు.

దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి కోకో కాంక్లేవ్ సదస్సు శాస్త్రవేత్తలు అందించే సూచనలతో కోకో రైతులు తక్కువ ఖర్చుతో, నాణ్యమైన కోకో అధిక దిగుబడి సాధించాలన్నారు. చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ మాట్లాడుతూ కోకో ఉత్పత్తిలో దేశంలో చింతలపూడి నియోజకవర్గం ప్రథమస్థానంలో నిలుస్తుందన్నారు. విదేశాల నుండి కోకో మొక్కలు దిగుమతి చేసుకుని వినియోగిస్తే కోకో నాణ్యతనాణ్యమైన కోకో ఉత్పత్తి సాధించి, కోకో ధరలో విదేశాలతో పోటీపడవచ్చన్నారు. చాకొలేట్ ఆరోగ్యానికి మంచిదని, యూరప్ దేశాలలో సంవత్సరానికి 9 కేజీలకు పైగా చాకొలేట్ వినియోగం ఉంటె, మన దేశంలో కేవలం కేజీ మాత్రమే వినియోగిస్తున్నారన్నారు. ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు మాట్లాడుతూ దేశంలోనే అధిక కోకో ఉత్పత్తి చేస్తున్న ఏలూరు జిల్లాలో కోకో ప్రాసెసింగ్ యూనిట్లు, చాకొలేట్ పరిశ్రమలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. మన దేశంలో కోకో మొక్క 3 నుండి 4 కేజీలు కోకో గింజలు ఉత్పత్తి చేస్తుంటే, విదేశాలలో 8 కేజీల వరకు దిగుబడి వస్తుందన్నారు. నాణ్యమైన కోకో ఉత్పత్తి చేస్తే కేజీకి 150 రూపాయలకు పైగా అదనంగా ఆదాయం లభిస్తుందని, ఈ దిశగా రైతులకు అవగాహన కలిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ కమీషనర్ కె. శ్రీనివాసులు, ఏలూరు ఉద్యానవన శాఖాధికారి సాజా నాయక్, జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాషా, ఇడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఏలూరు మార్కెట్ కమిటీ చైర్మన్ మామిళ్లపల్లి పార్థసారధి, ఏలూరు ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, హార్టికల్చర్ వైస్ ఛాన్సలర్ ఉద్యానవన శాఖ అధికారులు, సిబ్బంది మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి రామకృష్ణ, ఉద్యానవన విభాగానికి చెందిన జాతీయ సంస్థల డైరెక్టర్లు / అధిపతులు , సంస్థలు , సెంటర్ అఫ్ ఎక్సెలెన్స్ (సి ఓ ఈ) ప్రతినిధులు మరియు ప్రముఖ జాతీయ బ్యాంకు ప్రతినిధులు,, కోకో ప్రాసెసింగ్ పెట్టుబడి దారులు, కోకో అభ్యుదయ రైతులు, ప్రభృతులు పాల్గొన్నారు.అనంతరం కోకో పంటలో అధిక దిగుబడి, తెగుళ్ల నివారణకు తీసుకోవలసిన చర్యలు, తదితర అంశాలపై ముద్రించిన కరపత్రాలను ఈ సందర్భంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు ని, ఎమ్మెల్యే లు, జిల్లా కలెక్టర్, హార్టికల్చర్ ఉన్నతాధికారులను దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వివిధ కంపెనీలు, బ్యాంకర్లు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను మంత్రి అచ్చెన్నాయుడు పరిశీలించారు.

## బకాయిల చెల్లింపుకు డిమాండ్ చేస్తూ తహసిల్దార్‌కు ఎస్టీయూ వినతి



ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లకు ప్రభుత్వం చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర కమిటీ ప్రకటించిన ఉద్యమ కార్యాచరణలో భాగంగా ఎస్టీయూ ఆగిరిపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో తహసిల్దార్లకు వినతి పత్రాల సమర్పణ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో పి.ఎన్.వి. ప్రసాదకు సుమారు 30 మంది ఉపాధ్యాయులతో కలిసి ఆరు ప్రధాన డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. 12వ పీఆర్సీ కమిటీ నియామకం, పెండింగ్ డీఏల విడుదల, 30 శాతం మధ్యంతర భృతి, పాత పెన్షన్ అమలు, సీపీఎస్ రద్దు, రిటైర్మెంట్ వెంటనే బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి ఎస్టీయూ నాయకులు పాల్గొన్నారు.

## సిట్ నివేదికతో వైసిపి చేసిన పాపం బట్టబయలయింది

–పోలవరం నియోజకవర్గం టిడిపి కన్వీనర్ బొరగం.



ప్రజా భూమి ప్రతినిధి–బుట్టాయిగూడెం.

విచారణ అనంతరం సీట్ దాఖలు చేసిన నివేదికలో గత వైసిపి ప్రభుత్వం చేసిన పాపం బట్టబయలైందని పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బొరగం శ్రీనివాసులు అన్నారు. పోలవరంలో శుక్రవారం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొరగం శ్రీనివాసులు నివాసంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో శ్రీనివాసులు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డు తయారీ లో కల్తీ జరిగినట్లు సిట్ నివేదికతో స్పష్టమైనట్లు చెప్పారు. కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరుని తిరుమల క్షేత్రంలో వైకాపా నాయకులు చేసిన కుంభకోణం ప్రపంచం మొత్తానికి తెలిసిందని అని అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఇక నమ్మే పరిస్థితి భవిష్యత్తులో లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సమస్యలపై సమ్మె నోటీస్ అందజేత




ప్రజా భూమి ప్రతినిధి–కుక్కునూరు

కార్మికుల సమస్యలపై ఫిబ్రవరి 12న నిర్వహించనున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఏ ఐ టి యు సి జిల్లా నాయకులు కారం ధారయ పిలుపునిచ్చారు . శుక్రవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అంగన్వాడీ వర్కర్లు సిడిపిఓ అనంతలక్ష్మికి ముందస్తు సమ్మె నోటీసు అందజేశారు కార్మికుల కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని ప్రైవేటీకరణ రద్దు చేయాలని లేబర్ కోడ్ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు వి అరజమ్మ సంగీత రాణి కౌలూరు సైదా, కె ఎంకమ్మ ఏఐటియుసి కుక్కునూరు కన్వీనర్ కొన్నే లక్ష్మయ్య బి రాము పాల్గొన్నారు.

## హెల్మెట్ ధారణతోనే ప్రాణాలకు రక్షణ



ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

నూజివీడు గ్రామీణ సీఐ రామకృష్ణ ఆధ్వర్యంలో ఆగిరిపల్లి ఎస్సై శుభశేఖర్ శుక్రవారం ఆగిరిపల్లిలో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధారణపై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనాలు నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలిపారు. హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే చిన్న ప్రమాదమే ప్రాణ నష్టానికి దారి తీస్తుందని హెచ్చరించారు. రహదారులపై వేగ నియంత్రణ పాటిస్తూ జాగ్రత్తగా వాహనాలు నడపాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, రహదారి నియమాలు తప్పనిసరిగా పాటించాలని చెప్పారు. హెల్మెట్ ధారణతో వ్యక్తిగత భద్రతతో పాటు కుటుంబ రక్షణ కూడా సాధ్యమవుతుందని సీఐ, ఎస్సై పేర్కొన్నారు.ం

## మాజీమంత్రి వేణుగోపాల్ కృష్ణని కలిసిన మాజీ ఎంపి అనురాధ.

ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం



వైఎస్సార్ సిపి మాజీ మంత్రి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాలకృష్ణ ని అమలాపురం మాజీ ఎంపీ చింతా అనురాధ రామచంద్రపురంలో ఆయన స్వగృహం వద్ద మర్యాదపూర్వకంగా కలిసిసారు. ఈమేరకు శుక్రవారం అనురాధ వేణుగోపాల్ కృష్ణని కలిసి శాలువా కప్పి సత్కరించారు . ఈసందర్భంగా ఆమే కొంతసేపు పార్టీ పట్ల ముచ్చడించారు. అనురాధ తోపాటు త్రినాద్ రెడ్డి, పలువురు వైసీపీ నాయకులు ఉన్నారు.

## మహాత్మా గాంధీ స్ఫూర్తితో జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకుందాం

ప్రజా భూమి ప్రతినిధి–కుకునూరు



మహాత్మా గాంధీ స్ఫూర్తితో గ్రామీణ పేదలకు రైతు కూలీలకు అండగా ఉన్న జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకుందాం అని సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు గాంధీ వర్ధంతి సందర్భంగా ఉపాధి హామీ చట్టం పరిరక్షణ కోసం సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కుక్కునూరు, దామరచర్ల గ్రామాల్లో నిర్వహించిన ప్రతిజ్ఞ కార్యక్రమంలో రవి పాల్గొని మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని దెబ్బతీసేలా జి రామ్ జి పథకాన్ని తీసుకురావడం గ్రామీణ పేదలపై దాడి చేయడమేనని పాత చట్టం ఎక్కువగా వ్యవసాయ కార్మికులు, కౌలు పేద రైతులు వృత్తిదారులు ఇతర గ్రామీణ పేదలకు మేలు చేస్తుందని పాత చట్టంలో కల్పించాల్సిన 100 రోజుల పని అమలు కాలేదు కొత్త చట్టంలో 125 రోజులకు పెంచామని చెప్పడం వంచించడమే నిజంగా పని దినాలు పెంచితే అయితే పాత చట్టంలోనే దాన్ని సవరించవచ్చు ఆ పని చేయకుండా ఆ చట్టాన్ని రద్దు చేయటం దుర్మార్గమని అన్నారు. పేదలకు పని హక్కును కాలరాసిన కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఈ చట్టం నుండి జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగించడానికి సిపిఎం పార్టీ వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం స్పందించి పాత చట్టాన్ని కొనసాగించాలని లేదంటే పెద్ద ఎత్తున పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎర్రం శెట్టి నాగేంద్రరావు, సిపిఎం మండల కార్యదర్శి ఎర్నం సాయికిరణ్, మండల కమిటీ సభ్యులు పి లక్ష్మయ్య ,షేక్ వలీ పాషా, పి రమేష్, కె మోహన్ రావు, ఎం బాబు, సిపిఎం సీనియర్ నాయకులు షేక్ మహబూబ్ బాషా సాయిరాం సురేష్ జోగారావు తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా దుగ్గిరాల బాల రావమ్మ మాఘ పౌర్ణమి తిరునాళ్లు

చండీ హోమం ఘనంగా నిర్వహణ



ప్రజా భూమి ప్రతినిధి – ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండలం తోటపల్లి గ్రామంలో వెలిసియున్న శ్రీ దుగ్గిరాల బాల రావమ్మ అమ్మవారి మాఘ పౌర్ణమి తిరునాళ్ల ప్రారంభోత్సవం సందర్భంగా శుక్రవారం ఉదయం ఆలయ కార్యనిర్వహణాధికారి సిహెచ్ సాయి పర్యవేక్షణలో, ఆలయ చైర్మన్ మండవ రామకృష్ణ, గ్రామ సర్పంచ్ ఆరేపల్లి పద్మ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనము, మండప ఆరాధన, చండీ హోమము, పల్లకీ సేవలు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ కమిటీ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అలాగే అమ్మవారు సింగన్నగూడెం గ్రామంలో గ్రామోత్సవంగా దర్శనమిచ్చారని, రాత్రి నూగండపల్లి గ్రామంలో గ్రామోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**ఎస్ టి యు ఉపాధ్యాయులు డిమాండ్**

ప్రజాభూమి ప్రతినిధి–ఉప్పలగుప్తం

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేని ఫెస్టోలో ఉపాధ్యాయులు కు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ టి యు ఆధ్వర్యంలో శుక్రవారం ఉప్పలగుప్తం మండల రెవెన్యూ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టి డిమాండ్లుతో కూడిన వినతి పత్రం కార్యాలయంలో అందజేశారు, ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు చెల్లించవలసిన ఆర్థిక బకాయిలు చెల్లించేం దుకు చర్యలు తీసుకోవాని పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు మరుచటి రోజునుండే పెన్షన్ సౌకర్యం అమలుచేయాలని చెల్లించవలసిన నాలుగు డి ఎ లను వెంటనే మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వాణి కన్వీనర్ చిక్కం మైనర్ బాబు అధ్యక్షులు వై శ్రీ నివాస్ కార్యదర్శి నూకల రుషేంద్ర ఉపాధ్యక్షులు వై భాస్కర్ శాస్త్రి



అసోషియేట్ ప్రశిడెంట్ వాసంశెట్టి వెంకటేశ్వరరావు జిల్లా కార్యదర్శి వంగా రాజేంద్ర ప్రసాద్ డి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ సతీష్ రావు ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి

**విఆర్వో సత్తిబాబుకు సత్కారం.**

ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని గాంధీజీ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భారత స్వాతంత్ర్య సాధనలో గాంధీజీ పాత్ర ప్రత్యేకమైనది అని సర్పంచ్ కొనియాడారు. అనంతరం ఇటీవల జిల్లా స్థాయిలో రామచంద్రపురం డివిజన్ పరిధిలో ఉత్తమ గ్రామ రెవిన్యూ అధికారిగా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న నరహరిశెట్టి సత్తిబాబును సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు,పంచాయితీ కార్యదర్శి సబ్బెళ్ల ప్రసాద్ రెడ్డి ఇతర సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మన గ్రామ రెవిన్యూ అధికారిగా విధులు నిర్వహిస్తున్న సత్తిబాబుకు ఈ అవార్డ్ రావడం అభినందనీయమని ఇది మన గ్రామానికి గర్వకారణమని తెలియజేస్తూ గ్రామానికి వారు



చేస్తున్న సేవలను ప్రశంసించారు. సత్తిబాబు మాట్లాడుతూ తనకు ఈ అవార్డ్ రావడానికి కారకులైన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదములు తెలుపుతూ సర్పంచ్,తోటి ఉద్యోగులకు,పై అధికారులకు,గ్రామస్థులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ, సచివాలయం,రెవిన్యూ, అంగన్వాడీ,ఆరోగ్య సిబ్బంది,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం బాధితులను గందరగోళంలో పెడుతున్న అధికారులు

ప్రజాభూమి, ప్రతినిధి–వి.ఆర్.పురం

పోలవరం బాధితులను అధికారులు గందరగోళంలో పెడుతున్నారని, చిన్నమట్టపల్లి పంచాయతీ సర్పంచ్ పిట్ట రామారావు, ఎస్టీసెల్ అధ్యక్షుడు కోటశీ జయరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే ఇంటి వ్యాల్యూషన్ అమౌంట్ పడని వాళ్ళు ఉన్నారనీ, మళ్లీ ఆర్ అండ్ ఆర్ విషయంలో క్లారిటీ చెప్పని లిస్టులో పేర్లు కొన్ని రాలేదు అని అడిగితే, ఎవరు కూడా ఆందోళన చెందొద్దు అని అధికారులు చెప్తున్నారు, మరి లిస్టులో



పేర్లు లేవు కదా అని అడిగితే వస్తాయిలే అంటూ అధికారులు క్లారిటీగా చెప్పకుండా ఎందుకు దాటి వేస్తున్నారు అని వారు పేర్కొన్నారు. నోటిఫికేషన్ పేర్లు వచ్చి ఉన్నాయి మరి ఇప్పుడు ఉన్న లిస్టులో పేర్లు రాలేదని కొంతమంది ఆందోళన చేస్తున్నారనీ, అలాగే 18 సంవత్సరాలు నిండిన వాళ్ల పేర్లు కూడా రాలేదనీ, అధికారుల నిర్లక్ష్యం వల్ల నష్టపోతున్న పోలవరం బాధితులను తక్షణమే ఉన్నత అధికారులు దృష్టి పెట్టి నోటిఫికేషన్లు వచ్చిన లిస్టు ఒకసారి వెరిఫికేషన్ చేసి మళ్లీ గ్రామసభలు పెట్టి పేర్లు చదివి పోలవరం ప్రాజెక్టు వల్ల నష్టపోయిన బాధితులకి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని, అధికారులను వారు కోరారు.

## సర్పంచ్ మిత్తివాడ ఆనంద్ రెడ్డి ఆధ్వర్యంలో కొమరవరంలో డ్రై డే ఫ్రైడే



ప్రజా భూమి ప్రతినిధి–రంపచోడవరం

రంపచోడవరం మండలం తామరపల్లి పంచాయతి కొమరవరం గ్రామంలో డ్రై డే ఫ్రైడే కార్యక్రమన్ని చేపట్టిన సర్పంచ్ మిర్తివాడ ఆనంద్ రెడ్డి ముసురుమిల్లి ఎంపీటీసీ సభ్యులు వంశి కుంజం ఈ కార్యక్రమంలో భాగంగా డ్రైనేజిలలో యాంటీ లార్వా మందుని బ్లీచింగ్ చల్లించారు గతంలో మహిళాలు నీళ్ల కోసం ఇబ్బందులు చెప్పగా ప్రస్తుతం ఐదు వేల లీటర్లతో మినీ ట్యాంక్ ను ఏర్పాటు చేసాం అని ఎప్పుడూ ఏ సమస్య మాకు చెప్పిన వెంటనే స్పందించి ఆ సమస్యను తీర్చే దిశగా అడుగులు వేసాం అని తెలిపారు అనంతరం ఈతలపాడు స్కూల్ లో గాంధీజీ వర్ధంతి భాగంగా చిత్రపటానికి పువ్వులు వేసి నివాళ్ళుఅర్పించారు అదే గ్రామంలో నరసాపురం పి హెచ్ సి డాక్టర్ సుజిత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "స్పర్శ" లెప్రసి అవగాహనా కార్యక్రమంలో పాలొగొన్ని ఈ కార్యక్రమం ఈ నెల 30వ తేదీన నుండి ఫిబ్రవరి 13వ తేదీ వరుకు ప్రతి గ్రామంలో అవగాహనా కార్యక్రమం జరుగుతుందని వైద్య సిబ్బంది ఈ వ్యాధిలక్షణాలు పట్ల అవగాహనా కలిపించ్చారు ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ అన్నపూర్ణ,ఇంచార్జి పంచాయతి కార్యదర్శి కామరాజు,హెల్త్ అసిస్టెంట్ సతీష్,ఏం ఎల్ హెచ్ పి బుల్లియమ్మ,ఏ ఎన్ ఏం పద్మసుహాసిని,ఇంచార్జి ఇంజనీరింగ్ అసిస్టెంట్ రోషిణి,ఇంచార్జి మహిళా పోలీస్ కృష్ణవేణి,ఆశ కార్యకర్తలు రాణి,బాపన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ జనార్ధనస్వామిని దర్శించుకున్న ఎస్సై నరేష్

**ఘనంగా సత్కరించిన చైర్మన్ రాంబాబు.**

ప్రజాభూమి ప్రతినిధి కొత్తపేట.

ఆలమూరు – ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోనున్న నవ జనార్ధనస్వామి ఆలయాల్లో ప్రముఖమైన ఆలమూరులోని శ్రీశ్రీదేవి భూదేవి సమేత జనార్ధనస్వామి కళ్యాణ మహోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈసందర్భంగా ఆలయానికి విచ్చేసిన ఎస్సై జి.నరేష్ ను ఆలయ కమిటీ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ఎస్సై నరేష్ కు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేసారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సభ్యులు శాలువా కప్పి పూల మాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం



అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈఓ బి నరేంద్ర కుమార్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎంజిఎన్‌ఆర్‌ఈజిఏ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలి

ప్రజాభూమి, ప్రతినిధి–వి.ఆర్.పురం.

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని (ఎంజిఎన్‌ఆర్‌ఈజిఏ) ను యథావిధిగానే కొనసాగించాలని, గ్రామీణ కార్మికులకు సంవత్సరానికి 200 రోజుల ఉపాధి కల్పించాలని, ఉపాధి వేతనాలను పెంచాలని కోరుతూ సిపిఎం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు వి.ఆర్.పురం మండలం రేకపల్లి గ్రామంలో శుక్రవారం ఉపాధి కూలీలు ప్రతిజ్ఞ చేశారు. విసిపిఎం



నాయకత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధి కూలీలు, గ్రామీణ కార్మికుల జీవనోపాధికి కీలకమైన ఈ చట్టాన్ని ఎత్తివేయాలనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కుట్రపూరిత చర్యలను వ్యతిరేకిస్తూ ఏకమై నిలుస్తామని ప్రకటించారు. ఇటీవలి కాలంలో ప్రవేశపెట్టిన "రెండు పూటల పని విధానాన్ని" వెంటనే రద్దు చేయాలని, గ్రామీణ కార్మికుల వాస్తవ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని హామీ చట్టాన్ని మరింత బలోపేతం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మరియు స్థానిక ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## తిరుమల తిరుపతి లడ్డూ ప్రసాదాన్ని జగన్ ప్రభుత్వంలో కూటమి నేతలు విష ప్రచారం

- నేడు వాస్తవాలు వెలుగులోకి తెచ్చిన సి బి ఐ
- నియోజకవర్గ కో ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్

ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం

అమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం నందు తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డూ ప్రసాదానికి సంబంధించి జరిగిన విష ప్రచారంపై వాస్తవాలు వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో, నేడు అమలాపురం నియోజకవర్గ కో–ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

లడ్డూ ప్రసాదంపై కూటమి ప్రభుత్వం చేసిన విమర్శలు అవాస్తవమని ఇప్పటికే స్పష్టమైన సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హిందువుల మనో భావాలను దెబ్బతీసేలా ఎప్పుడూ వ్యవహరించ లేదని అమలాపురం నియోజక వర్గ కో–ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ పేర్కొన్నారు. స్వామివారిపై జరిగిన అపవాదు తొలగి నందుకు కృతజ్ఞతగా, ఆలయ ధ్వజస్తంభం వద్ద పార్టీ శ్రేణులతో కలిసి 200 కొబ్బరికా యలు కొట్టి స్వామి వారి పై చేసిన ప్రచారాలను అవాస్తవం అని తేల్చి చెప్పడం జరిగింది.

రాజకీయం కోసం దేవాలయాలను వాడుకోవడం సరికాదని ఈ సందర్భంగా



తెలియ జేసిన అమలాపురం నియోజకవర్గం కో–ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ లు కుడుపూడి సూర్యనారా యణరావు ,బొమ్మి ఇశ్రాయేల్ ,రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షులు జిన్నూరి బాబీ,రాష్ట్ర కార్యదర్శులు చెల్లు బోయిన శ్రీనివాసరావు వంటెద్దు వెంకన్నాయుడు జడ్పీటీసీ పందిరి శ్రీహరి మరియు రాష్ట్ర,జిల్లా, నియోజకవర్గం, మండలాల ముఖ్య నాయకులు,మున్సిపల్ చైర్మన్,పట్టణ అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.